

అంజయ్య చౌదరి లావు

ప్రెసిడెంట్ - తానా

# తానా తరంగాలు

## యువతరంతో అనంతమైన 'తానా'

## 2021 - 23

**Telugu Association of North America (TANA)**

# సుస్వాగతం

23వ తానా కాన్ఫరెన్స్‌కు వస్తున్న
సభ్యులకు.. అతిథులకు సుస్వాగతం



## అంజయ్య చౌదరి లావు కుటుంబం

# తానా తరంగాలు

## యువతరంతో అనంతమైన 'తానా'

**2021-23**

**Telugu Association of North America (TANA)**
June 2023
www.tana.org

# Editorial Team



**C.V. Subba Row**
Chief Editor



**T. Govindarajan**
News Editor



**Syed Zakir Hussain**
Layout Artist



**Tagore Mallineni**
Coordinator



**Ramakrishna Chowdary Allu** - Coordinator



**Sunil Pantra**
Coordinator
TANA Chaitanya sravanthi

## President Message

# చరిత్ర సృష్టించేలా కార్యక్రమాలు... సభ్యత్వాల నమోదు రెట్టింపు

**అగ్రరాజ్యంతోపాటు, తెలుగురాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారికి ఎంతో సేవ చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఈ రెండేళ్ల పదవీ (2021-23) కాలంలో మరింతగా కమ్యూనిటీకి చేరువైంది. రికార్డు స్థాయిలో సేవా కార్యక్రమాలు, నూతన కార్యక్రమాలు, సభ్యత్వాల నమోదు వంటివి తానా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించాయి.**

తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు
(2021-23)



**46** సంవత్సరాలుగా శంకర్ నేత్రాలయ తదితర ఆస్పత్రులతో కలిసి 'ఎన్విజన్' ప్రోగ్రాం కింద తానా ఐ-క్యాంపులను నిర్వహిస్తూ వచ్చింది. ఇప్పటి వరకు ఏటా సగటున 25 క్యాంపులను నిర్వహించిన తానా ఆ సంఖ్యను ఈ రెండేళ్ళ పదవీ కాలంలో రెట్టింపు చేయాలని అనుకున్నప్పటికీ దానికన్నా ఎక్కువగా అంటే 80కి పైగా క్యాంపులను నిర్వహించి రికార్డు సృష్టించింది. తానా ఏర్పాటు చేసిన తర్వాత ఏడాదిలో ఇన్ని ఐ-క్యాంపులు జరగలేదు.

- కేన్సర్ క్యాంపులు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. బసవతారకం కేన్సర్ హాస్పిటల్, గ్రేస్ ఫౌండేషన్ తో కలిసి 100 క్యాన్సర్ క్యాంపులు చేయాలన్న లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని అందుకు తగ్గట్టుగా అన్నీ చోట్ల పెద్దఎత్తున క్యాన్సర్ శిబిరాలను నిర్వహించి 100 టార్గెట్‌ను పూర్తి చేసింది. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే ఈ క్యాంపుల వల్ల రూరల్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా కేన్సర్ పై అవగాహన కల్పించేందుకు కూడా తానా కృషి చేస్తోంది. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకరైన జనార్ధన్ నిమ్మలపూడి 50 ఏళ్ల వయసులో కిలిమంజారో పర్వతం ఎక్కి మరీ కేన్సర్‌పై అవగాహన కల్పించారు. అలాగే కేన్సర్ ఎవేర్నెస్ కోసం రూ.కోటి విరాళాలు సేకరించి, తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా బసవతారకం ఇండో-అమెరికన్ కేన్సర్ రీసెర్చ్ సెంటర్‌కు అందించడం జరిగింది.
- అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని బలంగా నమ్మే

తానా.. చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటి వరకు ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించింది. ఇంతకాలం ఏటా 100-200 మంది విద్యార్థులకు చేయూత ద్వారా స్కాలర్షిప్స్ అందించేవారు. ఈ రెండేళ్ళ పదవీ కాలంలో వీటి సంఖ్యను పెంచాలని నిర్ణయించి, దానికి అనుగుణంగా ఏడాదికి వెయ్యి మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాము. అనుకున్న లక్ష్యానికన్నా ఎక్కువగానే స్కాలర్షిప్లను తానా అందించింది. ఈ ఏడాదిలో ఇప్పటికే 1700 మందికిపైగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను తానా అందించింది. తానా ఏర్పాటైన తర్వాత ఒక ఏడాదిలో ఇంతమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించడం ఇదే అత్యధికం. అలాగే తానా ఆదరణ, తోడ్పాటు వంటి కార్యక్రమాల ద్వారా దివ్యాంగులకు వీల్ చైర్‌లు, ఆడపిల్లలకు సైకిళ్ళు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు కూడా లభించింది.

> తానా ఏర్పాటైన తర్వాత 2021-2023 టర్మ్‌లో జరిగినన్ని సేవా కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతోపాటు, ఫౌండేషన్ టీమ్, బోర్డ్ సభ్యుల తోడ్పాటువల్లే ఇన్ని కార్యక్రమాలను, సేవలను ఈ టర్మ్‌లో చేయగలిగాము. ఈ రికార్డుల ఘనత టీమ్‌కే చెందుతుంది.

- ఆస్పత్రుల్లో ఉండే పేషెంట్లకు నాణ్యమైన భోజనం అందించేందుకు కొత్తగా తానా అన్నపూర్ణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. మూడు ప్రభుత్వ ఆస్పత్రులకు ఎంపిక చేసి, అక్కడి పేషెంట్లకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న తానా.. మరో రెండు, మూడేళ్లు ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు సరిపడా నిధులను కూడా ఏర్పాటు చేసింది.
- తానా-ఆరుణ్య కార్యక్రమం కింద పసిపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాము. గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి, పసిపిల్లలకు చెవి, మూగ పరీక్షలు నిర్వహించి, అవసరమైతే వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడంలో కూడా తోడ్పాటు అందిస్తోంది. స్కూల్ లైబ్రరీలు, మినరల్ వాటర్ ప్లాంట్లు వంటి కీలకమైన సదుపాయాల కల్పనలో కూడా తానా ఎంతో కృషి చేసింది.
- ముఖ్యంగా ఈ రెండు సంవత్సరాలలో డిసెంబర్ 2 నుంచి జనవరి 7 వరకు జరిగిన తానా చైతన్య స్రవంతి సేవా కార్యక్రమాల్లో 110కిపైగా సేవా కార్యక్రమాలను తానా నిర్వహించింది. సుమారు 3 మిలియన్ డాలర్ల విలువైన సేవలను అందించింది. దివ్యాంగుల క్రీడలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన తానా.. చరిత్రలోనే తొలిసారి దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా టోర్నమెంట్ నిర్వహించింది.
- తెలుగు చలన చిత్ర రంగంలోని ప్రముఖులను సత్కరించడం కోసం 'కళారాధన' కార్యక్రమాన్ని తానా ప్రారంభించింది. సీనియర్ నటీనటులను హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించింది.
- మొట్టమొదటిసారిగా తానా కన్వెన్షన్ కిక్ ఆఫ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో నిర్వహించి చరిత్ర సృష్టించింది. ఎన్నడూ తానా కన్వెన్షన్ కిక్ ఆఫ్ ఈవెంట్ అమెరికా వెలుపల జరగలేదు. మొదటిసారిగా నా హయాంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించడంతోపాటు లోగోను కూడా ఆవిష్కరించడం జరిగింది.
- తెలుగు వారికి ఎలాంటి సమస్య వచ్చినా కూడా తానా టీంస్క్వేర్ (తానా ఎమర్జెన్సీ అసిస్టెన్స్ మేనేజ్మెంట్ టీం)

సభ్యులు సుశిక్షితులైన సైనికుల్లా కదిలి సాయం అందిస్తున్నారు. అమెరికా, కెనడా, మెక్సికో ప్రాంతాల్లో



తానా టీంస్క్వేర్ లో వెయ్యిమందికిపైగా వాలంటీర్లు సేవ చేస్తున్నారు. ఈ టీం వేలాదిమందికి ఎంతో సేవ చేసింది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ టీం చేసిన సేవను ఎన్నటికీ మర్చిపోలేం. అమెరికాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలకు కూడా కరోనా టైములో ఈ టీం ఎంతో సేవ చేసింది. దీన్ని గుర్తించిన ఏపీ గవర్నర్ తానాను బంగారు పతకంతో నా పదవీకాలంలో సత్కరించడం మరచిపోలేని విషయం.

✦ ఉత్తర అమెరికాలో ఉన్న తెలుగు విద్యార్థులకు ఈ రెండేళ్ళకాలంలో ఎన్నో కార్యక్రమాలను, ఉచిత శిక్షణను అందించింది. శాట్ తదితర పరీక్షలు, నృత్యం, రోబోటిక్స్ తదితర కోర్సులలో శిక్షణను ఇప్పించింది. సుమారు పది వేల మందికిపైగా విద్యార్థులు తానా నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లలో పాల్గొన్నారు. అలాగే మహిళా సాధికారత గురించి కూడా ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేసింది.

✦ ఇటీవలి కాలంలో క్రీడలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన తానా వందకుపైగా క్రీడల్లో టోర్నమెంట్లు ఏర్పాటు చేసింది. అంతేకాదు, ఎప్పుడూ బిజీగా ఉండే న్యూయార్క్ టైం స్క్వేర్లో బతుకమ్మ పండుగ నిర్వహించి తెలంగాణ గౌరవాన్ని మరింత పెంచింది. అమెరికాలో చదువుకునేందుకు వచ్చిన వేలాది మందికి అవసరమైన బ్యాక్ ప్యాక్ తదితరాలను ఉచితంగా అందించింది. తానా 'మనఊరి కోసం'లో భాగంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారు తమ సొంత ఊళ్లకు సహకారం అందించే విషయంలో అవగాహన కల్పిస్తూ వస్తోంది. శ్రీ

✦ తెలుగు భాష, సంస్కృతి-సంప్రదాయాలను ఇనుమడింప చేసేందుకు కూడా తానా కృషి

# తానా తరంగాలు - 2023

2021-23 టర్మ్‌లో చెప్పుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. తానా ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు 36 వేల మంది లైఫ్ మెంబర్లు ఉన్నారు. కానీ ఈ రెండేళ్ళలోనే మరో 36 వేల మంది లైఫ్ మెంబర్లుగా చేరారు. తానాకు పదివేల డాలర్లు విరాళం ఇచ్చిన వారికి లైఫ్ టైమ్ ఫౌండేషన్ డోనర్ మెంబర్‌షిప్ ఇస్తారు. ఈ సభ్యుల్లో ఇద్దరికి తానా ఎన్నికల్లో నిలిచే అవకాశం ఉంటుంది. తానా 46 ఏళ్ల చరిత్రలో 62 మంది లైఫ్ టైమ్ ఫౌండేషన్ డోనర్లు ఉండగా.. కేవలం 2021-23 టర్మ్‌లోనే 132 మంది సభ్యులు కొత్తగా చేరారు. దాదాపు రెండు వందల శాతం సభ్యత్వాల సంఖ్య పెరిగింది. వీరి నుంచి 1.3 మిలియన్ల డాలర్ల నిధులు తానాకు లభించాయి. మొత్తంగా చూస్తే ఈ రెండేళ్ల కాలంలో తానాకు 4 మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. ఇది ఓ రికార్డుగా చెప్పవచ్చు.

చేస్తోంది. ప్రతి నెల చివరి ఆదివారం నాడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాహితీ వేత్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి 'ప్రపంచ సాహిత్య వేదిక' ఏర్పాటు చేసింది. మొట్టమొదటిసారి మహిళలతో శతావధానం, అష్టావధానం కూడా నిర్వహించిన ఘనత తానాదే. ఇక సిరివెన్నెల సమగ్ర సాహితీ సంపుటి పేరిట.. సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన ఆరు వేల పాటలను ఆరు వాల్యూములుగా విడుదల చేయాలని తానా నిర్ణయించింది. వీటిలో తొలి సంపుటిని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆవిష్కరించగా.. రెండో సంపుటిని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ ఆవిష్కరించారు. మిగతా నాలుగింటిని తానా మహాసభలలో ఆవిష్కరించనున్నారు.

✦ అలాగే కొత్తగా ప్రారంభించిన 'తానా సాంస్కృతిక సిరులు' కార్యక్రమంలో భాగంగా మరుగునపడిపోయిన కళలను, కళాకారులను గుర్తించి.. వారితో కార్యక్రమాలు చేయించి, వారికి ఆర్థికసాయం అందిస్తోంది. విదేశాల్లో పుట్టిన తెలుగు పిల్లలకు కష్టంగా కాకుండా ఇష్టంగా తెలుగు నేర్పించేందుకు 'పాఠశాల' కార్యక్రమాన్ని కూడా తానా ప్రారంభించింది. దీని ద్వారా అమెరికాతోపాటు కువైట్, బహ్రెయిన్ తదితర దేశాల్లోని తెలుగు కుటుంబాల్లో ఉన్న చిన్నారులు కూడా తెలుగు ఓనమాలు దిద్దుతున్నారు. అలాగే తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీ భాగస్వామ్యంతో 'తానా కళాశాల'ను ప్రారంభించారు. దీని ద్వారా డ్యాన్స్, మ్యూజిక్ విభాగాల్లో సుమారు ఐదు వందల మందికి ఏటా డిప్లొమా కోర్సులు అందిస్తున్నారు.

✦ తానా ఏర్పాటైన తర్వాత 2021-2023 టర్మ్‌లో జరిగినన్ని సేవా కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతోపాటు, ఫౌండేషన్ టీమ్, బోర్డ్ సభ్యుల తోడ్పాటువల్లే ఇన్ని కార్యక్రమాలను, సేవలను ఈ టర్మ్‌లో చేయగలిగాము. ఈ రికార్డుల ఘనత టీమ్‌కే చెందుతుంది. అలాగే తానాకు అన్ని విధాలుగా సహాయాన్ని సహకారాన్ని అందించిన దాతలకు, ఇతర ప్రముఖులకు, వలంటీర్లకు, సభ్యులకు అందరికీ నా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.


# Foundation Chairman Message

## తానా దాతలకు, తానా మెంబర్లకు నా హృదయపూర్వక నమస్సుమాంజలులు

తానాలోని ముఖ్య విభాగాల్లో ఒకటైన తానా ఫౌండేషన్ తానా సంస్థకు వెన్నెముకలాంటిది. 2021-23లో 300కు పైగా రెండు తెలుగు రాష్ట్రాలలో కార్యక్రమాలను చేపట్టి కొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ టర్మ్‌లో 100మందికిపైగా ఫౌండేషన్ డోనర్ మెంబర్లుగా చేరి చరిత్ర సృష్టించడం జరిగింది. 2021-23లో రికార్డు స్థాయిలో 3 మిలియన్స్ డాలర్స్ దాతల నుంచి విరాళంగా రావడం జరిగింది. అమెరికాతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని పేద పిల్లలకు, అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు, ఇతర ఎన్‌జివో సంస్థలకు తానా ఫౌండేషన్ సేవలు అనుకున్న లక్ష్యాలకన్నా మిన్నగా జరిగింది.

వెంకటరమణ యార్లగడ్డ

చైర్మన్, తానా ఫౌండేషన్



గత నవంబర్ నుంచి జనవరి వరకు జరిగిన చైతన్య స్రవంతి సందర్భంగా సుమారు 70-80 ఫౌండేషన్ కార్యక్రమాలు మారుమూల గ్రామాలలో రికార్డు స్థాయిలో నిర్వహించడం జరిగింది. దాతలు ఇచ్చిన విరాళాలన్నీ సద్వినియోగమయ్యాయి. ఈసారి ఫౌండేషన్ తరపున అన్నపూర్ణ, ఆరుణ్య, ఆయుష్ వంటి కొత్త కార్యక్రమాలను కూడా ఈ టర్మ్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఈసారి విస్తృతంగా గ్రామాల్లో కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగాయి.

- కంటిలోపంతో ఇబ్బంది పడుతున్న పేదలకోసం వివిధ చోట్ల 50కిపైగా కంటి శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడంతోపాటు మందులను, అద్దాలను పంపిణీ చేశాము. 70కిపైగా క్యాన్సర్ క్యాంపుల ద్వారా క్యాన్సర్ పేషంట్లను గుర్తించి వారికి కావాల్సిన వైద్య సహాయాన్ని అందించాము. వారధి కార్యక్రమం ద్వారా 70 లక్షలకు పైగా ఖర్చు చేసి అనాథ పిల్లలకు కావాల్సిన విద్య, వసతి


సౌకర్యాలను కల్పించి వారిని ఆదుకున్నాము. 60కిపైగా ఆదరణ కార్యక్రమాల ద్వారా వికలాంగులకు అవసరమైన ట్రై సైకిళ్ళను, స్కూటర్లను పంపిణీ చేశాము. ఆడపిల్లలకు రవాణ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి 1500కు పైగా సైకిళ్ళను ఇచ్చాము. ఆదరణ కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు 300కిపైగా ల్యాప్‌టాప్‌లను అందించాము. చేయూత పథకం ద్వారా హైస్కూల్ చదువుల నుంచి ఇంజనీరింగ్, మెడికల్ చదువుతున్న విద్యార్థులకు కోటిరూపాయలకుపైగా కూడా స్కాలర్‌షిప్‌లను తానా ఫౌండేషన్ ద్వారా ఇచ్చాము. డోనర్స్ ప్రాజెక్టుల ద్వారా దాతల సహాయంతో మరిన్ని కార్యక్రమాలను కూడా తానా ఫౌండేషన్ చేసింది. దాతలు కోరుకున్నట్లుగా వారి స్వస్థలాల్లో సహాయ కార్యక్రమాలను తానా ఫౌండేషన్ ద్వారా నిర్వహించాము.

- స్టెమ్ పథకం ద్వారా మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సామాగ్రి, ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ వంటివి అందించాము. అమెరికాలోని విద్యార్థులతో, అక్కడి చదువుల గురించి ఇక్కడి విద్యార్థులకు తెలియజేసేలా స్టూడెంట్ కనెక్ట్ కార్యక్రమం కూడా చేశాము. దీనివల్ల వారికి అమెరికా చదువుల గురించి అవగాహన ఏర్పడటంతో వారి విద్యాభివృద్ధికి కూడా ఇది తోడ్పడింది.
- ఆరుణ్య పథకం ద్వారా మూగ, బధిరుల పిల్లలకోసం స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించి వైద్య సహాయాన్ని అందిస్తున్నాము. 60 లక్షలకుపైగా వెచ్చించి మొబైల్ వాహనం ద్వారా వారికి స్క్రీనింగ్, చికిత్స అందించే ఏర్పాట్లు చేశాము. అన్నపూర్ణ పథకం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రతిరోజు ఉచితంగా గర్భిణులకు, హెచ్ఐవి పేషంట్లకు పౌష్టిక ఆహారంను విజయవాడ, గుంటూరు, తెనాలిలో అందించడం జరుగుతోంది. నూతనంగా ఆయుష్ పథకం ద్వారా చిన్న పిల్లలకు గుండె చికిత్స నిమిత్తము అవసరమయ్యే ఖర్చులను ఆసుపత్రులకు అందించడం జరుగుతున్నది.
- సిపిఆర్ క్యాంపుల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో స్కూల్స్, కాలేజీలలో ఉచితంగా సుమారు 50 కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. స్కూల్స్ లైబ్రరీస్ పథకం ద్వారా అనేక విద్యాసంస్థలకు పుస్తకాలను, ఫర్నిచర్‌ను ఉచితంగా అందజేయడం జరిగింది. గోదావరి వరద బాధితులకు సహాయం, ఎస్ఎస్ఆర్ఎ మూగ విద్యార్థుల స్కూల్, సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. స్కూళ్ళలో విద్యార్థినులకోసం మరుగుదొడ్లను, బసవతారకం ఆసుపత్రికి కోటి రూపాయల విరాళం, దాతల సహాయంతో హాస్పిటల్‌కు అంబులెన్స్‌లు, రైతులకు ట్రాక్టర్లను అందజేయడం జరిగింది. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న తెలుగు విద్యార్థులకు గ్రాడ్యుయేట్ స్కాలర్ షిప్‌లు 100కు పైగా అందించడం జరిగింది.
- ఈ కార్యక్రమాల అమలుకు సహకరించిన తానా ఫౌండేషన్ కార్యవర్గానికి, ట్రస్టీలకు, దాతలకు తానా సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

## TANA Board Chairman Message

# తెలుగు భాషను, కళలను పరిరక్షించే కార్యక్రమాలు

బండ్ల హనుమయ్య
చైర్మన్, తానా బోర్డ్



తెలుగు కమ్యూనిటీకి ఎల్లవేళలా సహాయం అందించాలన్న లక్ష్యంతో ఏర్పడిన తానా అమెరికాలోని తెలుగువారితో పాటు, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మనవాళ్ళకు కూడా సహాయాన్ని అందిస్తోంది. 2021-23 సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమాలను, సేవలను అందించారు. మరోవైపు తెలుగు భాషను, కళలను పరిరక్షించే కార్యక్రమాలు కూడా ముమ్మరంగా జరిగాయి. తానా ఐ క్యాంపులు, క్యాన్సర్ క్యాంపులు, ఇఎన్‌టి ఆరోగ్య పరీక్షలు వంటివన్నీ ఈ టర్మ్‌లో రికార్డు స్థాయిలో జరగడం సంతోషంగా ఉంది. అలాగే పేద విద్యార్థులకు స్కాలర్ షిపుల పంపిణీ, వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ళ పంపిణీ, ఆడపిల్లలకు సైకిళ్ళ పంపిణీ, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ వంటివి కూడా ముమ్మరంగా జరిగాయి. ఈ టర్మ్‌లో రికార్డుస్థాయిలో తానాలో సభ్యులు చేరడం తానాకు ఆర్థిక పరిపుష్టిని చేకూర్చింది. కళలను ప్రోత్సహించేలా, కళాకారులకు ఆర్థిక సహాయం అందించేలా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా తానా ఈ టైమ్‌లో నిర్వహించింది. అమెరికాలో ఉంటున్న మన తెలుగు పిల్లలకోసం ప్రత్యేకంగా సమ్మర్ క్యాంప్‌లు, శిక్షణ తరగతులను తానా ఏర్పాటు చేసింది. అన్నీ నగరాల్లోనూ తానా కార్యక్రమాలు జరగడం, పాఠశాల ద్వారా పిల్లలకు తెలుగు భాషను నేర్పించడం వంటివి ఈ టర్మ్‌లో జరిగాయి. ఇలా ఎన్నో సేవలతో, కార్యక్రమాలతో తెలుగువారికి తానా సేవలందించడానికి కృషి చేసిన తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు, ఫౌండేషన్ ట్రస్టీలకు, ఇతరులకు నా అభినందనలు...

# EXECUTIVE COMMITTEE(2021-23)



**Anjaiah Chowdary Lavu**
President



**Niranjan Srungavarapu**
Executive Vice President



**Jayasekhar Talluri**
Past President



**Sateesh Kumar Vemuri**
Secretary



**Ashok Babu Kolla**
Treasurer



**Murali Talluri**
Joint Secretary



**Bharath Maddineni**
Joint Treasurer



**Venkata (Raja) Kasukurthi**
Community Service Coordinator



**Sirisha Tunuguntla**
Cultural Service Coordinator



**Dr. Uma Aramandla Katiki**
Women Services Coordinator




**Lokesh Naidu Konidala**
Councilor-at-Large




**Venkata Hiteshwar Vadlamudi**
International Coordinator



**Shashank Yarlagadda**
Sports Coordinator



**Dr. Hanumaiah Bandla**
Ex-Officio Member (Chairman, Board of Directors)




**Venkata R Yarlagadda**
Ex-Officio Member (Chairman, TANA Foundation)

# REGIONAL COMMITTEE(2021-23)




**Nagamalleswara Panchumarthi**
R.R, Appalachian



**Srinivas Vuyyuru**
R.R, Capital



**Sateesh Kommana**
**R.R, DFW**



**Sunil Koganti**
R.R, Mid Atlantic



**Hanumantha Cherukuri**
R.R, Midwest



**Pradeep Kumar Gaddam**
R.R, New England



**Vamsi Vasireddy**
R.R, New Jersey



**Dilipkumar Musunuru**
R.R, New York



**Srinivas Gogineni**
R.R, North




**Ram Thota**
R.R, Northern California



**Sai Bollineni**
R.R, North Central



**Padma Bhogavalli**
R.R, Northwest



**RAVI CHANDRA VADLAMUDI**
R.R, Ohio Valley



**Sarit Kommineni**
R.R, Rocky Mountains



**Prathap Cherukuri**
R.R, Southern California

# REGIONAL COMMITTEE(2021-23)



**Kishore Yarlagadda**
R.R, South Central




**Venkata Ramana Meesala**
R.R, Southeast



**Ratna Gummadi**
R.R, SouthWest

# EC COORDINATORS



**Tagore Mallineni**
Media Coordinator




**Srinivas Kukatla**
Event Coordinator



**Srinivas Yalavarthy**
Membership Benefits Coordinator

# BOARD OF DIRECTORS(2021-2023




**Bandla Hanumaiah**
Chairman



**Murali Vennam**
Secretary



**Lakshmi Devineni -**
Treasurer



**Dr. Nagendra Srinivas Kodali**
Director



**Janardhan Nimmalapudi**
Director




**Srinivas Lavu**
Director




**Dr. Chowdary Jampala** Director




**Anjaiah Chowdary Lavu**
Ex-Officio Member
(President, EC)



**Niranjan Srungavarapu**
Ex-Officio Member
(Executive Vice President,EC)




**Jayasekhar Talluri**
Ex-Officio Member
(Past President)



**Sateesh Kumar Vemuri**
Ex-Officio Member
(Secretary,EC)




**Ashok Babu Kolla**
Ex-Officio Member
(Treasurer,EC)



**Venkata R Yarlagadda**
Ex-Officio Member
(Chairman,
TANA Foundation)




**Sasikanth Vallepalli**
Ex-Officio Member
(Secretery,
TANA Foundation)



**Srikanth Polavarapu**
Ex-Officio Member
(Treasurer,
TANA Foundation)

# FOUNDATION (2021-2023)




**Venkata R Yarlagadda**
Chairman,
TANA Foundation



**Sasikanth Vallepalli** Secretery,
TANA Foundation)



**Srikanth Polavarapu**
Treasurer,
TANA Foundation




**Viswanath Nayunipati**
Foundation
Joint Treasurer



**Ramakanth Koya**
Foundation Trustee



**Ravi Samineni**
Foundation Trustee



**Vidyadhar Garapati**
Foundation Trustee



**Suresh Puttagunta**
Foundation Trustee



**Srinivas Chand Gorrepati**
Foundation Trustee



**Kiran Gogineni**
Foundation Trustee
(Non-Donor)



**Vinay Maddineni**
Foundation Trustee



**Purushotham C Gude** Foundation
Trustee (Non-Donor)



**Srinivas Oruganti**
Foundation Trustee
(Non-Donor)



**Sumanth Ramsetti**
Foundation Trustee



**Anjaiah Chowdary Lavu**
Ex-Officio Member
(President,EC)

# తానా కాన్ఫరెన్స్–2023

# వార్తలు

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# హైదరాబాద్‌లో తానా మహాసభల సన్నాహక సమావేశం

## మహాసభల లోగో ఆవిష్కరణ, డోనర్లకు సత్కారం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 2023లో ఫిలడెల్ఫియాలో జూలై నెలలో నిర్వహించే 23వ తానా మహాసభలను పురస్కరించుకుని ఇండియాలో మొదటిసారిగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని దస్‌పల్లా హోటల్‌లో జరిగిన ఈ సమావేశానికి తానా నాయకులతోపాటు దాతలు, సినీ నటీనటులు, బిజినెస్, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తానా బోర్డ్ డైరెక్టర్ జాని నిమ్మలపూడి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి వ్యాపారవేత్తలు రామకృష్ణ బొబ్బ, సుధాకర్ కొర్రపాటి డోనర్లుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ నటుడు మురళీ మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తానా మహాసభల లోగోను, ప్రోమోను మురళీ మోహన్ ఆవిష్కరించి మాట్లాడారు. తనకు తానా అంటే చాలా ఇష్టం అని ఇప్పటివరకు 20 సార్లు వారి మహాసభలకు హాజరయ్యానని






పేర్కొన్నారు. తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మురళీమోహన్ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, ఫిలడెల్ఫియాలో జూలై నెలలో నిర్వహిస్తున్న తానా మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు అందరూ రావాల్సిందిగా ఆహ్వానించారు. బిజినెస్ ప్రముఖులతోపాటు, రాజకీయ, సినీతారలు, సాహితీవేత్తలు ఇతరులు అందరూ ఈ మహాసభల విజయవంతానికి సహకరించి తానా ఆతిథ్యాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. దాతలు ఇస్తున్న సహకారం మరువలేనిదంటూ తానాకు సహకరిస్తున్న దాతలను ఆయన ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. తానా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కార్యక్రమాలను మరింతగా విస్తరించడంతోపాటు తానా బలోపేతానికి కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి మహాసభలకు సంబంధించిన విశేషాలను వివరించి అందరూ ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానా బోర్డ్ డైరెక్టర్ జాని నిమ్మలపూడి సేకరించిన కోటి రూపాయలను బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతంకావడంలో ప్రతాపరెడ్డి కూడా కీలకపాత్ర పోషించారని జాని నిమ్మలపూడి తెలిపారు. తానా నాయకులతోపాటు సినీ రంగ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఈ మహాసభల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు.

# పెన్సిల్వేనియా, హారీస్‌బర్గ్‌లో 'తానా' కన్వెన్షన్ కిక్ ఆఫ్ ఈవెంట్



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు అంగరంగ వైభవంగా నిర్వహించే మహాసభలు ఈ సంవత్సరం జూలై 7,8,9 తేదీల్లో ఫిలడెల్ఫియా కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్నాయి. ఈ మహాసభలకు ముందు జరిగే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పెన్సిల్వేనియా, హారీస్‌బర్గ్ లో 'తానా కన్వెన్షన్ కిక్ ఆఫ్ మీటింగ్' జరిగింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తానా సభ్యులు, శ్రేయోభిలాషులు, దాతలు, ఇతర తెలుగు సంఘాల నాయకులు హాజరై మహాసభల విజయవంతానికి తమవంతుగా సహకారాన్ని అందిస్తామని హామి ఇచ్చారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, అమెరికాలోని తెలుగువారితో పాటు ఇక్కడ కమ్యూనిటీతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు కూడా తానా సేవా కార్యక్రమాలను




సేవలందిస్తున్న విషయాన్ని తెలియజేస్తూ తానా ఇకముందు కూడా కమ్యూనిటీకి అవసరమైన మరెన్నో సేవా కార్యక్రమాలతో పాటు సహాయ, సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు.

తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, తానా మహాసభల్లో పాల్గొనడమే గొప్పగా భావిస్తారని, ఈసారి

ఈ మహాసభలను ఫిలడెల్ఫియాలో దాదాపు 22 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఈ ప్రాంతంలోని తెలుగువారందరిపై ఉందని అంటూ, ఈ మహాసభల విజయవంతానికి సహకరించడానికి ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలను తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో తానా మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, మిడ్ అట్లాంటిక్ ప్రాంత ప్రతినిధి సునీల్ కోగంటి, విల్మింగ్టన్ సిటీ కోఆర్డినేటర్ లక్ష్మణ్ పర్వతనేని, హారీస్‌బర్గ్ సిటీ కోఆర్డినేటర్ వెంకట్ చిమిలి, శ్యామ్ బాబు వెలువోలు, ఆటా మాజీ అధ్యక్షుడు పరమేష్ భీంరెడ్డి, సతీష్ చుండ్రు, వెంకట్ సింగు, కిరణ్ కొత్తపల్లి, రామకృష్ణ పమిడిముక్కల, హను తిరుమల రెడ్డి తదితరులు పాల్గున్నారు.

# 23వ తానా మహాసభల వెబ్‌సైట్ ప్రారంభం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభలు జూలై నెలలో 7,8,9 తేదీల్లో ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా జరగనున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందించేందుకు వీలుగా తానా మహాసభల వెబ్ సైట్ ను న్యూజెర్సిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, కాన్ఫరెన్స్ కన్వీనర్ రవిపొట్లూరి ఆధ్వర్యంలో ప్రముఖ నిర్మాత, బిజినెస్ మెన్ టి.జి. విశ్వప్రసాద్ ఈ వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూజెర్సి ప్రముఖులు ఉపేంద్ర చివుకులతోపాటు తానా నాయకులు, కాన్ఫరెన్స్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# న్యూజెర్సీలో తానా సన్నాహక సమావేశం జయప్రదం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వైభవంగా నిర్వహించే మహాసభల్లో భాగంగా న్యూజెర్సీ రాష్ట్రంలో 23వ తానా మహాసభల సన్నాహక ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమనికి హాజరై, గొప్ప ఔన్నత్యంతో విరాళాలు అందించిన పలువురు దాతలకు పుష్ప గుచ్ఛాలతో వేదిక మీదకి స్వాగతం పలికి గౌరవ మర్యాదలతో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన తానా సభ్యులు ఇటీవలే శివైక్యం చెందిన సుప్రసిద్ధ చిత్ర దర్శకులు కాశీనాధుని విశ్వనాథ్, శ్రీమతి జయలక్ష్మి గార్లకి, సినీనటుడు నందమూరి తారకరత్నకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

విరాళాల సేకరణకు ముందుగా తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా ప్రస్థానం, నిర్వహించిన, నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు వివరించారు. 23వ తానా మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి మాట్లాడుతూ జులై 7,8,9 తేదిలలో జరగబోయే ప్రతిష్టాత్మక తానా మహాసభల యొక్క విశిష్టతను వివరిస్తూ, ఈ మహత్కార్యానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంధ సేవకులకు, దాతలందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో తానా మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, డైరెక్టర్ వంశీ కోట, అడ్వైయిజర్ మహేందర్ ముసుకు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ కూకట్ల, తానా ఫౌండేషన్ ట్రస్టీలు విద్యా గారపాటి, శ్రీనివాస్ ఓరుగంటి, సుమంత్ రామ్, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, కల్చరల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, తానా ప్రాంతీయ ప్రతినిధులు వంశి వాసిరెడ్డి, సునీల్ కోగంటి, శ్రీనివాస్ ఉయ్యూరు, దిలీప్ ముసునూరు, తానా మహాసభల కల్చరల్ చైర్మన్ స్వాతి అట్లూరి తదితరులు పాల్గొన్నారు. నాట్స్ కన్వెన్షన్ కోఆర్డినేటర్ శ్రీధర్ అప్పసాని, అధ్యక్షుడు బాపయ్య



చౌదరి నూతి మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ తదితర నాట్స్ కార్యవర్గ సభ్యులు, ఆటా బోర్డు అఫ్ డైరెక్టర్ విజయ్ కుందూరు, ఐటీ సర్వ్ అధ్యక్షులు వినయ్ మహాజన్, టిటిఏ డైరెక్టర్ శ్రీనివాస్ గనగోని తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు మధు రాచకుళ్ల, సౌత్ జెర్సీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ కసిమహంతి, తెలుగు అసోసియేషన్ అఫ్ గ్రేటర్ డెలావేర్ వాలీ అధ్యక్షులు ముజీబుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొని తానా మహాసభలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

# తానా కాన్ఫరెన్స్–2023 ఫండ్ రైజింగ్ ఈవెంట్స్



ఛార్లెట్‌లో..





డల్లాస్‌లో...





హ్యూస్టన్‌లో ..





బే ఏరియాలో ఫండ్ రైజింగ్ ఈవెంట్ ..





రాలేలో...





## డిట్రాయిట్‌లో...










# తానా ప్రత్యేకం.. ధీంతానా పోటీలు

ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 7 నుంచి 9వ తేదీ వరకు వైభవంగా జరగనున్న తానా 23వ మహాసభలను పురస్కరించుకుని కమ్యూనిటీని మహాసభల్లో పాలుపంచుకునే విధంగా ఎన్నో కార్యక్రమాలను, పోటీలను తానా కాన్ఫరెన్స్ కమిటీ ఏర్పాటు చేసింది. అందులో ధీంతానా కూడా ఒకటి. మీపాట, మీ ఆట, మీ అందానికి గుర్తింపు ఇచ్చేలా ఈ పోటీలను ధీంతానా పేరుతో నిర్వహిస్తోంది. సోలో సింగింగ్, గ్రూపు డ్యాన్స్, మిస్ టీన్ తానా, మిస్ తానా, మిసెస్ తానా, తానా చిలకగోరింక పేరుతో పోటీలను ఏర్పాటు చేసి వివిధ నగరాల్లో నిర్వహించిన తరువాత తానా మహాసభల్లో ఫైనల్ పోటీలు జరుగుతాయి.

## డల్లాస్‌లో...






# చికాగో... ధీంతానా






# లాస్ ఏంజిల్స్... ధీంతానా









# ఫిలడెల్ఫియా... ధీంతానా










## ఒహాయోవ్యాలీలో .. ధీంతానా





ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23RD TANA CONFERENCE
OHIO VALLEY DHIMTANA CELEBRATIONS
MAY 20TH, SATURDAY
TIME: 9.30AM TO 2.00 PM
5800 POST RD, DUBLIN, OH 43017
ANJAIAH CHOWDARY LAVU
President
RAVI POTLURI
Conference Coordinator
ధీం-తానా
2023
$15 PER PARTICIPANT
MALATHI NAGABHIRAVA
SPONSORS
Registration Link: https://dhimtana.tanaconference.org/






# వాషింగ్టన్... ధీంతానా









www.tana.org

# తానా చైతన్యస్రవంతి (2022-23) వార్తలు

## 02 డిసెంబర్ 2022 - 07 జనవరి 2023

Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# చైతన్య స్రవంతి కార్యక్రమాలు రికార్డు స్థాయిలో..



సునీల్ పంత్ర

కో ఆర్డినేటర్, తానా చైతన్యస్రవంతి (2022-23)

తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, సంగీత, సాహిత్యంపై ఉన్న అభిరుచితో, కమ్యూనిటీకి సేవ చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా తానా ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన అనుభవంతో 2022-23లో తెలుగు రాష్ట్రాల్లో జరిగిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా వ్యవహరించడం జరిగింది. ప్రతి రెండేళ్ళకోమారు తానా సంస్థ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే ఈ చైతన్య స్రవంతి కార్యక్రమాలు ఈసారి రికార్డు స్థాయిలో జరిగాయి. అటు వైద్యం, ఇటు సాంస్కృతికం, మరోవైపు భాష, కమ్యూనిటీకి ఉపయోగపడేలా ఈ కార్యక్రమాలను రూపొందించుకుని సభ్యుల మద్దతుతో, దాతల విరాళాలతో ఈ సేవా కార్యక్రమాలను రికార్డు స్థాయిలో చేయడం జరిగింది.

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో వైద్యసేవలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. అన్ని చోట్లా క్యాన్సర్ క్యాంపులు, కంటి పరీక్షలు, ఇఎన్‌టి శిబిరాలు వంటి వాటిని ఏర్పాటు చేసి ఎంతోమందిని పరీక్షించి, వారికి అవసరమైన మందులను, కళ్ళజోళ్ళను పంపిణీ చేయడం జరిగింది. అలాగే రైతుకోసం కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు రైతు రక్షణ పరికరాలను, చేయూత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, ఆడపిల్లలకు సైకిళ్ళ పంపిణీ వంటివి కూడా చేయడం జరిగింది. తెలుగు చలన చిత్రరంగంలోని ప్రముఖులను సత్కరించడం కోసం 'కళారాధన' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సీనియర్ నటీనటులను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించింది. పలువురు ప్రముఖుల సేవలను గుర్తిస్తూ వారిని తానా తరపున సత్కరించింది. ఇలా ఎన్నో కార్యక్రమాలు తానా చైతన్య స్రవంతిలో జరిగాయి. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా జరిపాము. ఈ కార్యక్రమాలకు సహకరించిన, ఏర్పాటు చేసిన తానా ఇసి సభ్యులకు, ఫౌండేషన్ ట్రస్టీలకు, బోర్డు సభ్యులకు నా ధన్యవాదములు...

## డిసెంబర్-02-2022

# అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం ఆవులెన్న గ్రామంలో..







తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలకు తానా కార్యవర్గం అంజయ్య చౌదరి లావు నాయకత్వంలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగా బెలుగుప్ప మండలం ఆవులెన్న గ్రామ ప్రజల నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి తానా నాయకత్వం సహాయం చేయడం జరిగింది. తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదే పురుషోత్తం చౌదరి తన మిత్రులతో కలిసి వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన 10 లక్షల రూపాయలు సమకూర్చడం జరిగింది. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా తానా కార్యవర్గం స్థానిక శాసనసభ్యులు పయ్యావుల కేశవచే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లా డుతూ ఇట్టి గ్రామ ప్రజల అవసరాలను పరిష్కరిం చడానికి





ఎల్లవేళలా ముందుంటామని హామీ ఇచ్చారు. వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం మాట్లాడుతూ ఆవులెన్న గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించ డానికి అనంతపురం జిల్లా ప్రజల సమస్యలు తీర్చడానికి తానా తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ






కార్యక్రమంలో ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి, 23వ తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి, తానా చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్ర, రైతు కోసం కో చైర్ రఘు ఎద్దులపల్లి, వెంకట్ మాలపాటి, పీ.వీ.కే.కే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, గ్రామ సర్పంచ్ రామ్మోహన్ అంద్ర, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనడం జరిగింది. తానా చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్రా మాట్లాడుతూ ఆవులెన్న గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా చైతన్య స్రవంతి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని పేర్కొన్నారు.



## డిసెంబర్-02-2022

# సిద్ధిపేటలో..




తెలంగాణలోని సిద్ధిపేటలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 5 లక్షల రూపాయలు విలువైన పరికరాలను లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. 15 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్‌టాప్‌లు బహుకరించారు. ఆరుగురు వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరీ సైకిళు అందించారు. ఈ కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీలు రవి సామినేని, విశ్వనాథ్ నాయనిపాటి తదితరులు పాల్గొన్నారు. తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మంత్రి హరీష్ రావు ఈ



సందర్భంగా ప్రశంసించారు. తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, చైర్మెన్ యార్లగడ్డ వెంకటరమణ విద్యార్థినిలను అబినంధించారు.

## డిసెంబర్-03-2022

# కళ్యాణదుర్గం చాపరి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం




అనంతపురం జిల్లా కల్యాణదుర్గం రూరల్ చాపరి గ్రామంలో తానా ఫౌండేషన్ ట్రస్ట్ మరియు వర్ష హాస్పిటల్ ఎండీ సుప్రజా చౌదరి (కడప) ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. తానా ఫౌండేషన్ ట్రస్ట్ ట్రెజరర్ పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ ఈ శిబిరానికి 350 మంది కంటి చికిత్స కోసం చాపరి గ్రామ చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చారన్నారు. చాపిరి గ్రామ సర్పంచ్, హనుమంతు మరియు ఎంపీటీసీ లక్ష్మీకాంత్ మరియు తానా ఫౌండేసన్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అజయ్ చౌదరి లావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తన



ఫౌండేషన్ ట్రస్ట్ అధినేతలు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఉచిత మెగా కంటిచూపు చికిత్స వైద్య అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్-03-2022

# కళ్యాణదుర్గం విద్యార్థులకు నగదు పంపిణీ



తానా కార్యవర్గం కళ్యాణదుర్గం పట్టణంలోని జ్ఞాన భారతి విద్యాసంస్థల ఆవరణంలో జరిగిన తానా చేయూత కార్యక్రమంలో భాగంగా 35 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా చేయుత ద్వారా దాదాపు 1000 మందికి పైగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ తానా చేయూత కార్యక్రమానికి తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి తన తండ్రి గుదె వెంకటరామప్ప గారి జ్ఞాపకార్థం మూడు లక్షల, 50 వేల రూపాయలు 30 మంది విద్యార్థులకు సహాయం అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందుకున్న విద్యార్థులు, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి, తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి, చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంట్ర, జ్ఞాన భారతి విద్యాసంస్థల యాజమాన్యం రమేష్ బాబు మోదుపల్లికి తానా కార్యవర్గం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు తరిమెళ్ళ రాజు నేతృత్వంలో కళాకారుల బృందం సభికులను అలరించారు.

## డిసెంబర్-05-2022

నూజివీడు

# గొల్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం



తానా ఫౌండేషన్ మాజీ చైర్మన్ గోగినేని శ్రీనివాస సహకారంతో ఆయన స్వగ్రామం నూజివీడు నియోజకవర్గంలోని గొల్లపల్లిలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగాఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ విజయవాడ, టాప్ స్టార్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత క్యాన్సర్ ఇతర ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన తానా నేతలకు గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గోగినేని శ్రీనివాసతో పాటు తానా తదుపరి అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, తాళ్లూరి జయ శేఖర్, తానా కార్యదర్శి వేమూరి సతీష్, తానా ఫౌండేషన్ ట్రస్టీలు సామినేని రవి, విశ్వనాధ్ నాయనపాటి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్-05-2022

అవనిగడ్డలో..

# ప్రజల సేవకే తానా ఫౌండేషన్ నిధుల వినియోగం





తెలుగు రాష్ట్రాల ప్రజల సేవా కార్యక్రమాలకే తానా ఫౌండేషన్ నిధులను ఖర్చు చేస్తామని, తానా ద్వారా అందించే ఆదరణ కార్యక్రమాలకు గానూ ప్రతి రూపాయి సద్వినియోగం చేస్తామని తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయ్ శంకర్, తానా ట్రస్టీ రవి సామినేని పేర్కొన్నారు. అవనిగడ్డలో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాత యడ్లంక గ్రామ బాలికలు 25 మందికి సైకిళ్ళు పంపిణీ చేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ ఆదరణ కార్యక్రమం ద్వారా కంటి, కాన్సర్ వైద్య పరీక్షలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లాప్‌టాప్‌లు, సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తానా కాబోయే అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, నాయునిపాటి విశ్వనాథ్, చావా లక్ష్మీనారాయణ, అశోక్ కుమార్ భానోతు, వేమూరి శ్యామ్, పాత యడ్లంక గ్రామస్తులు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.తానా ఫౌండేషన్ సేవలను అందించినందుకు ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ గారిని పాత యడ్లంక గ్రామస్తులు అభినందించారు.

తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా అవనిగడ్డలో పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఎడ్లలంక గ్రామం నుండి ప్రతిరోజు కాలినడకన అవనిగడ్డ హైస్కూల్‌కి వస్తున్న 25 మంది బాలికలకు తానా ఫౌండేషన్ ద్వారా విరాళంగా సైకిళ్ళను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ మంత్రి అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్,జయశేఖర్ తాళ్లూరి, నిరంజన్ శృంగవరపు, తానా కార్యదర్శి వేమూరి సతీష్, తానా ఫౌండేషన్ ట్రస్టీలు రవి సామినేని, విశ్వనాథ్ నాయనిపాటి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్-06-2022

### మహబూబాబాద్ జిల్లా

# గోపాలపురంలో బాలికలకు సైకిళ్ళు పంపిణీ





నేరడలో..

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం, గోపాలపురం ఉన్నత పాఠశాలలో 13 మంది బాలికలకు ఆదరణ కార్యక్రమంలో భాగంగా 13 సైకిళ్ళు అందజేశారు. తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. తానా అందించి సహాయానికి మారుమూల గిరిజన గ్రామాలనుంచి నడిచి వస్తున్న ఆడపిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తామంతా పాఠశా ల సమయం ముగిసిన తరువాత బిక్కుబిక్కు మంటూ డొంకరోడ్లపై నడుచుకుంటూ వెళ్లే ఈ అమ్మాయిలు తమకు సైకిళ్ళు అందించడంలో సహాయపడిన రవి సామినేనికి, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామంలో ఉన్న నిరుపేద విద్యార్థినులకు సైకిళ్లను వికలాంగులకు ట్రై సైకిళ్లను మెరిట్ విద్యార్థికి ల్యాప్‌టాప్ విరాళంగా అందించారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, తానా మాజీ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తానా ఫౌండేషన్ ట్రస్టి సామినేని రవి సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉమా పిచ్చిరెడ్డి ఎంపీపీ గుగులోతు పద్మావతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తానా నేతలకు గ్రామ ప్రజలు భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు.

డిసెంబర్-07-2022

# తిరువరాయపాలెం (ఖమ్మం జిల్లా)లో ఆదరణ





తానా సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం కావాలని అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు అన్నారు తానా ఆదరణ కార్యక్రమంలో భాగంగా సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు వికలాంగులు, విద్యార్థులకు వాహనాలు, వస్తువులను పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తానా పూర్వ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి, తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా 46 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆరోగ్య పరీక్షలు, శస్త్ర చికిత్స, విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తోందన్నారు. భాషా సేవలో భాగంగా తెలుగు అభివృద్ధికి కృషిచేసిదన్నారు.

తానా పూర్వఅధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. భవిష్యత్లో కూడా ఇదేసేవ కొనసాగుతుంద న్నారు. తానాకు ఖమ్మంతో విశేష అనుబంధం ఉందన్నారు. తానా తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ తానా సేవలకు ఇంత పెద్ద సంఖ్యలో గుర్తింపురావటానికి గత తానా ప్రతినిధుల సేవలే కారణమన్నారు. భవిష్యత్లో సైతం సేవా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగిస్తామన్నారు. సామినేని ఫౌండేషన్ అధ్యక్షుడు రవి సామినేని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ బోస్, తానా ట్రస్టీ విశ్వనాథ్, తానా కార్యదర్శి సంతోష్ వేమూరి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులు బండి నాగేశ్వరరావు, శ్రీనివాస్, కృష్టారావు, సునీత, కార్పొరేటర్లు, కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, విద్యావేత్త రవి మారుత్, తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్నం సేవా ఫౌండేషన్కు సోలార్ ప్లాంటు ఏర్పాటుకు తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు తరపున తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ రూ. 7,50,960 చెక్కును అన్నం శ్రీనివాసరావుకు అందజేశారు.

## డిసెంబర్-07-2022

# మాటూరుపేట (ఖమ్మం జిల్లా)లో...



ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జుల్కై మొదటి వారంలో అమెరికా లోని ఫిలడెల్ఫియాలో నిర్వహి స్తున్న తానా మహాసభలకు వీసా ఉన్నవారందరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో 36 మంది విద్యార్థు లకు సైకిళ్ళను, నలుగురు మెరిట్ విద్యార్థులకు లాప్‌టాప్ లను, మరికొందరు విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, కార్యదర్శి వేమూరి సతీష్, తానా పూర్వ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్ళూరి, ఫౌండేషన్ ట్రస్టీ విశ్వనాథ్ నాయనిపాటి స్థానిక ప్రముఖులు డా.వాసిరెడ్డి రామనాథం, నెలూరు రవి, సామినేని నాగేశ్వరరావు, మల్లాది వాసు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్తో కలిసి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ డిసెంబరు నెలలో దాదాపు మిలియన్ డాలర్ల ఖర్చుతో తానా చైతన్య స్రవంతి పేరుతో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి తెలిపారు. తానా ఫౌండేషన్ ట్రస్టీ సామినేని రవి ఆధ్వర్యంలో ఖమ్మంజిల్లా మాటూరుపేటలో నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమానికి





డిసెంబర్-08-2022

# మద్దూరులో...



అన్నదాత శ్రేయస్సే దేశాభివృద్ధికి మూలం పుడమిని నమ్ముకున్న అన్నదాత శ్రేయస్సే దేశాభివృద్ధికి మూలమని ఈ సంకల్పంతోనే రైతు కోసం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సేవా సహాయ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి అన్నారు. తానా అడ్‌హక్ కమిటీ సభ్యుడు పుసులూరి సుమంత్ ఆధ్వర్యంలో మద్దూరులో రైతు కోసం తానా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లు అందించారు. అనంతరం క్యాన్సర్







శిబిరంలో మందులు అందజేశారు. రైతు సదస్సులో రూ.లక్ష విలువైన సామగ్రిని అందించారు. ఆదర్శంగా వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఇతర సేవా కార్యక్రమాలను కోట్లాది రూపాయలతో చేస్తున్నామన్నారు. సుమంత్ సొంత ఊరికి చేస్తున్న సేవలను కొనియాడారు. అతిథిగా కొవ్వూరు పురపాలక మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, నాయుడు వీర్రాజు, పుసులూరి శ్రీహరిరావు, రామకృష్ణ, గంగాధర్, శ్రీనివాస్, నారాయణ, సూర్య దేవర రంజిత్, చెరుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్-09-2022

# తొర్రేడు గ్రామంలో..



ఆంధ్రప్రదేశ్లోని రాజమహేంద్రవరంలోని తొర్రేడు గ్రామంలో డిసెంబర్ 9న నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలలో తానా నాయకులు పలువురు పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షురాలు పద్మశ్రీ ముత్యాల, మహిళా కార్యదర్శి డా. ఉమా ఆరమండ్ల కటికి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ హితేష్ వడ్లమూడి, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, రాజా ముత్యాల, సుమంత్ పుసులూరి, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు






పాల్గొన్నారు. తానా చైతన్య స్రవంతిలో భాగంగా నిర్వహించిన ఆరుణ్య ఉచిత వినికిడి పరీక్షలు, రైతు కోసం పవర్ స్ప్రేయర్లు, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, చేయూత స్కాలర్షిప్స్, ఉచిత కంటి పరీక్షలు, పేద విద్యార్థులకు ల్యాప్టాప్లు, సైంటిఫిక్ మోటివేషన్ సదస్సు వంటి కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ జనార్దన్ నిమ్మలపూడి, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటి, ప్రకాష్ బత్తినేని, సతీష్ చంద్రు ఈ కార్యక్రమాలకు స్పాన్సర్ చేశారు.



## డిసెంబర్-09-2022

# తణుకు మండలంలో...



ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామంలో స్థానిక సాయిబాబా ఆలయం వద్ద తానా ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని తానా ఫౌండేషన్ ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి, రాధాకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాధాకృష్ణ మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.





శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధరణ, వినికిడి, కంటి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్ధంగా తానా ఆర్థిక సాయంతో రైతులకు 25 స్ప్రేయర్లు, 50 రక్షణ కిట్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన వ్యక్తికి కృత్రిమ చేయిని బహుకరించారు. పలువురికి రగ్గులు పంపిణీ చేశారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వై వెంకట రమణ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎన్ జనార్ధన్, ఇంటర్‌నేషనల్ కో ఆర్డినేటర్ వి హితేష్, ఉమెన్ సర్వీస్ కో ఆర్డినేటర్ ఉమా, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





డిసెంబర్-10-2022

# తానా దక్షిణ భారత దివ్యాంగుల క్రికెట్ పోటీలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు గీతం విశ్వవిద్యాలయంలో ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన దక్షిణ భారత దివ్యాంగుల క్రికెట్ పోటీలలో ఆంధ్ర జట్టుపై కర్ణాటక జట్టు విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్ను 18 ఓవర్లకు కుదించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. జట్టులో సాగర్ లమని 14 ఫోర్లతో చెలరేగి 78 పరుగులు









సాధించాడు. సమాధానంగా బ్యాటింగ్కు దిగిన ఆంధ్రజట్టు కేవలం 18 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 133 పరుగులు సాధించింది. ఆంధ్ర జట్టులో ఎమ్. సంతోష్ 9 ఫోర్లతో 54 పరుగులు చేశారు. విజేతలకు తానా క్రీడా విభాగం కో ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ అభినందించారు.



## డిసెంబర్-11-2022

# ఏలూరు జిల్లాలో..







తెలుగు రాష్ట్రాల ప్రజలకు తమవంతుగా సేవలందించేందుకు వీలుగా తానా చైతన్యస్రవంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి తెలిపారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి హర్షిత పాఠశాలలో తానా చైతన్య స్రవంతి, కొర్రపాటి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. క్యాన్సర్, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులు, గైనిక్, మూత్రకోశ, సాధారణ వ్యాధులకు సంబంధించి రోగులకు నిపుణులతో వైద్య సేవలు అందించారు. రెండు వేలకు పైగా పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య చౌదరి మాట్లాడుతూ జనవరి 7 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో తానా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో మరో 100 నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.లక్షల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కొర్రపాటి ఫౌండేషన్ చైర్మన్ కొర్రపాటి రామారావు మాట్లాడుతూ ఎక్కడినుంచో వచ్చి గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న వారిని చూసి స్ఫూర్తిపొందాలన్నారు. స్వయం కృషితో ఎదిగిన వారు తానా పౌండేషన్‌కు సహకారం అందించాలన్నారు. అనంతరం చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు వివిధ పరీక్షలు చేసి కొర్రపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔషధాలను పంపిణీ చేశారు. కొర్రపాటి సుధాకర్ సహకారంతో 10 మంది



విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఉపకార వేతనాలు, ఐదుగురు రైతులకు పవర్ స్ప్రేయర్లు, మరో 20 మందికి ఇతర వ్యవసాయ పరికరాలు, 10 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 10 మంది విద్యార్థులకు సైకిళ్లు తానా డైరెక్టర్ నిమ్మలపూడి జనార్ధన్ ఓ ఇంజినీరింఎ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేశారు. తానా చైతన్య స్రవంతికి సహకరం అందించిన సుధాకర్, పాఠశాల ప్రిన్సిపల్ నందిగం రాణిని తానా సభ్యులు అభినందించారు. వైద్యులు ఈడ్పుగంటి మౌనిక, కొర్రపాటి ప్రియాంక, గొట్టిపాటి నాగార్జున, కొర్రపాటి హేమసుందర్ శిబిరంలో సేవలు అందించి రోగులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, తానా డైరెక్టర్ నిమ్మలపూడి జనార్ధన్, మహిళా కో ఆర్డినేటర్ కటిక ఉమా, ఫౌండేషన్ ట్రస్టీ ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.tana.org

## డిసెంబర్-12-2022

# వైజాగ్‌లో తానా సిరివెన్నెల పుస్తకావిష్కరణ




వైజాగ్లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి గీతాలను రెండు, మూడు భాగాలుగా ప్రచురించిన పుస్తకాలను తానా ఆవిష్కరించింది. ఈ సందర్భంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షులు తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి భౌతికంగా లేకపోయినా తెలుగువారందరి హృదయాల్లో చిరస్థాయిగా కొలువుంటారని అన్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ సిరివెన్నెల రరించి పలు సినీ గేయాలను చదవి వాటి అర్థాలను వివరించారు. తెలుగు సాహిత్యానికి, సమాజానికి సిరివెన్నెల చేసిన కృషిని కొనియాడారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ సిరివెన్నెలతో తానాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. సిరివెన్నెల రచించిన మొదటి పాట నుంచి చివరి పాట వరకు నాలుగు సంపుటాలుగా అందుబాటులోకి తెస్తున్నామని అందులో భాగంగా మొదటి సంపుటి ఈ ఏడాది మే నెలలో ఆవిష్కరించనట్లు తెలిపారు. ఇప్పుడు రెండు, మూడు సంపుటాలను విడుదల చేస్తున్నామని, తర్వాత నాలుగో సంపుటితో పాటు సినీయేతర సాహిత్యాన్ని రెండు సంపుటాటులుగా

వెలుగులోకి తెస్తామన్నారు. తానా తరపున సిరివెన్నెల సాహిత్య పురస్కారం అందజేస్తామన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయక కర్త చిగురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మాతృభాషాభివృద్ధికి సిరివెన్నెల ఎనలేని కృషి చేశారన్నారు.

గేయ రచయిత రామజోగ్య శాస్త్రి మాట్లాడుతూ ఆయన సమాజం పట్ల అమితమైన బాధ్యతతో ఉండేవారన్నారు. జస్టిస్ ఎన్వీ రమణతో పాటు తానా ప్రతినిధులును సిరివెన్నెల కుటుంబ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీతారామశాస్త్రి సతీమణి పద్మావతి, కుమారులు సాయి యోగీశ్వరశర్మ, రాజా భవానీశర్మ, ప్రముఖ అవధాని రామబ్రహ్మం, శుభోధయం గ్రూప్ చైర్మన్ డా. కలపటపు లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్-13-2022

# తడికలపూడి, ఏలూరు





తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా ఏలూరులోని తడికలపూడి వద్ద జరిగిన కార్యక్రమంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అప్పలాచియాన్ రీజినల్ మాజీ కో ఆర్డినేటర్ డా. సుధాకర్ కొర్రపాటి స్పాన్సర్ చేసి, కోఆర్డినేట్ చేసిన కార్యక్రమాల్లో భాగంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్‌తో కలిసి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును, బత్తినేని ఫౌండేషన్‌తో కలిసి కంటి పరీక్ష శిబిరం, అరుణ్యలో భాగంగా ఇఎన్‌టి స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. పేద విద్యార్థులకు తానా చేయూత స్కాలర్‌షిప్‌లు మరియు





ల్యాప్‌టాప్‌ను ఇచ్చారు. రైతులకు పవర్ స్ప్రేయర్లు, సేఫ్టీ కిట్‌లను తానా రైతు కోసం కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. యువ విద్యార్థులకు సైంటిఫిక్ స్టూడెంట్ మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించారు. దాదాపు 2000 మందికి పైగా ఈ క్యాంపు నుండి ప్రయోజనం పొందారు. 10 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25,000 చొప్పున స్కాలర్‌షిప్‌లు, 5గురు రైతులకు పవర్ స్ప్రేయర్‌లను ఇచ్చారు. ఒక ఇంజనీరింగ్ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేశారు. 2000 మందికి పైగా క్యాన్సర్, ఇఎన్‌టి, కళ్ళు, కార్డియాలజీ, పల్మోనాలజీ, గైనిక్, యూరాలజీ మరియు వివిధ సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా పరీక్షలు చేసుకున్నారు. 5 లక్షలకు పైగా విలువైన మందులను పంపిణీ చేశారు. కార్డియాలజీలో 375 మందికి ఈసీజీ, 210 మందికి ఎకో పరీక్షలు నిర్వహించారు. యువ విద్యార్థులను చైతన్యపరిచేందుకు ప్రత్యేక విద్యార్థి వైజ్ఞానిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగా ఈవెంట్‌ను సులభతరం చేసినందుకు డాక్టర్ సుధాకర్ కొర్రపాటి మరియు కొర్రపాటి ఫౌండేషన్‌తో పాటు హర్షిత స్కూల్స్ నందిగాం రాణి, నడిగం ధర్మ రాజుకి తానా వందనాలు తెలియజేసింది.






# వైజాగ్ సన్ మేనేజ్‌మెంట్ విద్యార్థులతో తానా నాయకులు



వైజాగ్‌లోని సన్ మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలను తానా నాయకులు సందర్శించారు. తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా వైజాగ్ వచ్చిన తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావుతోపాటు తానా నాయకులు పలువురు సన్ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న ఎంబిఎ, బిబిఎ స్టూడెంట్లతో సమావేశమై అమెరికాలో విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు గురించి వివరించారు. విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడుతూ వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అలాగే అమెరికాకు ఉన్నత విద్యకోసం వచ్చే ముందు, వచ్చిన తరువాత అక్కడి చట్టాల ప్రకారం ఎలా నడుచుకోవాలో తెలుసుకోవాలని కోరారు. విద్యార్థులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీకాంత్ జాస్తికి తానా నాయకులు అభినందనలు తెలిపారు.






# వైజాగ్ కాకతీయ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులతో ముఖాముఖీ





వైజాగ్‌లోని కాకతీయ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌ను తానా నాయకులు సందర్శించారు. తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా వైజాగ్ వచ్చిన తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావుతోపాటు తానా నాయకులు పలువురు కాకతీయ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులతో ముఖాముఖీ సమావేశమయ్యారు. వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అలాగే అమెరికాలో ఉన్న ఉన్నత విద్య అవకాశాలు, ఉద్యోగవకాశాలు గురించి వారు వివరించారు. అలాగే అమెరికా చట్టాలను ముందుగానే తెలుసుకుంటే ఇబ్బందులు పడకుండా ఉండవచ్చని జాగ్రత్తలు తెలియజేశారు. క్యాంపస్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాండురంగ ప్రసాద్ సజ్జకు తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# తానా తరంగాలు - 2023

## డిసెంబర్-15-2022

# ఎస్.కోటలో రైతు రక్షణ కిట్ల పంపిణీ






తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా విశాఖపట్టణం సమీపంలోని ఎస్. కోటలో రైతులకోసం మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దాదాపు 10,000 మందికి పైగా హాజరైన వారితో కార్యక్రమాలన్నీ విజయవంతమయ్యాయి. దాదాపు 3000 మంది రైతులకు తానా రైతు రక్షణ కిట్లు పంపిణీ చేశారు. 300 మందికి పవర్ స్ప్రేయర్లు ఇచ్చారు. వందలాది మంది ప్రజల క్యాన్సర్ గుర్తింపు క్యాంప్‌లో పరీక్షలు చేయించుకున్నారు. ఆకట్టుకునేలా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎస్.కోటలోనివారిని మైమరపింపజేశాయి. ఇప్పటివరకు ఇదే అతిపెద్ద తానా చైతన్య స్రవంతి ఈవెంట్‌గా నిలిచింది. ఈ చిరస్మరణీయ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కృష్ణ గొంపకు తానా అభినందనలు తెలియజేసింది.

డిసెంబర్-16-2022

# హైదరాబాద్‌లో 'తానా కళారాధన'







గాయని పి.సుశీలకు సన్మానం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో డిసెంబర్ 16వ తేదీన నిర్వహించిన 'తానా కళారాధన' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, నాటి సినీ నటీనటులు కృష్ణవేణి, నటులు కోట శ్రీనివాసరావు, మురళీమోహన్, గిరిబాబు, గాయని సుశీల, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శకుడు కోదండరామిరెడ్డితోపాటు గాయని సునీత, మాజీ ఎంపి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఖండాంతరాలు దాటి వెళ్ళినా జన్మభూమి ఋణం తీర్చుకొంటున్న తానా సంస్థ సేవలను అభినందించారు. మాతృ మూర్తిని, మాతృ భాషను, ఉన్న వూరిని, గురువులను ఎన్నటికీ మరువరాదని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోకన్నా అమెరికాలో తెలుగు వెలుగుతోందని, మాతృభాష అభివృద్ధి కోసం ప్రవాసులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇక్కడున్న తెలుగువారు వారిని ఆదర్శంగా




తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వెంకయ్యనాయుడు తెలిపారు. ముందు మన భాషను నేర్చుకోవాలి, ఆ తరువాతే ఆంగ్లం నేర్చుకోవాలి అని చెబుతూ, పిల్లలు మాతృభాషలో మాట్లాడేలా చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలని కోరారు. ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పులేదు.. కానీ అమ్మభాషను మరిచిపోరాదని, మాతృభాషలో చదవడం వల్ల ఉన్నతపదవులు రావన్న భావన వద్దని అంటూ, ప్రస్తుత రాష్ట్రపతి, ప్రధాని, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ మాతృభాషలోనే చదువుకుని ఉన్నత పదవులను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. తానూ కూడా పల్లెటూరులో మాతృభాషలో చదువుకున్న విషయాన్ని గుర్తు చేశారు.



అలనాటి నటి కృష్ణవేణికు సన్మానం



నటుడు బ్రహ్మానందంకు సన్మానం



యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ (సాహిత్యం)



ఎ. కోదండరామిరెడ్డి (దర్శకుడు)



గిరిబాబు (నటుడు)



మురళీమోహన్ (నటుడు)



పరుచూరి గోపాలకృష్ణ (రచయిత)



సురేష్‌రెడ్డి దంపతులు (స్కందన్షి గ్రూప్)

ఈ కార్యక్రమంలో అలనాటి సినీ నటి కృష్ణవేణి, నటులు కోట శ్రీనివాసరావు, మురళీమోహన్, గిరిబాబు, గాయని సుశీల, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శకుడు కోదండరామిరెడ్డి, గాయని శోభారాజు, సంగీత గురువు రామాచారి, సినీనటుడు బ్రహ్మానందం, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులను సన్మానించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురు రామాచారి ఆధ్వర్యంలో వారి శిష్యులు దాదాపు 80 మంది చేసిన గణేశ వందనంతో కార్యక్రమాలను ప్రారంభించారు. దాదాపు 85 మందికిపైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతి అట్లూరి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో సహకరించి విజయవంతం చేశారు. కార్యక్రమంలో అమెరికాలో 20 సంవత్సరాలకు పైగా తెలుగు ఎన్నారైలకు మీడియాపరంగా సేవలందిస్తున్న 'తెలుగు టైమ్స్' యూ ట్యూబ్ ఛానల్‌ను కూడా ప్రారంభించారు. ప్రముఖ గాయని సుశీల చేతుల మీదుగా దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్పాన్సర్లను కూడా ఘనంగా సత్కరించారు. స్కందన్‌షి గ్రూపుకు చెందిన సురేష్ రెడ్డి దంపతులను కూడా తానా నాయకులు శాలువా, మెమెంటోలతో సన్మానించారు.

కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, కాన్ఫరెన్స్ కమిటీ కన్వీనర్ రవి పొట్లూరి, తానా చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పంత్ర, ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి తదితర తానా నేతలు పాల్గొన్నారు.

## డిసెంబర్-17-2022

# యాదాద్రి టెంపుల్ దర్శనం



తెలంగాణలో అద్భుతంగా తీర్చిదిద్దిన యాదాద్రి ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రాన్ని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నాయకులు సందర్శించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, 23వ తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరు, చైతన్య స్రవంతి కన్వీనర్ సునీల్ పాంత్ర, తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తం చౌదరి గూదే, రాజా కసుకుర్తి, సురేష్ కాకర్ల, ఠాగూర్ మల్లినేని, చెన్నూరి సుబ్బారావు గారితో పాటు పలువురు తానా సభ్యులు యాదాద్రిని సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ, ఈ క్షేత్ర సందర్శన తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, తెలంగాణ ప్రభుత్వం ఈ ఆలయాన్ని అద్భుతంగా పునర్ నిర్మించిందని ప్రశంసించారు.

www.tana.org

డిసెంబర్-18-2022

# ఖమ్మంలో తానా తెలంగాణ సాంస్కృతిక ఉత్సవాలు





తానా చైతన్య స్రవంతిలో భాగంగా ఖమ్మంలో బత్తిన ప్రకాష్ సారధ్యంలో భారీ ఎత్తున తెలంగాణ సాంస్కృతిక ఉత్సవాలను డిసెంబర్ 18వ తేదీన నిర్వహించారు 250 మంది కళాకారులు నాలుగు గంటల పాటు ప్రదర్శనలు ఇచ్చి ఆహుతులను ఆకట్టుకున్నారు అంతకుముందు ఉదయం తానా నేత ఖమ్మం కు చెందిన ప్రవాస ప్రముఖుడు మందలపు రవి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.







డిసెంబర్-19-2022

# విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో..



విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో 'తానా' చైతన్య స్రవంతి' 'తానా - సాంస్కృతిక కళోత్సవాలు', 'తానా' చైతన్య స్రవంతి కో-ఆర్డినేటర్ - సునీల్ పంత్ర మరియు 'తానా'కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్, 'సాంస్కృతిక కళోత్సవాలు' సమన్వయకర్త రాజా కసుకుర్తి సమన్వయంలో, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు సారథ్యంలో వందలాది మంది కళాకారుల నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా జరిగాయి.

'తానా'చైతన్య స్రవంతి కో-ఆర్డినేటర్ - సునీల్ పంత్ర మాట్లాడుతూ, డిసెంబరు 2, 2022 వ తేదీ నుంచి జనవరి 7, 2023 వరకు 100కు పైగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, రెండు భాగాలుగా చేయడానికి తల పెట్టాము అనీ, మెడికల్, హెల్త్, విద్యా, గ్రామీణ సదుపాయాలు, మినరల్ వాటర్ ప్లాంట్స్, రైతు రక్షణ లాంటి కార్యక్రమాలు తానా కళోత్సవాలు - సంగీత, నృత్య, జానపద, సాంస్కృతిక కళలు ప్రోత్సాహం వంటివి ఇందులో ఉన్నాయ న్నారు. మన కళలను పరిరక్షించి, కనుమరుగవుతున్న గ్రామీణ కళలను మన భావితరాలకు అందించే బాధ్యత మన అందరిపై వుందని గుర్తు చేశారు. కళలు మనో వికాసానికి దోహదపడమే కాక, మానసిక వత్తిడి తగ్గించి, మంచి సామాజిక, స్నేహ బృందాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని, అందుకే మన యువతకు కళలపై



ఆసక్తి పెంపొందించి, కళలలో యువతను భాగస్వాములు చేయాలనే సదుద్దేశంతో 'తానా' ద్వారా ఈ కార్యక్రమాలను మీముందుకు తీసుకు వస్తున్నాం, 'తానా' విద్యారంగానికి చేయూతను ఇచ్చే మరిన్ని కార్యక్రమాలతో పాటు, గ్రామీణ శ్రేయస్సుకు ఉపయోగకరమైన పనులు, సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తుంది అని చెప్పారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ హాస్పిటల్స్ అధినేత డా. రమేష్ పోతినేని మాట్లాడుతూ, 45 సంవత్సరాల నుంచి 'తానా' లాంటి స్వచ్ఛంద సంస్థ ప్రవాసంలో తెలుగు వారికి సేవలు అందిస్తూ, మాతృభూమిపై మక్కువతో చక్కటి నిబద్ధతతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను కొనియాడారు. తానా సంస్థ వారు ఎటువంటి కార్యక్రమం చేపట్టినా తన పూర్తి సహాయ సహకారాలను అందించగలనని చెప్పారు. గతంలో 'టెలీ మెడిసిన్' అనే కార్యక్రమం ఈ యూనివర్సిటీ ఆడిటోరియం నుంచే చేయడం జరిగిందని, దానికి మంచి స్పందన లభించిందని గుర్తు చేసుకున్నారు. డా. ఉమ కటికి మహిళలు పురోగతి కోసం 'తానా ఉమెన్ ఎంపవర్మెంటు' ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. తానా కార్యదర్శి సతీష్ వేమూరి మాట్లాడుతూ చక్కటి కళలను మరుగున పడి పోకుండా, బ్రతికించాలనే ఆలోచనకు శ్రీకారం చేపట్టిన సునీల్ పంత్ర, అంజయ్య చౌదరి, రాజా కసుకుర్తి మరియు తానా కార్యవర్గం, ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు!

తమ ప్రతిభతో భారత ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేసిన, తణుకు నుంచి విచ్చేసిన అంబిక డ్యాన్స్ అకాడమి/నృత్యాలయం వారి రింగ్ డ్యాన్స్, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీమతి దుర్గా మల్లీశ్వరి సిద్ధార్థ మహిళా కళాశాల బృందం వారు ఫోక్ ఆర్కెస్ట్రా కళా ప్రదర్శన నవ్య ఆధునిక పరికరాలు వాడకుండా, ప్రత్యేక ఫోక్ పరికరాలతో ఇచ్చిన డప్పులు, కోలాటం, చిడతలు, సన్నాయి, మురళీ గానం వంటి ప్రదర్శనలు, ఆదివాసి నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.





తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ విజయవాడ మరియు కెఎల్ యూనివర్సిటీతో తనకు ఒక ప్రత్యేకత అనుబంధం వుంది అని, 46 సం. చరిత్ర గల 'తానా' సంస్థ మన మాతృగడ్డపై చేపడుతున్న రైతు కోసం, మనవూరు, ఆదరణ, కంటి ఆపరేషన్, క్యాన్సర్ క్యాంపులు, లైబ్రరీలు, విద్యాదానం, స్కాలర్ షిప్, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటు వంటి ఎన్నో కార్యక్రమాలను, దాతల సాయంతో కోట్లరూపాయలు వెచ్చించి అద్భుతమైన సేవా కార్యక్రమాలను మీముందుకు తీసుకువచ్చామన్నారు. తానా టీమ్ స్క్వేర్ ద్వారా తెలుగు వారికి, విద్యార్థులకు చేస్తున్న సేవ ఉత్తమమైనదని, యూత్ కోసం తెలుగు నేర్పించడం, కళాశాల ద్వారా ప్రవాసంలో వున్న పిల్లలకు సర్టిఫికేషన్ కోర్సులు, సాహిత్య సేవలు వంటివి చేస్తున్నామని తెలిపారు.

డాక్టర్ జెవి రావు మాట్లాడుతూ కళారూపాలకు ఆదరణ మరుగు అవుతున్న తరుణంలో, వాటిని పరిరక్షించే దిశగా, 'తానా' వారు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. తానాకు సహకారాన్ని అందించిన డా. జెవి రావు,డా. రమేష్, వెంకటరావు తదితరులను తానా అధ్యక్షులు, తానా బృందం ఘనంగా సత్కరించారు! గుడివాడ మాధవి సిస్టర్స్ నృత్యం, శ్రీదేవి సాంస్కృతిక సంఘం బృందావన కృష్ణుడుపై మహిళల కోలాటం ప్రదర్శన పిబి సిద్దార్ద కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు వారి డప్పుల ఫోక్ డ్యాన్స్ ప్రదర్శన, జవాన్-కిసాన్ ప్రాముఖ్యతను కళ్ళకు కట్టినట్లు తెలియజేసే నాటికను ప్రదర్శించారు. తానా ఫౌండేషన్ శశికాంత్ వల్లేపల్లి, చేయూత కార్యక్రమం ద్వారా 'లీడ్ ద ఫౌండేషన్' మరియు



ఆరమండ్ల అచ్యుతరావు, ఆరమండ్ల లీలాబాయి జ్ఞాపకార్థం, 13 మందికి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

ఫ్యూజన్ విత్ వీణ, గిటార్‌పై నాదం అనే కార్యక్రమం వీనులవిందు చేసింది. రాజీవ్ టీమ్ డప్పుల ప్రదర్శన, దుర్గా మల్లీశ్వర మహిళా కళాశాల విద్యార్థులు చెక్క భజన కళారూపం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గంగా జాతర జానపద నృత్యాలు, ప్రతిభ గల బాలికల గ్రూపుతో చెక్క భజనలు నిర్వహణ, తెలుగు గ్రామీణ విశిష్టతను తెలియజేసే అద్భుతమైన ప్రదర్శనలతో మన కళలకు జీవం పోశారు. ఈ కార్యక్రమంలో తానా నాయకులు పురుషోత్తం చౌదరి, రఘు ఎదులపల్లి, ఠాగూర్ మలినేని, శ్రీనివాస్ కూకట్ల, నాగ పంచుమర్తి, జోగేశ్వరరావు పెద్దిబోయిన, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్-20-2022

# గుడివాడలో తానా మెగా కార్యక్రమం







తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి గుడివాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు సూపర్ హిట్టయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, గౌరవ అతిథులుగా రావి వెంకటేశ్వర రావు, వర్ల కుమార్ రాజ, రోటరీ క్లబ్ గుడివాడ వారు పాల్గొన్నారు. తొలుత శశికాంత్ వల్లేపల్లి అతిధులను వేదిక మీదకు ఆహ్వానించారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పాంత్రాతో పాటు ముఖ్య అతిధులు, ఇతరులు వేదికపై కూర్చున్నారు.

కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికాలో ఎవరి పనులు వారు చేసుకొంటూ, ఉద్యోగాలలో ఎదుగుతూ మరోవైపు తెలుగు రాష్ట్రంలో ఇంత పెద్ద స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారిని అభినందించడంతో పాటు, వారికి అవసరమైన మద్దతును కూడా మనం ఇవ్వాలని కోరారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, తానా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న అనేక సహాయ కార్యక్రమాలను వివరించారు. 2 డిసెంబర్





నుంచి 4 జనవరి వరకు జరిగే తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలలో చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వేంకట రమణ యార్లగడ్డ మాట్లాడుతూ తానా ఫౌండేషన్ ద్వారా ప్రతి సేవా కార్యక్రమానికి టార్గెట్స్ పెట్టుకొని వాటిని అధిగమిస్తున్నామని చెప్పారు. 1000 మంది కి స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని అనుకొని ఇప్పటికే 1000 మంది ఇవ్వటం జరిగిందని, అలాగే 50 క్యాన్సర్ క్యాంప్ లు చేద్దామని టార్గెట్ పెట్టుకుంటే, ఇప్పటికే 48 క్యాంప్ లు చేశామని తెలిపారు. ఈ విధంగా ప్రతి సేవా కార్యక్రమానికి ఒక నంబర్ టార్గెట్ పెట్టుకొని చేస్తున్నామని, ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయటానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలపాలన్నారు. తానా సెక్రెటరీ సతీష్ వేమూరి మాట్లాడుతూ తానా టీమ్ స్క్వేర్ ద్వారా అమెరికాలో ఆపద, విపత్కర సమయాలలో ఏ విధంగా సహాయం చేస్తున్నామో వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థినులకు తానా చేయూత ద్వారా 55 మందికి స్కాలర్‌షిప్‌లు, తానా ఆదరణ ప్రోగ్రాం ద్వారా 25 కుట్టు మిషన్‌లు, 15 సైకిల్స్, 4 వీల్ చైర్స్ బహూకరించారు. నేత్ర వైద్యశిబిరం, ఇఎన్‌టి, క్యాన్సర్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి అనేకమందికి పరీక్షలు చేసి చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో శశికాంత్ వల్లేపల్లి తండ్రి వల్లేపల్లి సీతారామ్మోహన్ రావు పేరు మీద రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ - రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్, గుడివాడ వారికి 850,000 రూపాయల వ్యయంతో వైకుంఠ రథంను బహూకరించారు.

తానా నాయకులు పురుషోత్తం గూడె, శశాంక్ యార్లగడ్డ, శ్రీమతి ఉమా కటికి, జోగేశ్వర రావు పెద్దిబోయిన, టాగోర్ మలినేని, రాజ కసుకుర్తి, రావు మొవ్వా, శ్రీనివాస ఓరుగంటి, నాగ పంచుమర్తి, రఘు ఎద్దులపల్లి, వెనిగళ్ళరాము, తెలుగు టైమ్స్ ఎడిటర్ సుబ్బారావు చెన్నూరి, టిఎన్ఐ లైవ్ ఎడిటర్ ముద్దు కృష్ణ నాయుడులను శశికాంత్ వల్లేపల్లి వేదిక మీదకు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

## డిసెంబర్-21-2022

# కృష్ణాజిల్లా, హనుమాన్ జంక్షన్‌లో..
# రైతులకు యంత్రాల పంపిణీ, ఉచితనేత్ర వైద్యశిబిరం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 21వ తేదీన కృష్ణా జిల్లాలోని హనుమాన్ జంక్షన్ శీతలీకరణ కేంద్రంలో కృష్ణా మిల్క్ యూనియన్‌తో కలిసి నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. ఈకార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్యచౌదరితో పాటు, చ్కెతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్రా, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజాకసుకుర్తి, కృష్ణా మిల్స్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు,





ముఖ్యఅతిథిగా రామ్ వెనిగళ్ళ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులకు గడ్డి కత్తిరించు యంత్రాలను 100కు పైగా పంపిణీ చేశారు. రైతుల కోసం 100 రక్షణ పరికరాలను కూడా అందజేశారు. నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి ఎంతో మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. తానా నాయకులతోపాటు, రైతు నెక్కంటి సుబ్బారావును సన్మానించారు.

ఈసందర్భంగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, తామంతా రైతు బిడ్డలమేనని తమ తల్లితండ్రులు వ్యవసాయం చేస్తున్నప్పుడు పడిన కష్టాలు తమకు ఇంకా గుర్తుందని రైతు కష్టంతో తామంతా చదివి ఇప్పుడు అమెరికాలో ఉన్నప్పటికీ రైతులకు ఏదైనా మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో తానా తరపున రైతు కోసం పలు కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. జిల్లాలో పాడిపరిశ్రమను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రస్తుతం గడ్డిని పండించే వాళ్ళ సంఖ్య బాగా తగ్గిపోవడం బాధగా ఉందని అంటూ, రైతులకు గడ్డిని కోసే యంత్రాలను అందించడం ద్వారా వారి కష్టాలను తగ్గించే ప్రయత్నాన్ని తానా తరపున చేస్తున్నామని చెప్పారు. పాడిపరిశ్రమ అభివృద్ధికి రైతులంతా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. పాడిపరిశ్రమ అభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ బాగా పని చేస్తోందని ప్రశంసించారు.



తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి మాట్లాడుతూ, జిల్లాలో పాడిపరిశ్రమ అభివృద్ధికి, రైతు బాగుకోసం తామంతా కృషి చేస్తున్నామని, తానా తరపున రైతు సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

ఈకార్యక్రమంలోతానా నాయకులు సతీష్ వేమూరి, శశికాంత్ వల్లేపల్లి, పురుషోత్తం చౌదరి, శశాంక్ యార్లగడ్డ, రఘు ఎదులపల్లి, వెంకట రమణ గన్నె, ఠాగూర్ మలినేని, శ్రీనివాస్ కూకట్ల, జోగేశ్వరరావు పెద్దిబోయిన, ప్రశాంత్ కాట్రగడ్డ, విష్ణు దోనెపూడి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్-22-2022

# కృష్ణా జిల్లా, గోకరాజుపల్లిలో..




ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైతన్యస్రవంతి వేడుకల్లో భాగంగా కృష్ణా జిల్లా, వీరులపాడు మండలంలోని గోకరాజుపల్లిలో తానా అపలాచియన్ రీజియన్ సమన్వయకర్త నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తానా కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు 6 లక్షల రూపాయల విలువ చేసే స్కాలర్‌షిప్‌లు, దివ్యాంగులకు ట్రైసైకిల్స్ , మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు బైసికిల్స్ పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి పరిక్షలు మందులు ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేశినేని చిన్ని, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వచ్చారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, తానాఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్







పాంత్రాతోపాటు రాజా కసుకుర్తి, ఉమా కటికి, శ్రీనివాస్ కూకట్ల, శశాంక్ యార్లగడ్డ, ఠాగూర్ మల్లినేని, జోగేశ్వరరావు ఈ సందర్భంగా అంజయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రపంచంలోనే తానా అతి పెద్ద సంస్థ అని అంటూ అమెరికాలో తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు తానా చేస్తున్న కృషిని వివరించారు. అమెరికాలోని చిన్నారులకు తెలుగు భాషను నేర్పించేందుకు తానా పాఠశాలను ఏర్పాటు చేశామని, తెలుగు కళల పరిరక్షణకు వీలుగా అమెరికాలో నిర్వహించే కార్యక్రమాల్లో ఇక్కడి కళాకారులకు అవకాశం ఇస్తున్నామని చెప్పారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో తానా చైతన్యస్రవంతి ద్వారా రైతులకు, ఇతరులకు సేవా కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. ఇతర తానా నాయకులు కూడా తమ ప్రసంగాల్లో అమెరికాలో తాము స్థిరపడినా జన్మభూమికి ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో తానా ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిధులు కూడా తమ ప్రసంగాల్లో తానా తెలుగువారికి చేస్తున్న సేవలను ప్రశంసించారు.

# వీరవల్లి గ్రామంలో..







వీరవల్లి గ్రామంలో తానా సేవా కార్యక్రమాలుసాయం చేసే గుణం అందరికి ఉండదని అలాంటిది స్వంత గ్రామ్మావృద్ధి పాఠశాల అవృద్ధికి తన తోడ్పాటుని అంస్తున్న తానా కమ్యూనీటి సర్వీసెస్ కో ఆర్డినేటర్ కసుకుర్తి రాజా సేవలు మన అంరికి స్ఫూర్తిదాయకమని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్‌లో తానా కమ్యూనిటి సర్వీసెస్ కోఆర్డినేటర్ కసుకుర్తి రాజా సుమారు 8లక్షల రూపాయలతో సొంత నిధులతో నిర్మించిన సైకిల్ షెడ్డుని తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి పలువురు ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ప్రారంభించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రైతులు స్ప్రేయర్లు, కిట్లు, దుప్పట్లు అందజేశారు. పుట్టిపెరిగిన ఊరు, చదివిన పాఠశాల మరచిపోకూడదు అనే ఉద్దేశ్యంతో పాఠశాల్లో సైకిల్ షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని కసుకుర్తి రాజా తెలిపారు. షెడ్‌ను ఎమ్మెల్యే వంశీ చేతులు మీదగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చి ఉన్నత చదువులు చదివి ఎంత ఎదిగినా రైతులను మరువకూడదు అనే ఉద్దేశ్యంతో పవర్ స్ప్రేర్ లు, మందులు పిచికారీలో ఉపయోగించే రక్షణ కిట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు తానా ఆధ్వర్యంలో అంస్తున్నామని కసుకుర్తి రాజా అన్నారు. కసుకుర్తి రాజా శ్రీమంతుడులా పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు ఇలాంటి వ్యక్తి మీ గ్రామంలో ఉండటం గ్రామానికే గర్వకారణమని లావు అంజయ్య చౌదరి అన్నారు. తానా నాలుగున్నర దశాబ్దాలుగా కోట్లా రూపాయలు ఖర్చు చేసి జన్మభూమిలో మెగా క్యాన్సర్ క్యాంపు, వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం, రైతు కోసం అనాధ పిల్లలకు దుస్తులు,పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.

## డిసెంబర్-23-2022

# రేపల్లెలో మెగా వైద్య శిబిరాలు



రేపల్లెకు చెందిన ప్రముఖ ఎన్నారై గన్నే వెంకటరమణ సహకారంతో తానా చైతన్య స్రవంతి కార్యక్రమంలో భాగంగా రేపల్లెలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించి తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు రేపల్లె శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్ తానా చైతన్య స్రవంతి పేరుతో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు ఈ వైద్య శిబిరాల్లో 1200 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు 450 మందికి శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు

210 మందిని వివిధ రకాల ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు 2000 మందికి పైగా విద్యార్థులకు సిబార్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం క్యారియర్ గైడెన్స్ లో శిక్షణ ఇచ్చారు 30 మంది విద్యార్థులకు సైకిళ్లు 1000 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకట్ రమణ తానా నిర్వాహకులు పొట్లూరు రవి సునీల్ పంత్ర పెద్ది బోయిన జోగేశ్వరరావు మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గంగాధర్ మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు కొత్తపల్లి అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.







## డిసెంబర్-23-2022

# తానా భూమి భారతి



తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు జిల్లా కొల్లిపర మండల పరిధిలోని అత్తోటలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తానా బృందంతో కలిసి భూమిభారతి విత్తన కేంద్రాన్ని ఆయన ఇటీవల ప్రారంభించారు. అంతకుముందు తమ గ్రామానికి వచ్చిన తానా బృందం సభ్యులతో పాటు తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరికి మేళతాళాలు, పూర్ణకుంభంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. అనంతరం విత్తన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చిరుధాన్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సాగును ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐశ్వర్యం కంటే ఆరోగ్యం గొప్పదన్న విషయం ప్రస్తుత పరిస్థితుల్లో అందరికీ అర్థమైందన్నారు. మన ప్రాంతంలో రసాయన రహితంగా పండించిన ఉత్పత్తులకు అమెరికా మార్కెటింగ్‌పై



అధ్యయనం చేసి మన రైతులకు మేలు జరిగేలా ప్రయత్నిస్తామన్నారు. అందరమూ రైతు బిడ్డల మేమని, తమ తల్లితండ్రులు కష్టపడి మమ్మల్ని చదివిస్తే ఈ స్థాయికి చేరామన్నారు. జన్మభూమి రుణం తీర్చుకునే క్రమంలో తానా చైతన్య స్రవంతి ద్వారా సహకారం అందించిన ఈ భూమి భారతి తమకు ఒక మైలు రాయిగా మిగిలి పోతుందని, ఇది



తానా పర్ణశాలగా ఆయన అభివర్ణించారు.

జన్మనిచ్చిన తల్లిని, జన్మభూమిని ఎప్పుడూ మరవకూడదన్నారు. నిరంతరం కష్టానే నమ్ముకుని సేద్యం చేస్తున్న రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవడం కోసం తానా బృందం కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం విధానంలో పంటలు పండిస్తే నాణ్యమైన ఉత్పత్తులను దేశానికి అందించవచ్చన్నారు. వ్యవసాయంలో నూతన యంత్రాలు అందుబాటులోకి వచ్చాయని రైతులు వాటిని వినియోగించుకుని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ ప్రాంతంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు



యంత్ర పరికరాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో నూతన మార్పులు వచ్చాయని, రానున్న రోజుల్లో మరింత మార్పులు చోటు చేసుకోబోతున్నా

యన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తే మార్కెట్‌లో ఆ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంటుందని అంజయ్య చౌదరి స్పష్టం చేశారు.

దేశంలోనే నమూనాగా నిలిచే ఈ ప్రయత్నానికి తమ వంతు సహకారం అందిస్తామని తానా ప్రతినిధులు హామీ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణ, దేశీయ విత్తనాలు అందించటం, వాటిద్వారా పండిన పంటకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించటం గో ఆధారిత సాగు లక్ష్యంగా భూమి భారతి కృషి చేస్తుందని నిర్వాహకులు బాపారావు అక్బర్ తెలిపారు. తానా ఫౌండేషన్, జేడీ ఫౌండేషన్ అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి సాగును మరింతగా విస్తరిస్తామని వారు వివరించారు.



ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, తానా స్త్రీ శక్తి భవన్ వ్యవస్థాపకుడు రవి పొట్లూరి, తానా చైతన్య స్రవంతి సమన్వయకర్త పంత్ర సునీల్, తానా ఫౌండేషన్ సెక్రటరీ వల్లిపల్లి శశికాంత్, రైతు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, జేడీ ఫౌండేషన్ లక్ష్మీనారాయణ, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

# డాక్టర్ సుందరనాయుడికి తానా సేవా పురస్కారం

పౌల్ట్రీ పరిశ్రమ పితామహులు, బాలాజీ హెచరీస్ అధినేత దివంగత డాక్టర్ వి. సుందరనాయుడు పౌల్ట్రీ రంగానికి అందించిన విశేష సేవలు, చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆయన తరపున నెక్ రమేష్‌బాబును ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతినిధులు సత్కరించారు. తానా ఆధ్వర్యంలో చితూర్తు జిల్లాలోని బంగారు పాళ్యం, చిత్తూరులో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన తానా కళోత్సవంలో సేవాస్రష్టలైన ఎనిమిది మంది



ప్రముఖుల్ని సత్కరించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, సైకిళ్లు, రైతులకు వ్యవసాయ పరికరాలు, మహిళలకు కుట్టుమిషన్లను అందించారు. 11 మంది ఆదర్శ రైతుల్ని సత్కరించారు.

డిసెంబర్-25-2022

# అద్దంకి: వైద్యం, విద్య సేవలపై తానా ప్రాధాన్యం

## అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు





పేదలకు అవసరమైన వైద్యం, విద్యకు సంబంధించిన సేవలపై తానా, తానా ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి సారించి అందిస్తోందని తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు అన్నారు. సింగరకొండ రహదారిలోని కూకట్ల కన్వెన్షన్ వద్ద ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కంటి పరీక్షల శిబిరాలను చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల నిర్వహించారు. తానా ఫౌండేషన్ కూకట్ల ఫౌండేషన్ మరియు రోటరీ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు అందించారు. ఈ సందర్భగా జరిగిన సభకు ఎన్నారై కూకట్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా హాజరైన అంజయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అనంతపురం నుంచి ప్రారంభమైన చైతన్యస్రవంతి సేవా కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాలలో జరుపుతున్నామన్నారు. అంచనాలకు మించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను సుమారు 20 నుంచి 25 మంది తానా సభ్యులు పర్యవేక్షిస్తున్నారన్నారు. తాము ఉచితంగా అందించే క్యానర్స్ పరీక్షలకు ప్రైవేట్ వైద్యకళాశాలలో కనిష్ఠం 20 వేలు ఖర్చు అవుతాయని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా



ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి సోకిన తర్వాత కంటే ముందుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. క్యాన్సర్ వచ్చే అవకాశాలను కూడా ముందుగానే తెలుసుకోవచ్చని తెలిపారు. తన ఆధ్వర్యంలో జరిగే క్యాన్సర్ నిర్ధారణ, కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో క్యాన్సర్‌కు సంబంధించి వందమంది ఉచితంగా వైద్య పరీక్షలు పొందగా 150 మంది కంటీ పరీక్షలు చేయించుకున్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న విద్యార్థులకు కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు.

ఎన్ఆర్ఐ కూకట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఫౌండేషన్ మరియు కూకట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యం, విద్యకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ



మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తిమ్మాపాలెం జడ్పీ పాఠశాల ఆవరణలో నూతనంగా ప్రారంభించిన జూనియర్ కళాశాలకు 30 సైకిళ్లతో సైకిల్ బ్యాంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## డిసెంబర్-25-2022

# పెనమలూరులో..



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ తరపున తానా మీడియా కో ఆర్డినేటర్ టాగూర్ మలినేని పెనమలూరులో నిర్వహించిన తానా చైతన్యస్రవంతి కార్యక్రమం విజయవంతమైంది. జడ్ పి హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు తానా నాయకులతోపాటు, ఏరియా ప్రముఖులు, జడ్‌పి హైస్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి చేయూత కార్యక్రమం కింద పేద విద్యార్థులకు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. రైతు కోసం కార్యక్రమం కింద పేద రైతులకు పవర్ స్ప్రేయర్లు, రైతు రక్షణ పరికరాలను అందజేశారు. ఆదరణ కార్యక్రమం కింద మహిళ్ళలకు కుట్టుమిషన్లను, వికలాంగులకు ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. క్యాన్సర్ పరీక్ష కేంద్రం ఏర్పాటుతోపాటు ఇఎన్‌టి, ఉచిత వైద్యశిబిరాన్ని కూడా ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు, పరీక్షలను చేశారు. జడ్‌పి హైస్కూల్‌కు కుట్టుమిషన్లను



అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, జడ్‌పి హైస్కూల్‌లో తరగతులను, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడంతోపాటు కార్పొరేట్ స్కూల్ కన్నా మిన్నగా ఈ హైస్కూల్ విద్యార్థులు పరిశుభ్రతకు పెద్ద పీట వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను కూడా ఇలాంటి హైస్కూల్‌లోనే చదువుకుని నేడు అమెరికాలో





ఉన్నతోద్యోగం చేస్తున్నానని, ఈ ప్రాంతానికి చెందిన టాగూర్ మలినేని కూడా ఇక్కడ నుంచి చదువుకుని అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నారని అంటూ, మీరు కూడా కష్టపడి చదివితే బాగా అభివృద్ధి చెందుతారని చెప్పారు. అలాగే ఈ హైస్కూల్‌కు, పెనమలూరుకు ఏవైనా కావాల్సి వస్తే తానా తరపున సహాయం చేస్తామని హామి ఇచ్చారు.

తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ మాట్లాడుతూ, ఫౌండేషన్ తరపున వివిధ చోట్ల వివిధ సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, ఎంతోమందికి సహాయాన్ని అందిస్తున్నామని అంటూ, ఈ జడ్‌పి హైస్కూల్‌కు కావాల్సిన బల్లలు ఇతర అవసరాలను తీర్చేందుకు తానా ఫౌండేషన్ కృషి చేస్తుందని హామి ఇచ్చారు. అంతకుముందు జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవానీ హైస్కూల్‌లో బల్లల కొరత, ఇతర అవసరాలను తెలియజేశారు. దీనిపై వెంకటరమణ స్పందిస్తూ తాము సహాయపడుతామని హామి ఇచ్చారు.

టాగూర్ మలినేని మాట్లాడుతూ, పెనమలూరు ప్రాంతం అభివృద్ధికి, జడ్‌పి హైస్కూల్‌కు కావాల్సిన సౌకర్యాల కల్పనకు తనవంతుగా కృషి చేయడంతోపాటు పెనమలూరు ఎన్నారై తరపున, తానా తరపున సహాయ సహకారాలను అందజేసినట్లు తెలిపారు. గ్రామస్థులకోసం, విద్యార్థులకోసం ఉచిత వైద్యశిబిరాలను, పేద విద్యార్థులు బాగా చదివేందుకు వీలుగా వారికి స్కాలర్‌షిప్‌లను, వికలాంగులకోసం ట్రైసైకిళ్ళను తానా తరపున చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ ప్రాంతం, జడ్ పి హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

తానా సెక్రటరీ సతీష్ వేమూరి, తానా చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పాంత్రాతోపాటు, నాగా పంచుమర్తి, శ్రీనివాస్ ఓరుగంటి, జోగేశ్వరరావు పెద్దిబోయిన, శ్రీనివాస నాదెళ్ళ, పవన్ దొడ్డపనేని, అనిల్ వీరపనేని తదితర తానా నాయకులతోపాటు గ్రామ సర్పంచ్ లింగాల భాస్కర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిసెంబర్-26-2022

# పెద్దఅవుటపల్లిలో..



తానా సర్వీసెస్ డే సందర్భంగా ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామంలో ఆర్‌సిఎం స్కూల్ నందు డిసెంబర్ 26న జరిగిన సేవా కార్యక్రమాలు, ఉచిత క్యాన్సర్ పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, చెవి ముక్కు గొంతు పరీక్షలను నిర్వహించారు. ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల ప్రజలు గన్నవరం, దావాజి గూడెం, అల్లపురం, మర్లపాలెం గ్రామాల నుండి కూడా ప్రజలు ఈ వైద్యశిబిరాలకు తరలివచ్చారు.

ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును తానా ఫౌండేషన్, గ్రేస్ ఫౌండేషన్ వారిచే టాప్ స్టార్ హాస్పిటల్స్ విజయవాడ ఆధ్వర్యంలో జరిగింది. తానా క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు. రైతుకోసం కార్యక్రమంలో రైతులకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు. తానా చేయూత ద్వారా 20 మంది అనాథ పిల్లలకు స్కాలర్‌షిప్‌లను ఇచ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి కోసం 1,00,000 డొనేషన్‌ను ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేస్తామని తెలియచేశారు. లావు ఫౌండేషన్ ద్వారా పెద్ద అవుటపల్లి గ్రామంలో మరెన్నో ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

తానా నాయకులు లావు అంజయ్య చౌదరి -తానా అధ్యక్షులు, వెంకట రమణ యార్లగడ్డ - తానా ఫౌండేషన్ చైర్మన్, సతీష్ వేమూరి - తానా తానా సెక్రటరి, సతీష్ వేమన-మాజీ తానా అధ్యక్షులు, రవి పొట్లూరి 2023 తానా మహాసభల కన్వీనర్, సునీల్ పాంత్ర తానా చైతన్య స్రవంతి





కో ఆర్డినేటర్, రాజా కసుకుర్తి తానా కమ్యూనిటి సర్వీసెస్, సురేష్ పుట్టగుంట – ఫౌండేషన్ ట్రస్టీ, శ్రీనివాస్ ఒరుగంటి – ఫౌండేషన్ ట్రస్టీ, శశాంక్ యార్లగడ్డ – స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, ఠాగోర్ మలినేని – మీడియా కో ఆర్డినేటర్, శ్రీనివాస్ కోకట్ల – ఈవెంట్స్ కో ఆర్డినేటర్, జోగేశ్వరరావు పెద్దిబోయిన, లక్ష్మీనారాయణ సూరపనేని, అనిల్ లింగమనేని, గన్నే రమణ, వంశీ కోట, రమేష్ యలమంచిలి, శ్రీనివాస్ నాదెండ్ల, అనిల్ యలమంచిలి, శ్రీనివాస్ తాతినేని, సుమంత్ పూసులూరు, ప్రజా ప్రతినిధులు లావు రత్తయ్య – విజ్ఞాన సంస్థల అధినేత, శ్రీకృష్ణ దేవరాయులు – నరసరావుపేట ఎంపీ, కంభంపాటి రామ మోహన రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రత్తిపాటి పుల్లరావు, మాజీ మంత్రి కూన రవికుమార్, ఆరుమల్లీ రాధాకృష్ణ, తణుకు, బచ్చుల అర్జునుడు, యలమంచిలి బాబు రాజేంద్ర ప్రసాద్, గన్ని కృష్ణ, కొమ్మారెడ్డి పట్టాభి, కేశినేని చిన్ని, సీనియర్ టిడిపి



నాయకులు రాము వెనిగళ్ల, సీనియర్ నాయకులు, కొనగల్ల బుల్లయ్య, రాష్ట్ర సెక్రటరీ, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, నీటి సంఘాల అధ్యక్షులు మూల్పూరి సాయి కళ్యాణి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## డిసెంబర్-27-2022

# గుంటూరులో..




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో ప్రవాహ భారతీయుడు, వ్యాపారవేత్త కోట వంశీ ఆర్థిక సహకారంతో గుంటూరులోని ఏసీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు నాలుగు వేల మంది పేదలకు ఈ వైద్యసేవలు అందాయి. ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ జీ రామకృష్ణ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. మానవసేవే మాధవ సేవని నిరూపించిన తానా, గ్రేస్ ఫౌండేషన్ నిర్వాహకులు, కోట వంశీకి ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో విద్య, వైద్యమనేది ప్రజల ప్రాథమిక హక్కని స్పష్టం చేశారు. ఎందరో పేదలు కార్పొరేట్ వైద్యానికి నోచుకోలేకపోతున్నారని, అలాంటి వారికి ఈ వైద్య శిబిరం ఒక వరమని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి నాలుగు వేల మంది పేదలు రావడం సంతోషంగా ఉందన్నారు. మాతృభూమి రుణం కొంతైనా తీర్చుకోవాలనే తలంపు రావడం, దీనిని ఆచరణలో చేసి చూపడం చాలా గొప్ప విషయమని చెప్పారు. టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ మాట్లాడుతూ.. వైద్యులు సేవాభావంతో వ్యవహరించడం చాలా ముదావహమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే షేక్ ముస్తఫా మాట్లాడుతూ ఎందరో పేదలకు ఆరోగ్యశ్రీ సంజీవనిలా పని చేస్తుందని తెలిపారు. అయితే అన్ని రకాల వైద్యసేవలను ఒకే చోటికి తీసుకొచ్చి ఉచిత వైద్యమందించడం ద్వారా కోట వంశీ చాలా గొప్ప కార్యం చేపట్టారని తెలిపారు. కోట వంశీ మాట్లాడుతూ తమ అనారోగ్యాన్ని జయించి పేదలు చిరునవ్వులతో వెళుతున్నప్పుడు పొందే ఆనందం వెలకట్టలేనిదని చెప్పారు. ఈ మెగా వైద్య శిబిరంలో 27 మంది స్పెషలిస్టు వైద్యులు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ నుంచి వచ్చి సేవలందించారని వెల్లడించారు. ఇతర వైద్య సిబ్బంది 150



మంది వరకు ఉన్నారని, మొత్తం రూ.42 లక్షల రూపాయలతో నాలుగు వేల మంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందించే భాగ్యం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. తానా ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినబాబు మాట్లాడుతూ ఇంతటి మహోన్నత కార్యక్రమం మా చేతుల మీదుగా జరగడం, దీనికి కోట వంశీ సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

కార్యక్రమంలో జీపీ ఇండస్ట్రీస్ చైర్మన్ గోరంట్ల పున్నయ్య చౌదరి, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, రావి గోపాలకృష్ణ, రవి పొట్లూరి, విధ్యాధర్ గారపాటి, వెంకట్ పొత్తూరు, వెంకట్ గన్నె, క్రాంతి ఆలపాటి, యర్రా నాగేశ్వరరావు, రమేష్ చంద్ర, ఘంటా పున్నయ్య చౌదరి, శ్రీధర్ నాగళ్ల, ఏసీ కాలేజీ ప్రిన్సిపాల్ కే మోజెస్, ట్రెజరర్ మోజెస్ ఆర్నాల్డ్ తదితరులు పాల్గొన్నారు. అతిథులను, తానా సభ్యులను వంశీ సత్కరించారు.

## డిసెంబర్-28-2022

# మదనపల్లిలో..







ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు లోకేష్ కొణిదల ఆధ్వర్యంలో తానా చైతన్యస్రవంతి సేవా కార్యక్రమాలు మదనపల్లి పట్టణంలోని శేష సాయి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. రెండురోజుల పాటు జరిగిన సేవా కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా వైభవంగా నిర్వహించారు.

ఈ రెండు రోజుల కార్యక్రమంలో తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, పూర్వాధ్యక్షులు వేమన సతీష్, కన్వెన్షన కన్వీనర్ రవి పొట్లూరి, చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పాంత్రాతోపాటు ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. మొదటి రోజు లోకేష్ నాయుడు దాతృత్వంతో "చేయూత" "ఆదరణ" కార్యక్రమాల ద్వారా పేద మహిళలకు 15 లక్షల విలువైన కుట్టు మిషన్లు, విద్యార్థినులకు సైకిళ్ళు అందజేశారు ఎంపిక చేసిన లబ్దిదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. రెండో రోజు గ్రేస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా తరపున ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియ చేశారు. లోకేష్ నాయుడు దాన గుణాన్ని కొనియాడారు.

మదనపల్లె, చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లోకేష్ నాయుడు ప్రసంగిస్తూ భవిష్యత్తులో కూడా తానా ఫౌండేషన్ ద్వారా మదనపల్లె పరిసర ప్రాంత ప్రజలకు అవసరమైన సాధికారత, సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళిక ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నిరంజన్ నాని, రాజేష్ రాటకొండ, పెరవలి నవీన్, వంశీ నరసింహ, మహేష్ రాటకొండ తమ సహకారం అందచేశారు.

## డిసెంబర్-29-2022

# చిత్తూరులో..






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా చిత్తూరులో డిసెంబర్ 29వ తేదీన జరిగిన తానా కళోత్సవం, సేవా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగింది. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన, మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి, చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పంత్ర, లోకేష్ కొణిదెల, జోగేశ్వరరావు పెద్దిబోయిన, మల్లికార్జున వేమన తదితర తానా నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, ఎమ్మెల్సీ బి.ఎన్. రాజసింహులు, ఆర్టీసి వైస్ చైర్మన్ ఎం.సి. విజయానంద్ రెడ్డి, పులివర్తి నాని, డిప్యూటీ జడ్పి చైర్మన్ ధనుంజయ రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ చంద్ర ప్రకాష్, గాలి భానుప్రకాశ్, కఠారి హేమలత తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా రెడ్‌క్రాస్ శాఖ సహకారంతో తానా చేయూత కార్యక్రమంలో భాగంగా మహిళలకు, విద్యార్థులకు, రైతులకు, దివ్యాంగులకు, ఆర్థికంగా, ఉపాధిపరంగా చేయూతనిచ్చారు. 100 మంది పేద ఉత్తమ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000/- చొప్పున స్కాలర్ షిప్ లను అందజేశారు. ఈ స్కాలర్ షిప్‌లను మోహన్ ఈదర స్పాన్సర్ చేశారు. అలాగే 8 మంది మహిళలకు ఉపాధి కల్పన కోసం టైలరింగ్ మిషన్‌లు పంపిణీ చేశారు. 15 మంది ఉత్తమ రైతులను సన్మానించడం.. వారికి అవసరమైన వ్యవసాయ రక్షణ పరికరాలను అందజేశారు. 18 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను ఇచ్చారు. 30 మంది పేద ఉత్తమ విద్యార్థులకు సైకిళ్ళను బహుకరించారు. ఈ వేడుకల్లో భాగంగా 10 మంది సంఘ సేవకులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా దాదాపు 60 మంది విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి దాదాపు 1000 మందికిపైగా ప్రేక్షకులు హాజరై తానా



నాయకులను అభినందించారు.

ఈ వేడుకల్లో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, తాము అమెరికాలో ఉన్నా జన్మభూమి అభివృద్ధికి, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కమ్యూనిటీకి సేవ చేయాలన్న తలంపుతోనే ఉంటామని చెప్పారు. తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. తానా చైతన్యస్రవంతి కో ఆర్డినేటర్ సునీల్ పంత్ర మాట్లాడుతూ, తానా, తానా ఫౌండేషన్ ద్వారా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో అన్నీ చోట్ల ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. చిత్తూరులో కూడా తమవంతుగా సేవలందించాలన్న తలంపుతో ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పలువురికి సహాయాన్ని అందించామని చెప్పారు. తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ, తానా ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అంటూ తామంతా అటు అమెరికాలోనూ, ఇటు తెలుగు రాష్ట్రాల్లోని కమ్యూనిటీకి ఎల్లప్పుడు సహాయపడుతుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖులకు సేవా పురస్కారాలను తానా అందజేసింది. బాలాజీ హేచరీస్ అధినేత వి.సుందరనాయుడు (నెక్ రమేష్ పురస్కారాన్ని స్వీకరించారు), స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే టీసీ రాజన్, కట్టమంచి బాలకృష్ణారెడ్డి, పార్థసారథినాయుడు, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ రమాదేవి, శ్యామల, జోసెఫ్‌ను సేవా పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమ విజయవంతానికి సునీల్ పంత్రతోపాటు మోహన్ ఈదర, హేమంత్ కూకట్ల, ఉప్పలపాటి రమేష్ బాబు, లంకపల్లి మహదేవ నాయుడు (చిత్తూరు జిల్లా ప్రవాస భారతీయుల సంఘం), సాధు దిలీప్ కృషి చేశారు.

## డిసెంబర్-29-2022

# బంగారుపాళ్యంలో...




బంగారుపాళ్యంలోని బీపీకెఎన్ కాంప్లెక్స్‌లో తెదేపా మండల అధ్యక్షుడు జయప్రకాష్ నాయుడు, తానా చైతన్య స్రవంతి మండల కోఆర్డినేటర్ భాష్యం వంశీచౌదరి, మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. 10 మంది ఉత్తమ రైతులను సత్కరించారు. 10 మంది పేద విద్యార్థులకు సైకిళ్ళు, 10 మంది మహిళలకు కుట్టుమిషన్లు, 10 మంది రైతులకు స్ప్రేయర్లు ఇచ్చారు. 80 మంది ఆదర్శ రైతులకు పరికరాలు అందించారు. చెవిటి, కంటి సమస్యలతో బాధ పడుతున్న 52 మందికి కంటి శస్త్రచికిత్సలు కడపలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో ఏటా రూ.85 కోట్లతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు రవి పొట్లూరి, సునీల్ పంత్ర, మోహన్ ఈదర, జోగేశ్వరరావు పెద్దిబోయిన ఎమ్మెల్సీ దొరబాబు టిడిపి జిల్లా అధ్యక్షుడు నాని మండల టిడిపి అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు మాజీ ఏఎంసీ చైర్మన జయచంద్ర నాయుడు మాజీ సర్పంచ్ సురేంద్ర నాయుడు మాజీ జెడ్పీటీసీ ఎల్వి సుభాష్ నాయుడు చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ క్లస్టర్ ఇంచార్జి ధరణి నాయుడు, చిత్తూరు సర్పంచుల సంఘం కార్యదర్శి మురళి, అనిల్ కుమార్ చీపురుపల్లి రవి ద్రాక్షాయని రమేష్ అధికార ప్రతినిధి మంజునాథ్ మాజీ ఎంపీటీసీలు గిరిబాబు సుజాత శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిసెంబర్-30-2022

# చిత్తూరు జిల్లా పెనుమూరులో చైతన్యస్రవంతి








**తా**నా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా డిసెంబర్ 30, 2022నాడు చిత్తూరు జిల్లా పెనుమూరులో వివిధ కార్యక్రమాలను తానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద తానా, గ్రేస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా అవగాహన కల్పించి ఉచితంగా పరీక్షలు చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పులివర్తి నాని, జడ్పీ మాజీ చైర్ పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్, తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్, తానా చైతన్య స్రవంతి సమన్వయకర్త సునీల్, మాజీ సర్పంచి కృష్ణ మూర్తి. లోకనాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.






# ఇసి కమిటీ కార్యక్రమాలు

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# తానా సమ్మర్ క్యాంప్ 2021

## 16.07.21 నుంచి ఆగస్టు వరకు












**తా**నా అధ్యక్షుడిగా అంజయ్య చౌదరి బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన మొదటి కార్యక్రమం సమ్మర్ క్యాంప్ 2021. కిడ్స్ చెస్ శిక్షణ శిబిరం జూలై 16వ తేదీన ప్రారంభమైంది. తరువాత వివిధ విభాగాల్లో చిన్నారులకు శిక్షణను ఇచ్చారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో దాదాపుగా 3,500 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఈ క్యాంపులో భాగంగా క్రియేటివ్ ఆర్ట్ క్యాంప్, చెస్ క్యాంప్, పైథాన్ ప్రోగ్రామ్, లిటిల్ చెఫ్ బ్యాకింగ్ క్యాంప్, వన్స్ అపాన్ ఎ టైమ్, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, టాలివుడ్ డ్యాన్స్ మస్తీ, మ్యాథ్ ఎన్రిచ్మెంట్ తో పాటు వివిధ అంశాలపై చిన్నారులకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరితోపాటు కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తితోపాటు సతీశ్ వేమూరి, అశోక్‌బాబు









కొల్లా శశాంక్ యార్లగడ్డ, రవి వడ్లమూడి, దిలీప్ ముసునూరి, సుమంత్ రామిసెట్టి, ప్రదీప్ గడ్డమ్, వంశి వాసిరెడ్డి, వెంకట మీసాల, సునీల్ కోగంటి, రత్న ప్రసాద్ గుమ్మడి, సౌమ్య సూరపనేని, రాజేశ్ యార్లగడ్డ, నాయుడమ్మ యలవర్తి, సుధీర్ నారెపలేపు, రేఖ ఉప్పులూరి, , రమణ అన్నె, అబ్దుల్ కలామ్ ఆకుల, ఠాగోర్ మల్లినేని, ఫణి కంతేటి, శైలజ చల్లపల్లి, శ్రీ కోనంకి, గోపి వాగ్వల, వెంకట్ సింగు, చంద్ర సిరిగిరి, రంజిత్ మామిడి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తానా తెలుగుతనం–తెలుగుధనం

**జూలై 25, 2021**








ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక అంతర్జాలంలో నిర్వహించిన తెలుగుతనం– తెలుగుధనం సాహిత్య కార్యక్రమం విజయవంత మైంది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తన ప్రారంభ ఉపన్యాసంలో తెలుగు భాష, సాహిత్య పరిరక్షణ కోసం, భావితరాలకు భద్రంగా అందించే కృషిలో తానా కట్టుబడి ఉందని, తన పదవీకాలంలో తానా ప్రపంచ సాహిత్య వేదికను మరింత ఎత్తుకు తీసుకు వెళ్ళడానికి తాను, తన కార్యవర్గం సిద్ధంగా ఉందని అన్నారు. తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ.. గత సంవత్సరం మే నెలలో సాహిత్యవేదిక ఆవిర్భావం నుంచి 15 నెలలుగా వివిధ సాహిత్యాంశాలపై కార్యక్రమాలు చేశామని చెప్పారు. తానా ఉత్తరాధ్యక్షులు నిరంజన్ శృంగవరపు కూడా సాహిత్యానికి తానా చేస్తున్న కృషిని తెలియజేశారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా ఆసక్తిదాయకమైనదని, పాల్గొంటున్న అతిధులందరూ వారి వారి రంగాలలో ఆరి తేరినవారని అందరికీ స్వాగతం పలికారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. విశిష్ట అతిధిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. కృతివెంటి శ్రీనివాసరావు గురించి వివరించారు. ముఖ్య అతిధిగా ప్రముఖ తెలుగు వేదకవి, సినీ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు డా. ఎర్రాప్రగడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 3 ఆన్ 3 బాస్కెట్ బాల్ టోర్నమెంట్




జూలై 30, 2021

తానా ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా 3 ఆన్ 3 బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను అప్పలాచియాన్ ప్రాంతంలో విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 40 మంది హైస్కూల్ పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. మొదటి స్థానం మరియు రెండవ స్థానంలో నిలిచిన జట్లకు తానా రాలీ స్పాన్సర్లచే ట్రోఫీలు మరియు నగదు పురస్కారాలు మరియు తానా షార్లెట్ లీడర్‌షిప్ ద్వారా మిగిలిన అన్ని జట్లకు కన్సోలేషన్ నగదు పురస్కారాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, పురుషోత్తమ చౌదరి గూడె, శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి, నాగమల్లేశ్వర పంచుమర్తి, శ్రీధర్ గోరంటి తదితరులు అభినందించారు. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడంలో చాలా కీలక పాత్ర పోషించిన రాజేష్ యార్లగడ్డ మరియు సంహిత కాకర్లకి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.



# తానా పాఠశాల తొలి వార్షికోత్సవం

తానా ఆధ్వర్యంలో అమెరికాలోని తెలుగు చిన్నారులకు తెలుగు భాషను నేర్పించే 'పాఠశాల' మొదటి వార్షికోత్సవం అంతర్జాలంలో జూలై 17న ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు, తానా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తెలుగు భాషపై అభిమానంతో స్వచ్ఛందంగా పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల చైర్మన్ నాగరాజు నలజుల మాట్లాడుతూ ప్రవాస బాలలకు తెలుగు నేర్పించాలనే దృఢసంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రసాద్ మంగిన పాఠశాలకు "బాటా" సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా ఏర్పాటు చేసిన పాఠశాల సమ్మర్ క్యాంపుకు పెద్దసంఖ్యలో ప్రవాస చిన్నారులు హాజరయ్యారు. తానా కార్యవర్గ సభ్యులు సతీష్ వేమూరి, మురళి తాళ్లూరి, రాజా కసుకుర్తి, ఉమ కటికి, లోకేష్ నాయుడు, హితేష్ వడ్లమూడి, పురుషోత్తం, శ్రీకాంత్ పోలవరపు, శ్రీనివాస్, సతీష్ కొమ్మన, సునీల్ కోగంటి, హనుమంతరావు, ప్రదీప్ గడ్డం, వంశీ వాసిరెడ్డి, దిలీప్ ముసునూరు, శ్రీనివాస్ గోగినేని, సాయి బొల్లినేని, రామ్ తోట, రవిచంద్ర, రత్నప్రసాద్ గుమ్మడి మొదలైన వారు హాజరయ్యారు. పాఠశాల బృందం సభ్యులు కృష్ణ నందమూరి, ఫణి కంతేటి, సాయి జరుగుల, విక్రాంత్, శివనాగరాజు, అనిల్ పోటు, భాను మావులూరి, శ్రీనివాస్ కూకట్ల, వెంకట సింగు, లక్ష్మి అద్దంకి, శ్రీధర్, కృష్ణమోహన్, సునీల్ దేవరపల్లి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# తానా బాలసాహిత్య రచనలు – ఫలితాలు


**1-8-2021**

పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టతని పెంపొందించే ఉద్దేశంతో పిల్లల కోసం రాసే రచయితలను ప్రోత్సహించటం కోసం తానా– మంచి పుస్తకం 10 ఏళ్లు: పైబడిన పిల్లలకు నవలలను ఆహ్వానించింది. మా ఆహ్వానానికి మొత్తం 21 రచనలు వచ్చాయి. షార్ట్ లిస్ట్ చేసిన నవలల నుంచి ఎంపిక చెయ్యటానికి దారి వెంకటరమణ, బండ్ల మాధవరావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఎంపికైన పుస్తకాల వివరాలు

మాయాలోకం (రచయిత: పి.చంద్రశేఖర ఆజాద్), అతీతం (రచయిత– కిరణ్ జమ్మలమడక), క్లిక్ విన్ (రచయిత – శాఖమూరి శ్రీనివాస్), రక్ష (రచయిత – వి.ఆర్. శర్మ), అంగారక గ్రహం మీద విజయం(రచయిత – సలీం).

# పెనమలూరు తానా మెగా ఐ క్యాంపు







**కృ**ష్ణా జిల్లా పెనమలూరు గ్రామంలో తానా, రోటరీ హాస్పిటల్ విజయవాడ వారు సంయుక్తముగా డిసెంబర్ 19,2021 తేదీన తానా మెగా ఐ క్యాంపు నిర్వహించడం జరిగినది. సుమారు నాలుగువందల పైగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కళ్ళ జోళ్ళు అందించారు. ఈ మెగా ఐ క్యాంపు కార్యక్రమాన్ని తానా మీడియా కోఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని స్పాన్సర్ చెయ్యడం జరిగినది. తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి పెనమలూరు గ్రామ సర్పంచ్ లింగాల భాస్కర్ గారు, సుధీర్ పాలడుగు, కంచర్ల సుధీర్, మోర్ల నరేంద్ర బాబు, మరీదు వరప్రసాద్, కిలారు ప్రవీణ్, తదితరులు సహకరించారు. తానా అధ్యక్షులు లావు అంజయ చౌదరి గారు తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ ఆధ్వర్యంలో చెస్తున్న సేవలను గ్రామస్తులు కొనియాడారు.

## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ...

**ఉ**త్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మెన్ వెంకట రమణ యార్లగడ్డ, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని ఆద్వర్యలో "ల్యాప్‌టాప్" వితరణ కార్యక్రమం గ్రామీణ ప్రతిభ గల విద్యార్థిని, విద్యార్దుల లక్ష్యంగా చేపట్టటం జరిగింది. మొదటవిడతలో 25 ల్యాప్ టాప్స్ గుంటూరులో, రెండవ విడతలో 7 ల్యాప్‌టాప్స్ ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, దుద్దుకూరు గ్రామంలో సుబ్బరామయ్య రాయని దాత సహకారంతో గ్రామీణ ప్రతిభగల నిరుపేద విద్యార్థిని, విద్యార్దులకు వీరభద్రరావు నల్లూరి, తిరుపతి రాయుడు రాయనిగారి చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది.



# తానా 2021 ఇండిపెండెన్స్ డే వేడుకలు




**భా**రత 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తానా ఆధ్వర్యంలో న్యూయార్క్ టీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాసౌ కౌంటీ ఎగ్జిక్యూటివ్ లారా కర్రన్ ముఖ్య అతిధిగా పాల్గొని జెండావందనం చేసి మాట్లాడారు. స్థానిక రాజకీయవేత్త మరియు వ్యాపారవేత్త రాగిణి శ్రీవాత్సవ ఈ సందర్భంగా తానా న్యూయార్క్ టీంని అభినందించారు. మహిళల కొసం ప్రత్యేకంగా త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, రింగ్ లాంటి క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచినవారికి జ్ఞాపికలు అందజేశారు. భారతీయ మరియు అమెరికా జాతీయగీతాలను శృతి ఆలపించారు. తానా న్యూయార్క్ ప్రాంతీయ కార్యదర్శి దిలీప్ ముసునూరు మాట్లాడుతూ తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మరియు ఉపాధ్యక్షులు నిరంజన్ శృంగవరపు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు విద్యార్థుల కోసం 'తానా స్టెమ్ మిషన్'




ఆగస్టు 23,2021

**తా**నా- స్టెమ్ ఫ్లైట్స్ సహకారంతో అమెరికాలో 11 - 18 సంవత్సరము గల తెలుగు పిల్లల కోసం 'తానా స్టెమ్ మిషన్' అనే ప్రోగ్రామ్‌ను ఆగస్టు 23వ తేదీన నిర్వహించారు. ఇది సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం వంటి సబ్జెక్ట్‌లలో బాగా శిక్షణ పొందడం కోసం ఏర్పాటు చేశారు. స్టెమ్‌కెరీర్‌లను కొనసాగించడానికి తెలుగు యువతలో స్ఫూర్తిని నింపేందుకు దీనిని నిర్వహించారు. భవిష్యత్తు తరాల కోసం గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తానా సభ్యులకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ధన్యవాదులు తెలియజేశారు.

# తానా తెలుగు భాషా దినోత్సవం







ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సాహితీ విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి (ఆగష్టు 29)ని పురస్కరించుకుని 'తెలుగు భాషా దినోత్సవ' వేడుకలను ఆగస్టు 28, 29వ తేదీల్లో అంతర్జాతీయ స్థాయిలో వర్చువల్ విధానంలో ఘనంగా నిర్వహించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తన స్వాగతోపన్యాసంలో వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి కృషిని, ఆయనకు ఆ ఉద్యమంలో సహకరించిన అనేకమంది సాహితీ వేత్తలకు ఘన నివాళులర్పించి సభను ప్రారంభించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర అతిథులకు, వక్తలకు ఆహ్వానం పలికారు. ముఖ్య అతిథిగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహిళా, శిశు అభివృద్ధి మరియు సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగా ఉన్న తెలుగు సంతతికి చెందిన డా.శశి (పిల్లలమర్రి) పంజా, ప్రముఖ నటులు, రచయిత తనికెళ్ళ భరణి, డా. బొప్పూడి నాగ రమేష్, ఐపీఎస్, పద్మశ్రీ డాక్టర్ కరణం మల్లేశ్వరి తానా ప్రపంచ సాహిత్య వేదిక కోసం తెలుగు వైభవం, సాహితీవేత్తలపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి విడుదల చేశారు.

# డల్లాస్‌లో తానా బ్యాక్‌ప్యాక్




## ఆగస్ట్ 7, 2021

డల్లాస్‌లో తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని హర్స్ట్-యూలెస్-బెడ్‌ఫోర్డ్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్, బెడ్‌ఫోర్డ్, టిఎక్స్‌లో ఆగస్ట్ 7, 2021న నిర్వహించారు. తానా డిఎఫ్‌డబ్ల్యు టీమ్ ద్వారా హెచ్‌ఇబి స్కూల్ జిల్లాలోని నిరుపేద పిల్లలకు 100 కంటే ఎక్కువ బ్యాక్‌ప్యాక్‌లు పంపిణీ చేశారు. దివంగత డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ (తానా మాజీ అధ్యక్షుడు) జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేశారు. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మురళీ వెన్నం, లోకేష్ నాయుడు, ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, తానా మాజీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర గారు, పాస్ట్ ఫౌండేషన్ ట్రస్టీ వీరపనేని, పాస్ట్ ఫౌండేషన్ ట్రస్టీ వీరపనేని, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మురళీ వెన్నం సహకారంతో ఈ కార్యక్రమానికి తానా రీజనల్ కోఆర్డినేటర్ సతీష్ కొమ్మన సహకరించారు. రీజనల్ కోఆర్డినేటర్ సాంబయ్య దొడ్డా, కమిటీ సభ్యులు లెనిన్ తాళ్లూరి, రాజా నల్లూరి, డిఎఫ్‌డబ్ల్యు తానా నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 14, 2021 డిఎఫ్‌డబ్ల్యులో...




ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫోర్ట్ వర్త్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్, ఫోర్ట్ వర్త్, టిఎక్స్‌లో బ్యాక్‌ప్యాక్ విరాళం కార్యక్రమాన్ని శనివారం ఆగస్టు 14, 2021న నిర్వహించారు. తానా డిఎఫ్‌డబ్ల్యు బృందం, ఫోర్ట్ వర్త్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్‌లోని నిరుపేద పిల్లలకు 400 కంటే ఎక్కువ బ్యాక్‌ప్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దివంగత డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ (తానా మాజీ అధ్యక్షుడు) జ్ఞాపకార్థం నిర్వహించారు. తానా డిఎఫ్‌డబ్ల్యూ బృందం ద్వారా ఇప్పటివరకు డల్లాస్ ఏరియా పాఠశాలలకు 500కు పైగా బ్యాక్‌ప్యాక్‌లను పంపిణీ చేసింది. డీఎఫ్‌డబ్ల్యూ ఏరియా తానా ప్రాంతీయ సమన్వయకర్త సతీష్ కొమ్మన, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మురళీ వెన్నం, కౌన్సిలర్ పెద్ద లోకేష్ నాయుడు, కమిటీ సభ్యుడు లెనిన్ తాళ్లూరి డీఎఫ్‌డబ్ల్యూ తానా టీం సహకారంతో ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫోర్ట్ వర్త్ మేయర్ మాటీ పార్కర్ తానా చేస్తున్న ఈ సేవను అభినందించారు.

# అట్లాంటాలో హైకింగ్




## సెప్టెంబర్ 26, 2021




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో గ్రేటర్ అట్లాంటాలోని కమ్మింగ్ చార్లెస్టన్ పార్క్ లేనియర్ లేక్ ఒడ్డున ఉన్న రోలింగ్ అడవుల్లో జరిగిన హైకింగ్ కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది. రాజేష్ జంపాల, మురళీ బొడ్డు, అనిల్ యలమంచిలి, వినయ్ మద్దినేని (తానా ఫౌండేషన్ ట్రస్టీ), భరత్ మద్దినేని (జాయింట్ ట్రెజరర్), యువ వలంటీర్లు తనీష్ జంపాల, మోనిష్ జంపాల, రుషిల్ నర్రా, మోహినీష్ మద్దినేని పాదయాత్ర మార్గాన్ని ఎంపిక చేశారు. వెంకట్ మీసాల ఈ కార్యక్రమాన్ని చక్కగా కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో 6 సంవత్సరాల వయస్సువారి నుంచి 65 సంవత్సరాల వయస్సు ఉన్నవారు కూడా పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస లావు, జాయింట్ ట్రెజరర్ భరత్ మద్దినేని, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ హితేష్ వడ్లమూడి, ఫౌండేషన్ ట్రస్టీస్ వినయ్ మద్దినేని, కిరణ్ గోగినేని తదితరులు ఈ కార్యక్రమం విజయవంతానికి తమవంతు సహకారాన్ని అందించారు.

# న్యూజెర్సిలో తానా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం

అమెరికన్ కమ్యూనిటీకి సేవ చేసే ఉద్దేశ్యంతో తానా నిర్వహిస్తున్న బ్యాక్‌ప్యాక్ కార్యక్రమంలో భాగంగా న్యూజెర్సీలో తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యూజెర్సి రీజియన్‌లోని తానా నాయకులు న్యూబ్రన్స్‌విక్ స్కూల్ డిస్ట్రిక్ట్‌లో దాదాపు 100కుపైగా స్కూల్ బ్యాగ్‌లను, సామాగ్రిని పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. న్యూజెర్సి బోర్డ్ ఆఫ్ పబ్లిక్ యుటిలిటీస్ కమిషనర్ ఉపేంద్ర చివుకుల, న్యూబ్రన్స్‌విక్ పబ్లిక్‌స్కూల్స్ సూపరింటెండెంట్ డా. ఔబ్రే జాన్సన్ తానా చేస్తున్న సహాయానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, రామకృష్ణ వాసిరెడ్డి, తులసీరాం కొడాలి, శ్రీచౌదరితోపాటు వలంటీర్లు అక్షర వాసిరెడ్డి, అనింధ్య కసుకుర్తి ఈ కార్యక్రమంలో




పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షుడు జయ్ తాళ్లూరి, బోర్డ్ ట్రెజరర్ లక్ష్మీ దేవినేని, ఫౌండేషన్ ట్రస్టీ విద్యాగారపాటి తదితరుల సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు న్యూజెర్సి తానా రీజినల్ రిప్రజెంటేటివ్ వంశీ వాసిరెడ్డి తెలిపారు.

## మిడ్ అట్లాంటిక్‌లో..






తానా నిర్వహిస్తున్న బ్యాక్‌ప్యాక్ కార్యక్రమంలో భాగంగా తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డౌనింగ్ టౌన్‌లో ఉన్న లార్డ్స్‌పాంట్రీకి బ్యాక్ ప్యాక్ కార్యక్రమం కింద స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. లార్డ్స్‌పాంట్రీ నిర్వాహకులు తానాకు, తానా ఫిలడెల్ఫియా యువ వలంటీర్లకు అభినందనలు తెలియజేశారు. అపర్న వాగ్వాల, రవి పొట్లూరి, గోపి వాగ్వాలకు మిడ్ అట్లాంటిక్ తానా రీజినల్ కో ఆర్డినేటర్ సునీల్ కోగంటి ధన్యవాదాలు తెలిపారు.




# న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో తానా బంగారు బతుకమ్మ – 2021



**న్యూ**యార్క్ టైమ్స్ స్క్వేర్‌లో నిర్వహించిన తానా బంగారు బతుకమ్మ వేడుక అట్టహాసంగా జరిగింది. న్యూయార్క్, న్యూజెర్సీ, కనెక్టికట్, వర్జీనియా, మేరీలాండ్ తదితర ప్రాంతాల నుండి తానా సభ్యులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో 500 మందికిపైగా తెలుగు కుటుంబాలవారు బతుకమ్మలతో తరలివచ్చి ఆడి పాడి సందడి చేశారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షుడు జయ్ తాళ్ళూరి, ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ శృంగవరపు, కల్చరల్ సర్వీస్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ రాజా










కసుకుర్తి, కార్యదర్శి సతీష్ వేమూరి, బోర్డ్ డైరెక్టర్ లక్ష్మీ దేవినేని, ఫౌండేషన్ ట్రస్టీ విశ్వనాథ్ నాయునిపాటి, సుమంత్ రామ్ సెట్టి, విద్యాగారపాటి, న్యూజెర్సీ రీజినల్ రిప్రజెంటేటివ్ వంశీ వాసిరెడ్డి, జనార్ధన్ నిమ్మలపూడి, ఉమ కటికి, దిలీప్ ముసునూరి, ప్రదీప్ గడ్డం, నాగ పంచుమర్తి, సాయి బొల్లినేని, శ్రీనివాస్ కూకట్ల, రామ్ చౌదరి ఉప్పుటూరి, రమణ మన్నెం హాజరయ్యారు.



# తానా పుస్తక మహోద్యమం




ప్రజల్లో పఠనాసక్తి నానాటికీ తగ్గిపోతున్న ప్రస్తుత స్థితుల్లో ప్రజలకు మళ్లీ పుస్తకాలపై ఆసక్తి రగిల్చేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం మరో కొత్త కార్యక్రమానికి నడుం బిగించింది. 'పుస్తక మహోద్యమం' పేరిట పఠనాసక్తి పెంపొందించేందుకు తానా ప్రపంచ సాహిత్య వేదిక ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దసరా నుంచి సంక్రాంతి వరకూ నిరాఘాటంగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు.. తమకు నచ్చిన పుస్తకాలను బంధువులకు, స్నేహితులకు బహుమతిగా ఇవ్వాలి. ఈ సందర్భంగా దిగిన ఫోటోతో పాటు పుస్తకాన్ని బహూకరించిన వ్యక్తి పేరు, పుస్తకం పేరు, రచయిత పేరు, పుస్తక గ్రహీత పేరు తదితర వివరాలను తానా ప్రపంచ సాహిత్య వేదిక వెబ్‌సైట్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ఫోటోలను తానా.. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసి ప్రజల్లో పుస్తకాల పట్ల ఆసక్తి పెరిగేందుకు కృషి చేస్తుంది. అంతేకాకుండా.. ఈ మహోద్యమంలో పాల్గొన్న వారికి తానా 'పుస్తక నేస్తం' అనే ప్రశంసాపత్రాన్ని జ్ఞాపికగా అందిస్తోంది.

# అస్టిన్‌లో తానా పాఠశాల కార్యక్రమం



**ఉ**త్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో అస్టిన్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాలలో తెలుగు భాషను నేర్చుకుంటున్న రెండవ విద్యా సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమం తానా జాయింట్ సెక్రటరీ మురళీ తాళ్లూరి అధ్యక్షతన జరిగింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి వీడియో కాల్ ద్వారా చిన్నారులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల చైర్మన్ నాగరాజు నలజుల డల్లాస్ నుండి ఆస్టిన్‌కి విచ్చేసి చిన్నారులను, ఉపాధ్యాయులను, మురళీ తాళ్లూరి, రజని మారం, రాము మారంను అభినందించారు.



ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ఇరువంటి, రాము శ్యాము భమిడిపాటి, అనుపమ చెరుకూరి, వర్ధిక కంతన, స్రవంతి శ్రీపాద, కీర్తి సుస్మిత బుద్ధ, సీతా మహాలక్ష్మీ నభానుపూడి, రజని మారం మరియు రాము మారం మొదలైన ముఖ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# క్లీవ్‌లాండ్‌లో క్రికెట్ పోటీలు






ఒహాయో రాష్ట్ర క్లీవ్‌ల్యాండ్ నగరంలో తానా ఆధ్వర్యంలో మొదటి క్రికెట్ పోటీలను గత ఆదివారం నిర్వహించారు. 12 పురుష, రెండు మహిళ, రెండు చిన్నారుల జట్లు పాల్గొన్న ఈ పోటీలు ఆద్యంతం ఉల్లాసంగా సాగాయి. గెలుపొందిన మహిళల జట్టు బహుమతి నగదును ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుతో పంచుకున్నారు. క్రాంతి, సలీం, సిద్దు, చావా వేణు, సామినేని రవి, కొల్లా అశోక్, శరత్, నవీన్, వడ్లమూడి రవిచంద్ర తదితరులు ఈ పోటీల నిర్వహణకు సహకరించారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, క్రీడల సమన్వయకర్త యార్లగడ్డ శశాంక్ నిర్వాహకులను అభినందించారు.

# తానా శాట్ శిక్షణ






ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఎంతో ప్రతిష్టాత్మకంగా, విన్నూత్నంగా భావితర విద్యార్థిని విద్యార్థులకి ఉపయోగపడే SAT(Scholastic Assessment Test) శిక్షణా తరగతులను దిగ్విజయంగా పూర్తి చేసింది. హాసిత్ గారపాటి పీర్ ట్యూటర్‌గా వ్యవహరించిన ఈ శిక్షణ కార్యక్రమం 5 వారాలపాటు కొనసాగింది. సుమారు 400 పైగా విద్యార్థులు ప్రతి సెషన్‌లో పాల్గొని విజయవంతం చేశారు.

అలాగే ట్రైనర్ హాసిత్ గారపాటి చెప్పిన విధానం, విషయ పరిజ్ఞానం పరీక్షలకి ఎంతో ఉపయో గపడుందని విద్యార్థులు పేర్కొన్నారు. కీ నోట్ స్పీకర్స్‌గా హిమ తమ్మినీడి, డా.అభినవ్ తూమాటి, తేజస్వి పాతూరు, శృతి నండూరు, చరిష్మా భీమనేని, నేహా అనుమోలు, భైరవి సుందరం, అలేఖ్య భీంరెడ్డి, ప్రియాంక భీంరెడ్డి, నవ్య వోలేటి పాల్గొని తమ అనుభవాలు పంచుకోవడం చాలా అభినందనీయం అని వీళ్లందరినీ సమన్వయ పరిచిన తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటికి తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.

తానా కాపిటల్ రీజినల్ కోఆర్డినేటర్, ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన ఉయ్యూరు శ్రీనివాస్ మాట్లాడుతూ భావితర విద్యార్థులకి ఉపయోగపడే కార్యక్రమం చెయ్యటం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరికి, తానా లీడర్షిప్‌కి తానా కాపిటల్ రీజియన్ సభ్యుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ హాసిత్ గారపాటికి ప్రెసిడెన్షియల్ వాలంటీర్ హవర్స్ (గంటలు) ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎటువంటి విఘాతాలు కలగకుండా నడిపించిన తానా టీం సభ్యులు ఉయ్యూరు శ్రీనివాస్, విద్యాధర్ గారపాటి, సతీష్ మేకా, ఠాగూర్ మల్లినేనిని అంజయ్య చౌదరి లావు, తానా లీడర్షిప్ తరుపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

# అట్లాంటాలో తానా పుస్తక మహోద్యమం ప్రారంభం



తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన “పుస్తక మహోద్యమాన్ని” తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నగరంలో పలువురు స్నేహితులకు వివిధ పుస్తకాలను బహుమతులుగా అందజేసి లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాలను కొని మిత్రులకు, బంధువులకు, పిల్లలకు బహుమతులుగా అందించే అక్షరాల పండుగ అని, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర, వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ఈ బృహత్ యజ్ఞంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తానా కళాశాల సంసిద్ధత వెబినార్



తానా, గ్రోమీ సహకారంతో మిడిల్ మరియు హైస్కూల్ పిల్లల కోసం కళాశాల సంసిద్ధతపై నిర్వహించిన వెబినార్ విజయవంతమైంది. అత్యంత సమాచారం అందించే ఈ వెబినార్ సెషన్ కోసం దాదాపు 250 మందికిపైగా హాజరయ్యారు. తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, అందరికీ అవసరమైన కళాశాల సంసిద్ధత తయారీపై తానా సభ్యులకు అవగాహన కల్పించడంలో గొప్ప సేవ చేసినందుకు గ్రోమీ బృందాన్ని (ఉప్పాజీ, కెల్లీ, బ్లెయిర్) అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాజా కసుకుర్తి, రామ్ తోట, నాగ పంచుమర్తి, శ్రీనివాస్ ఓరుగంటిలకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి ఈవెంట్ ప్లానింగ్–ఆర్గనైజింగ్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు: నాగ పంచుమర్తి (రీజనల్ కోఆర్డినేటర్, అప్పలా చియన్), రామ్ తోట (రీజినల్ కోఆర్డినేటర్, ఉత్తర కాలిఫోర్ని యా) శ్రీనివాస్ ఓరుగంటి (ఫౌండేషన్ ట్రస్టీ), ఈవెంట్ స్పీకర్‌లను పరిచయం చేశారు (ఉప్పాజీ కొత్తపల్లి, కెల్లీ బ్రిట్, బ్లెయిర్ బెట్స్). వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ‘కాలేజ్ రెడీనెస్ ప్రిపరేషన్’పై గ్రోమీ బృందం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చింది.

# అనంతపురంలో చేయూత కార్యక్రమం





అనంతపురానికి చెందిన ఏడుగురు విద్యార్థులకు తానా మాజీ కార్యదర్శి, ఎన్నారై ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి రవి సహకారంతో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మోహిద్దున్ కార్యాలయంలో డెబ్బై వేల రూపాయలు పారితోషికాలు అందజేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న చేయూత కార్యక్రమంలో భాగంగా ప్రజ్వలేశ్వర్, మసూద్ వలీ, పర్వీన్, రోషిని, ఈప్సిత, సాయి దీపక్, హర్షిత లకు పారితోషికాలు అందించినట్లు పొట్లూరి రవి తెలిపారు. ప్రతిభ గల విద్యార్థినీ, విద్యార్థుల లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందని తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి తెలిపారు గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో…

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో నలుగురు నర్సింగ్ చదువుతున్న విద్యార్థినులకు, ఇద్దరు స్కూలు విద్యార్థులకు తానా మాజీ కార్యదర్శి, ఎన్నారై ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి రవి మరియు హెల్ప్ 2 సి సంస్థ సహకారంతో నిర్మల హృదయసేవా సంస్థలో లక్ష రూపాయల పారితోషికాలు అందజేశారు. కరోనా వైరస్ తీవ్రత వలన తల్లితండ్రులు ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్న మాచర్లకు చెందిన విద్యార్థులు లోకాదిత్య, నిఖిల్‌లకు పదివేల చొప్పున పారితోషికం అందించారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ 46వ వార్డు కార్పొరేటర్ బాలాజీ ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమంలో నిర్మల హృదయ సేవా సంస్థ విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోటు పుస్తకా లు పంపిణీ చేసారు. అలాగే కర్నూలుకు చెందిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న తెలుగు సాయి సోమితకు తానా మాజీ కార్యదర్శి, ఎన్నారై ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి రవి సహకారంతో ఇరవై వేల రూపాయల పారితోషికం అందించారు.

# శ్రీనాథ మహాకవిపై తానా సదస్సు

## అక్టోబర్ 31, 2021

అక్టోబర్ 31న తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో 20వ "నెల నెలా తెలుగు వెలుగు" సాహిత్య కార్యక్రమం అద్భుతంగా జరిగింది. విదేశాలలో సామాజిక సేవా రంగంలో తెలుగు కేతనాన్ని రెపరెపలాడిస్తున్న తెలుగు సంతతికి చెందిన ఇద్దరు ప్రముఖ రాజకీయనాయకులు, న్యూజెర్సీ రాష్ట్ర పూర్వ శాసన సభ్యులు, న్యూజెర్సీ రాష్ట్ర యుటిలిటీస్ బోర్డు కమిషనర్ ఉపేంద్ర చివుకుల, కెనడా దేశంలోని ఆల్బర్టా రాష్ట్ర మౌలిక వసతుల శాఖా మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రసాద్ పండాలను తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర ప్రత్యేక అతిధులుగా సభకు పరిచయం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పర దేశంలో ఉంటూ, జన జీవన స్రవంతిలో మమేకమవుతూ కూడా తెలుగు భాష మీద పట్టు కోల్పోకుండా తెలుగులో అద్భుతంగా ప్రసంగించిన వీరివురు తెలుగు భాషా పరిరక్షణకు అందరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఎంతో విలువైన వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య సంపదను భావితరానికి భద్రంగా అందించే కృషిలో తానా ఎల్లప్పుడూ ముందుంటుందని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ప్రాచీన సాహిత్యంపై సదస్సు నిర్వహించడం ముదావహం అన్నారు. డాక్టర్ మేడసాని మోహన్ శ్రీనాథ మహాకవి సార్వభౌమ కవితా వైభవంపై ప్రసంగించారు.

# తానా 'కావ్య దీపావళి'

## నవంబర్ 5, 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సంస్థ ఆధ్వర్యంలో "కావ్య దీపావళి" వేడుకలు ఘనంగా జరిగాయి. నవంబర్ 5వ తేదీ శుక్రవారం అంతర్జాలంలో నిర్వహించిన ప్రత్యేక "కావ్య దీపావళి" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గరికపాటి నరసింహారావు ప్రసంగిస్తూ మన ప్రాచీన కావ్యాలలో, సంప్రదాయంలో గురువుకి, తల్లికి, స్రీలకు ప్రత్యేక గౌరవం ఉందనీ వారికి తగిన ప్రాదాన్యతనిచ్చి గౌరవించడం నేర్చుకోవాలని అన్నారు. ఈ దీపావళి కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ప్రారంభోపన్యాసం చేస్తూ తానా చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను సభికులకు సోదాహరణంగా వివరించారు. దీపావళి కార్యక్రమానికి



రూపకల్పన చేసిన తానా కల్చరల్ కో ఆర్డినేటర్, శిరీష తునుగుంట్ల, కమ్యునిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్, రాజా కసుకుర్తిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి తానా పూర్వ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, భరత్ మద్దినేని జాయింట్ ట్రెజరర్, బిల్హాన్ ఆలపాటి సహాయ సహకారాలు అందించారు.

# టెలి ఆరోగ్య కేంద్రం




తెలుగు ప్రజలకి సేవలో ఎప్పుడూ ముందుండే తానా మరో వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ గ్లోబల్ డాక్టర్స్ వారి సహాయ సహకారాలతో టెలి ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రపంచంలో ఉండే అందరి తెలుగు వాళ్ళకి అందుబాటులో వుండే విధంగా వివిధ ఆరోగ్య సమస్యలకి సంబంధించిన సలహాలు సూచనలకు అమెరికా, యూకే మరియు ఇండియాలో పేరుగాంచిన ప్రముఖ వైద్యులతో ఒక ప్లాటు ఫారంని ఏర్పాటు చేశారు. ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి పదకొండు గంటల వరకు (తూర్పు ప్రామాణిక సమయం) జూమ్ కాల్‌లో వైద్యులు అందుబాటులో ఉంటారని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తెలిపారు. ఫామిలీ మెడిసిన్, ఇంటర్నల్ మెడిసిన్, కార్డియాలజీ ఆర్థోపెడిక్స్, పెడియాట్రిక్స్, సైకాలజీ, క్రిటికల్ కేర్, నెర్వ్ క్రిటికల్, స్లీప్ మెడిసిన్ కి సంబంధించిన ప్రముఖ వైద్యులు అందుబాటులో ఉంటారని వివరించారు.

# పెన్సిలోనియాలో కాన్సులార్ సర్వీస్ క్యాంపు

పెన్సిల్వేనియాలోని లీహై వ్యాలీ ప్రాంతంలో ఇండియన్ కాన్సులెట్ అధికారులే అందరికీ అనువుగా ఉండేలా ఒక సర్వీస్ క్యాంపు నిర్వహించారు. న్యూయార్క్ ఇండియన్ కాన్సులేట్, తానా తదితర సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 13న జరిగిన ఈ క్యాంపులో సుమారు 200 కుటుంబాలు పాస్పోర్ట్, వీసా, ఓసిఐ వంటి సేవలను వినియోగించుకున్నారు. తానా నుంచి మోహన్ మల్ల, రఘు ఎద్దులపల్లి, సునీల్ కోగంటి అలాగే ఇండియన్ కాన్సులెట్ నుంచి జయ్ రహత్గి, నీరజ్ శర్మ ఈ కాన్సులార్ సర్వీస్ క్యాంపులో కీలక పాత్ర పోషించారు. ఈ కోవిడ్ మహమ్మారి సమయంలో కాన్సులేట్ లేదా వీయఫ్ఎస్ గ్లోబల్ ఆఫీస్‌కి వెళ్లే పనిలేకుండా సులభంగా ప్రాసెస్ పూర్తి చేసుకునే వెసులుబాటును కల్పించిన తానా మరియు ఇండియన్ కాన్సులెట్ అధికారులను అందరూ అభినందించారు.

# డల్లాస్‌లో తానా అన్నదాత సుఖీభవ



## నవంబర్ 23, 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) డల్లాస్ చాప్టర్ ఆధ్వర్యంలో 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్' మరియు 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' వారికి పేదల సహాయార్థం నవంబర్ 23న ఫుడ్ డ్రైవ్ నిర్వహించారు. కోవిడ్ మహమ్మారితో ఎందరో ఉపాధి కొల్పోయి మనుగడ ఎలా సాగించాలో అని సతమతం అవుతున్న పరిస్థితుల్లో "అన్నదాత సుఖీభవ, మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన మరియు తానా బృందం సారథ్యంలో అమెరికా దేశంలో నివసిస్తున్న పేదవారికి తిరిగి మనవంతు సహాయసహకారాలు అందించాలనే సదుద్దేశంతో 3000 మందికి పైగా ఒక్కరోజుకి సరిపడే వివిధ రకాల ఆహార పదార్ధాలను దానం చేశారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మరియు తానా బృందం సహకారంతో మీ ముందుకు వస్తామని, అందరు తానా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం




చేయవలసిందిగా తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, కోరారు. తానా కార్యవర్గ బృందం మురళీ వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, రాజేష్ అడుసుమిల్లి, సాంబ దొడ్డ, పరమేష్ దేవినేని, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, కళ్యాణి తాడిమేటి, మధుమతి వైశ్యరాజు, దీప్తి సూర్యదేవర, చంద్ర పోలీస్, ప్రమోద్ నూతేటి, శ్రీదేవి ఘట్టమనేని, లెనిన్ వీరా, గణేష్ నలజుల, వెంకట్ బొమ్మ తదితరులు విరాళాలు అందించి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చాగల్లులో ఉచిత వైద్య శిబిరం






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చాగల్లు కాకతీయ కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ మాట్లాడుతూ గ్రేస్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణుల ఆరోగ్యం పరిరక్షణ కోసం చేస్తున్న సేవలకు తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందన్నారు. గ్రేస్ ఫౌండేషన్, తానా ట్రస్టీ చైర్మన్ విద్యాసాగర్ గారపాటి మాట్లాడుతూ విదేశాల్లో ఉంటూ పుట్టిన గ్రామంలో సేవ చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. శిబిరంలో 512 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారికి అవసరమైన పరీక్షలు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఆర్థోపెడిక్, షుగర్, బీపీ, జనరల్ విభాగాల్లో పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి మందులు అందజేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ, ఆత్మ చైర్మన్ సురేంద్ర కుమార్, గ్రేస్ ఫౌండేషన్ నిర్వాహకురాలు ప్రమీలరాణి, గారపాటి బ్లెసింగ్ తదితరులు పాల్గొన్నారు.







# వర్గీస్ కురియన్ శత జయంతి ఉత్సవాల్లో తానా





**నవంబర్ 26**

విజయవాడలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 26వ తేదీన జరిగిన శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ శత జయంతి ఉత్సవాల్లో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు పాల్గొన్నారు. కురియన్ సేవలు స్ఫూర్తిదాయకమని, రెండు తెలుగు రాష్ట్రాల్లో పాడి రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం తానా తరపున కృషి చేస్తామన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ తరపున ఛైర్మన్ ఆంజనేయులు చలసాని చేతులమీదుగా అంజయ్య చౌదరిని 'స్ఫూర్తి ప్రదాతకు అక్షరసుమార్చన' అంటూ ఘనంగా సత్కరించారు. తన ఇండియా పర్యటనలో ఇది మొట్టమొదటి కార్యక్రమమని అంజయ్య తెలిపారు.

# డల్లాస్‌లో తానా థ్యాంక్స్ గివింగ్... 3000 భోజనాల విరాళం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డల్లాస్ విభాగం ఆధ్వర్యంలో థ్యాంక్స్ గివింగ్ సెలవులను పురస్కరించుకుని ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్ సంస్థకు 250 కిలోల ఆహార పదార్థాలు, నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంకుకు 3000 భోజనాలను దాతల సహకారంతో విరాళంగా అందించినట్లు తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి కొమ్మన సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరపు శ్రీకాంత్, దేవినేని పరమేష్, టాంటెక్స్ మాజీ అధ్యక్షుడు చినసత్యం వీర్నపు తదితరులు పాల్గొన్నారు.



# ఆందోళన, ఒత్తిడి నివారణపై తానా వెబినార్




హైస్కూల్ విద్యార్థులలో ఆందోళన, ఒత్తిడి, మానసిక సంఘర్షణ తదితర అంశాలతో 'ది ఎపిడెమిక్ ఆఫ్ యాంగ్జయిటీ ఇన్ టుడేస్ హైస్కూల్ స్టూడెంట్స్' అంటూ తానా నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. నవంబర్ 19న నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మణి పావులూరి తల్లిదండ్రులతో ఘర్షణ, పోటీ పాఠశాల జీవితం, తోటివారి ఒత్తిడి, బెదిరింపు మరియు ఆందోళనను ఎలా గుర్తించాలి మరియు పిల్లలకి తల్లిదండ్రులు ఎలా సహకరించాలి అని కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులతో విపులంగా చర్చించటమే కాకుండా తల్లిదండ్రులకి ఉన్న పలు సందేహాల్ని నివృత్తి చేసారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావుకి నిర్వాహకులకు తానా ఉమెన్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమా ఆరమండ్ల కటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన రాజా కసుకుర్తి (కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్), శ్రీనివాస్ కూకట్ల (ఈవెంట్స్ కోఆర్డినేటర్), శశిధర్ జాస్తి (తానా కేర్స్ చైర్) మరియు తానా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# డల్లాస్‌లో తానా వాక్సినేషన్ డ్రైవ్



డల్లాస్‌లో తానా కోవిడ్-19 వాక్సినేషన్ డ్రైవ్ రీజనల్ కో - ఆర్డినేటర్ సతీష్ కొమ్మన ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన 400 మంది చిన్నారులకు వాక్సిన్ వేయడం జరిగింది. వీరితో పాటు మరో 50మంది పెద్దలకు కూడా బూస్టర్ డోసు వేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నలజుల, శ్రీకాంత్ పోలవరపు, చిన సత్యం వీర్నపు, పరమేష్ దేవినేని, లోకేష్ నాయుడు, వీర లెనిన్, శ్రీదేవి ఘట్టమనేని, సాంబయ్య దొడ్డా, మురళీ వెన్నం, కుమార్ నందిగం, రాజేష్ అడుసుమల్లి, సతీష్ కోటపాటి, గణేష్ నలజుల మరియు ఎంతోమంది పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

## అరవింద ఆర్ట్స్, తానా ప్రచురణల ఆధ్వర్యంలో

# 'నాటక సాహిత్యోత్సవం'... ఆరు సంకలనాల ఆవిష్కరణ



హైదరాబాద్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ సమావేశ మందిరంలో జరిగిన 'నాటక సాహిత్యోత్సవం' కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. అరవింద ఆర్ట్స్, తానా ప్రచురణల ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహిస్తున్న నాటక సాహిత్యోత్సవంలో 1880 నుంచి 2020 మధ్య కాలంలో వచ్చిన వంద ప్రసిద్ధ తెలుగు నాటకాలతో కూడిన ఆరు సంకలనాలను ఆయన ఆవిష్కరించారు. తెలుగు నాటకరంగానికి జాతీయస్థాయిలో రావలసినంత గుర్తింపు రాలేదని ఏపీ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు రమణాచారి మాట్లాడుతూ, నాటకరంగాన్ని అందరూ ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. తానా వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ, తెలుగు భాషను, తెలుగు కళలను ప్రోత్సహించడంలో తానా ముందుంటుందని చెప్పారు. సభలో ఆంధ్రనాటక కళాపరిషత్ అధ్యక్షుడు బొల్లినేని కృష్ణయ్య, రంగస్థల నిపుణులు వల్లూరి శివప్రసాద్, గంగోత్రి సాయి తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్‌లో తానా పుస్తకమహోద్యమం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తానా ప్రపంచ సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో "పుస్తక మహోద్యమం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రవాస భారతీయులు అధిక సంఖ్యలో ఈ సమావేశానికి విచ్చేసి జయప్రదం చేశారు. చినసత్యం వీర్నపు మాట్లాడుతూ, గురువులు ద్వారా మనకి కొంత జ్ఞాన సంపాదన కలుగుతుందని, పుస్తక పఠనం ద్వారా దానిని ఇంకా రెట్టింపు చేసుకోవచ్చని తెలియజేశారు. తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన మాట్లాడుతూ.. మంచి కార్యక్రమాలతో అన్ని సంస్థలతో కలసి పని చేసేందుకు తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ 'పాతిక వేల పుస్తకాలు పాటకుల చేతుల్లోకి' అనే నినాదంతో ప్రారంభించిన ఈ అక్షర యజ్ఞానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. తానా కళాశాల చైర్మన్ రాజేష్ అడుసుమిల్లి మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో



తానా పూర్వాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర చొరవతో తానా ప్రారంభించిన సంగీతం, నృత్య తరగతులకు విశేష స్పందన లభిస్తోందని ఇప్పటికే కొన్ని వందల మంది పిల్లలు విశ్వవిద్యాలయ స్థాయి తరగతుల్లో నమోదు అయ్యా రని అన్నారు. తానా పాఠశాల చైర్మన్ నాగరాజు నలజుల మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు సులభ తరంలో తెలుగు నేర్చుకునే విధంగా పాఠ్యాంశాలను రూపొందించామని, ఉపాధ్యాయులు కూడా పిల్లలకు అర్థమయ్యే రీతిలో నేర్పిస్తున్నామన్నారు.

# తానా కూచిపూడి సెమినార్




## డిసెంబర్ 4, 5 - 2021

**'తా**నా' కల్చరల్ విభాగం ఇటీవల డిసెంబర్ 4, 5 తేదీల్లో నిర్వహించిన కూచిపూడి సెమినార్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా తానా ఆర్ట్స్, క్లాసికల్ నేషనల్ చైర్ పద్మజ బేవర మాటల్లో "మేము ఊహించిన దానికన్నా ఎక్కువమంది యువతరం ఈ సెమినార్లో పాల్గొన్నారు. యువతరానికి కూచిపూడి పట్ల ఉన్న అవగాహనను, అంకిత భావాన్ని చూసి గురువులు కూడా ఆశ్చర్యపోయారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు స్ఫూర్తి దాయక ప్రసంగంతో సెమినార్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమ రూపకర్త డాక్టర్ దీర్ఘాసి విజయ భాస్కర్ కూచిపూడి విశిష్టత తెలియ జేశారు. శ్రావణి వేదగిరి ప్రదర్శించిన గణేష్ ప్రార్థన గీతం అందరినీ ఆకట్టుకుంది. మొదటి సెషన్ కూచిపూడి గురువు శ్రీమతి స్వాతి అట్లూరి అధ్యక్షతన జరిగింది. ఈ సెషన్ కీ నోట్ స్పీకర్ డాక్టర్ యశోదా ఠాకూర్ ప్రసంగిస్తూ కూచిపూడిలోని అనేక మౌలిక అంశాలు ప్రస్తావించారు. అతిథి వక్తలు కూచిపూడి గురువులు పద్మిని నిడుమోలు, శ్రీవాణి వొక్కరనే, శ్రీదేవి దడితోట అందరి సందేహాలకూ చక్కని జవాబు లిచ్చారు. సెమినార్ లో పాల్గొన్న సోనిక, వైష్ణవి , సిరి చందన, మంజుశ్రీ, హారిక, చిన్మయి, పావని మరియు కుసుమ్ రావ్ వారి పేపర్స్ ప్రెజెంట్ చేసి గురువుల అభిప్రాయాల్ని, సూచనల్ని పొందారు. శిరీష తూనుగుంట్ల మొదటి సెషన్ జరిగిన తీరుని క్లుప్తంగా విశ్లేషిస్తూ రెండవ సెషన్ ప్రారంభించారు. ఎస్ పి భారతి ఈ సెషన్ లో కీలకోపన్యాసం చేస్తు నాట్య శాస్త్రం ప్రాధాన్యత వివరించారు. అతిథి వక్తలు, కూచిపూడి గురువులు శ్రీలత సూరి, రాధిక కౌతా రావు, అరుణ చంద్ర వారి ఉపన్యాసాలతో అలరించారు. రెండవ సెషన్లో లిఖిత, గాయత్రి, సత్య శివాని, సాధన, వైష్ణవి, సహసర, వోషిత మరియు వనసర్ల పాల్గొని వారి పేపర్స్ని ప్రజంట్ చేసి యువతకు కూచిపూడి పట్ల ఉన్న దృక్పదాన్ని తెలియజేశారు.

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తానా పుస్తక మహోద్యమం




తానా మరియు తిరుపతి శ్రీ పద్మావతి విశ్వ విద్యాలయం సంయుక్త నిర్వహణలో తానా పుస్తక మహోద్యమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ “ అందమైన భాష, అమృతతుల్యం ఐన భాష తెలుగు భాష, తెలుగు సాహిత్యం విశిష్ట సంపద. అటువంటి తెలుగు భాషా సాహిత్యాల వికాసం కోసం తానా నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తుంది. ఆ దిశగానే తెలుగు పుస్తకాలను బహుమతులుగా అందించి, పుస్తకాలను చదివే సంస్కృతిని ప్రోత్సహించడానికి సాహిత్య చరిత్రలోనే అపూర్వంగా ‘తానా పుస్తక మహోద్యమం’ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ‘తెలుగు భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడం కోసం, మానవ వికాసం కోసం ఉపయుక్తమయ్యే పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడానికి ఈ విధంగా పుస్తక మహోత్స వాన్ని తానా నిర్వహిస్తుంది.’ అని చిగురుమళ్ళ శ్రీనివాస్ అన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ దువ్వూరు జమున మాట్లాడుతూ ‘మాతృ భాషా వికాసానికి పుస్తకాలు చదివే సంస్కృతిని ప్రోత్సహించటం సరైన మార్గం. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు మోహన్ ఈదర యు. ఎస్.ఎ., రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మమత, అంతర్జాతీయ సంబంధాల డీన్ ప్రొఫెసర్ విజయ లక్ష్మి, అంతర్జాతీయ సంబంధాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ద్వారం వి.జె. లక్ష్మి, హరి, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య కుటుంబాన్ని సత్కరించిన తానా

ఉత్తర అమెరికా తెలుగు సంఘము (తానా) అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి గుంటూరు జిల్లా మాచర్లలో నివాసముంటున్న భారతదేశ త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కుమార్తె శ్రీమతి ఘంటసాల సీతా మహాలక్ష్మీని తానా సంస్థ తరపున జ్ఞాపిక, దుశ్శాలువా, పూలమాల, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి ఆమె ఆశీస్సులు అందుకున్నారు. లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను "అజాదీ కా అమృత మహోత్సవ్" పేరుతో ఘనంగా జరుపుకోవడానికి సమాయత్తమైవుతున్న ఈ తరుణంలో, భారత జాతీయ పతాక రూపకల్పన జరిగి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, ఆ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి 100వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన (డిసెంబర్ 14) వారి కుమార్తె శ్రీమతి సీతామహాలక్ష్మీ గార్ని ప్రత్యక్షంగా కలుసుకుని ఆమెను సత్కరించుకోవడం నా జీవితంలో ఒక అరుదైన అవకాశం, అదృష్టం అన్నారు. దీంతో మా తానా సంస్థ గౌరవాన్ని మరింత ఇనుమడింప జేసుకున్నట్లయ్యింది" అని ప్రకటించారు. శ్రీమతి సీతామహాలక్ష్మీ అంజయ్య చౌదరిని దుశ్శాలువతో సత్కరించి తన కుమారుడు జి.వి.యన్. నరసింహం వ్రాసిన "శ్రీ



పింగళి వెంకయ్య జీవిత చరిత్ర" పుస్తకాన్ని బహూకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తానా బోర్డు సభ్యులు జనార్ధన్ నిమ్మలపూడి, పింగళి వెంకయ్య మనుమడు జి.వి.యన్. నరసింహం, వారి కుటుంబ సభ్యులు, మాచర్ల లోని మీనాక్షి కంటి ఆసుపత్రి ట్రస్ట్ చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్య వారి బృందం పాల్గొన్నారు.

# గురువులకు తానా కళాశాల అభినందన




డిసెంబర్ 21, 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తానా కళాశాల' అభినందన కార్యక్రమాన్ని తానా డిఎఫ్‌డబ్ల్యు కార్యవర్గం ఫ్రిస్కోలోని శుభం ఈవెంట్ సెంటర్ లో డిసెంబర్ 21న ఘనంగా నిర్వహించింది. కార్యక్రమాన్ని తానా డిఎఫ్‌డబ్ల్యు ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన స్వాగతోపన్యాసం, సంగీత గురువు సమీరా శ్రీపాద ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. అనంతరం తానాకళాశాల చైర్మన్ డా. రాజేష్ అడుసుమిల్లి, కొ-చైర్ మాలతీ నాగభైరవ సభికులకు కళాశాల కార్యక్రమాల గురించి వివరించారు. ఐదేళ్లుగా తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి, భరతనాట్యం మరియు సంగీతం కోర్సులకి ఎనలేని స్పందన లభిస్తోందని, ఇప్పటికి దాదాపు 400 పైగా విద్యార్థులు ఈ కోర్సులో చేరి ఒక క్రమ పద్ధతిలో కళలను నేర్చుకుంటూ ప్రతి సంవత్సరం థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలు తీసుకుని పద్మావతి విశ్వవిద్యా లయం సరిఫికేట్స్ పొందుతున్నారని తెలిపారు. తానా పూర్వాధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ 'కళాశాల' కార్య రూపం దాల్చడానికి తానా సంస్థ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో కలిసి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. తానా పూర్వాధ్యక్షులు డా. రాఘవేంద్ర ప్రసాద్ సూదనగుంట మాట్లాడుతూ భారతీయ కళలు తద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే దిశగా తానా పని చేయాలనే తన ఆకాంక్ష ఈ విధంగా సాకారం అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశం నుండి విచ్చేసిన ప్రొఫెసర్ డా. హిమబిందు ఉప్పరి గారు తానా కళాశాలతో తన అనుభవాన్ని పంచుకున్నారు.

వివిధ తానా కార్యక్రమాలకు అలాగే తానా కళాశాల అభ్యున్నతికి ఎంతో సహకారం అందిస్తున్న నృత్య మరియు




సంగీత గురువులు పద్మ శొంఠి, డా. సుధా కలవగుంట, శ్రీలత సూరి, కల్యాణి ఆవుల, హేమ చావలి, సమీర శ్రీపాద గార్లను తానా కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు సంస్థ టాంటెక్స్ అధ్యక్షురాలు లక్ష్మి పాలేటి మరియు తానా ప్రతినిధులు మురళి వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, సాంబ దొడ్డ, నాగరాజు నలజుల, వెంకట్ ములుకుట్ల, లెనిన్ తుళ్లూరి, రాజా నల్లూరి, ప్రవీణ్ కొడాలి, రాజేష్ పోలవరపు, విజయ్ వల్లూరు, వెంకట్ తొట్టెంపూడి, చంద్ర రెడ్డి పోలీస్, దీప్తి సూర్యదేవర, మధుమతి వైశ్యరాజు, శ్రీదేవి ఘట్టమనేని, అరవింద జోస్యుల తదితరులు ఈ కార్యక్రమం విజయవంతమవడంలో తోడ్పడ్డారు.

# క్రిస్మస్ వేడుకల్లో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి



విజయవాడ లెనిన్ సెంటర్‌లో విజయ పార్లర్ నందు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకల్లో పలువురు తానా నాయకులు పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ అధ్యక్షులు యార్లగడ్డ వెంకటరమణ, తానా సర్వీసెస్ కో ఆర్డినటర్ రాజా కసుకుర్తి, తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ యార్లగడ్డ శశాంక తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా గోదావరి ఖండ పీఠాధిపతి బిషప్ తంటేపూడి జార్జ్ కొర్నేలియస్ తండ్రి గారు, శ్రీమతి జాషువా తల్లి గార్లచే ప్రత్యేక ప్రార్ధన నిర్వహించడం జరిగినది.

# సేంద్రీయ ఎరువుల తయారీపై తానా అవగాహన కార్యక్రమం



వ్యర్థాలతో సేంద్రీయ తయారీ విధానం ప్రతీ ఇంటికి అవసరమైన ప్రక్రియని, రెండు తెలుగు రాష్ట్రాల్లో సేంద్రీయ ఎరువుల తయారీని ప్రోత్సహిస్తామని తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి అన్నారు. మన ఇంటిలో ఉత్పత్తయ్యే సేంద్రీయ వ్యర్థాలను క్షేత్ర స్థాయిలోనే సేంద్రియ ఎవరుగా మార్చే విధానంపై ఆంధ్రా హాస్పిటల్స్ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, వర్మీ కంపోస్టు ప్లాంట్ల వ్యవస్థాపక సలహాదారు వెంకట సుబ్బారావు మద్దుకూరి సౌజన్యంలో అబ్బీపేటలోని పైడియ్య వీధిలో వెంకట సుబ్బారావు మద్దుకూరి నివాసంలో సేంద్రీయ ఎరువు తయారీ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఈ నూతన ప్రక్రియలను అమలు చేసేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ పరీక్షా ఫలితాల్లో జాతీయ స్థాయిలో మన విజయవాడ నగరాన్ని ప్రథమ స్థానంలో తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక 19వ డివిజన్ కార్పొరేటర్ రెహానా, నాహిద్ రోజ్ సోసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ ఎ.వీ. సీతామహాలక్ష్మి, సాదారణ కార్యదర్శి వై. సుచిత్ర, కోశాధికారి వొ.పద్మజ, సంయుక్త కార్యదర్శి కె.విజయబాబు, డాక్టర్ అజయ్, డాక్టర్ మధుసూధనరావు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు తానా ఫౌండేషన్ 'చేయూత'

డిసెంబర్ 29న హైదరాబాద్‌లో నిర్వహించిన తానా చేయూత కార్యక్రమానికి కాలిఫోర్నియాలోని వెంకట్ కోగంటి స్పాన్సర్ చేసారు. ఈ చేయూత ప్రాజెక్ట్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్స్ అందించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ చేతుల మీదుగా చెక్స్ పంపిణి జరిగింది. ఈ కార్యక్రమం ఫౌండేషన్ సెక్రటరీ మరియు చేయూత ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శశికాంత్ వల్లేపల్లి నిర్వహణలో జరిగింది. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ జనార్దన్ నిమ్మలపూడి, క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెవిటి, మూగ విద్యార్థులకు 'తానా' సహాయం



రాజమహేంద్రవరంలోని రత్నంపేటలో ఉన్న ప్రియదర్శిని చెవిటి,మూగ ఆశ్రమ పాఠశాలలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సేవా కార్యక్రమాలు చేపట్టింది.తానా లైబ్రరీస్ కో ఆర్డినేటర్ సతీష్ చుండ్రు ఆధ్వర్యంలో బధిర విద్యార్థులకు చాపలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తానా ప్రతినిధులు జనార్ధన్ నిమ్మలపూడి,రాజా కసుకుర్తి,శశాంక్ యార్లగడ్డ,నగర ప్రముఖులు కంటిపూడి శ్రీనివాస్, ఉప్పులూరి జానకిరామయ్య, బుడ్డిగ రాధా, కవులూరి వెంకట్రావు, సంసాని ప్రసాద్,కంచిపాటి గోవింద్, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, మొండి సత్యనారాయణ, పెదగాడ సూరాచార్యులు, దొంతుమళ్ల వీర్రాజు,గొరసా అప్పల కొండ, పందాడి రాజు, కాసా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తానా సోలారు లైట్స్ పంపిణి



తానా ఫౌండేషన్, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, గోపాలపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు వంద సోలారు లైట్స్ సామినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా డిసెంబరు 31 నాడు పంపిణి చేయటం జరిగింది. రాబోయే వేసవి కాలం కరెంటు కోతలు, చదువులకు ఆటంకం కలగకుండ వుండేందుకు తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, ఉపాధ్యాయలు బండి నాగేశ్వరరావు చేసిన ఈ ప్రయత్నాన్ని విద్యార్థుల తల్లి, తండ్రులు, పాఠశాల సిబ్బంది వీరి సేవలను కొనియాడారు.

# సాహితీవేత్తల వ్యక్తిగత కోణంపై తానా సదస్సు




తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాలంలో నిర్వహించిన "ప్రఖ్యాత సాహితీవేత్తలతో – ప్రత్యక్ష పరిచయాలు – ప్రత్యేక అనుభవాలు" అనే సాహిత్య కార్యక్రమం ఎంతో ఆసక్తిదాయకంగా సాగింది. సాహిత్య లోకంలో లబ్దప్రతిష్టులైన సాహితీవేత్తలు – జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ కవిసమ్రాట్ డా. విశ్వనాథ సత్యనారాయణ, నాటక, సినిమా పాటల, మాటల రచయిత, నిర్మాత, దర్శకుడు డా. ఆచార్య ఆత్రేయ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, జాతీయ ఉత్తమ గీత రచయిత, మహాకవి శ్రీశ్రీ, సుప్రసిద్ధ సినీ గీత రచయిత చేంబోలు "సిరివెన్నెల" సీతారామశాస్త్రి సృష్టించిన సాహిత్యం కాకుండా వారి వారి జీవితాలలోని అనేక మలుపులను, స్ఫూర్తిదాయకమైన వారి జీవనయానాన్ని వారితో ప్రత్యక్ష పరిచయాలున్న వివిధ ప్రముఖులు ఈ కార్యక్రమంలో ఆవిష్కరించడం ఒక ప్రత్యేకత.

తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు స్వాగతోపన్యాసంలో విశిష్ట అతిథులందరినీ ఆహ్వానించి సాహితీచరిత్రలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు ప్రసాద్ తోటకూరను, వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ యువకుడుగా ఉన్నప్పుడు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణని తరచూ కలుస్తూ, చాలా దగ్గరగా ఆయనతో గడిపిన రోజులను, సాగించిన సంభాషణలను, చూసిన సన్నివేశాలను విశదీకరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ, ప్రముఖ సినీ పాటల, కథా రచయిత, దర్శకుడు జే.కె. భారవి, ప్రముఖ కథా రచయిత, సాహితీవేత్త డా. వంగూరి చిట్టెన్ రాజు తదితరులు తమకు రచయితతో ఉన్న సంబంధ బాంధవ్యాలను గుర్తు చేసుకున్నారు.

పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రిని బాల్య దశ నుంచి ఎరిగిన, సిరివెన్నెల కుటుంబంలో ఒక సభ్యుడిగా మెలిగిన ప్రముఖ సామాజిక సేవకుడు, విశ్రాంత అధ్యాపకుడు యర్రంశెట్టి సత్యారావు మాస్టారు సిరివెన్నెల జీవితాన్ని ముఖ్యంగా సినిమా రంగ ప్రవేశం ముందు జీవితాన్ని అత్యద్భుతంగా ఆవిష్కరించారు. కౌముది అంతర్జాతీయ మాసపత్రిక సంపాదకులు, ప్రముఖ కవి, వక్త, రేడియో కార్యక్రమాల వ్యాఖ్యాత కిరణ్ ప్రభ సిరివెన్నెలతో తనకున్న ఇరవై సంవత్సరాల పైగా ఆత్మీయ అనుబంధాన్ని.. సిరివెన్నెల కాలిఫోర్నియాలో తమ ఇంటిలో దాదాపు రెండు నెలల పాటు బస చేసినప్పుడు పాడిన పాటలను, మానవ సంబంధాల పై ఆయన చూపిన ప్రత్యేక అభిమానాన్ని చక్కగా వివరించి చెప్పారు.

# తానా వికలాంగుల క్రికెట్ పోటీలు




## జనవరి 5, 2022




ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో మొట్టమొదటిసారిగా వికలాంగుల క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసింది. తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు వికలాంగులలో మనోస్థైర్యాన్ని పెంపొందించేలా ‘డిఫరెంట్లీ ఏబుల్డ్ వీల్ ఛైర్ కప్’ పేరుతో నిర్వహించారు. ముగింపు వేడుకలలో భాగంగా అతిధుల ప్రసంగాలతోపాటు క్రికెట్ అభిమానుల మధ్య విన్నింగ్ ట్రోఫీ, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీలు అందించారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ మన తోటి అన్నతమ్ముల కోసం మొట్టమొదటి సారిగా క్రికెట్ కప్ నిర్వహించడం నిర్వహించడం అంతులేని ఆనందాన్నిచ్చిందని, ఇది ప్రారంభం మాత్రమే అని ముందు ముందు ఇంకా పెద్ద లెవెల్లో ఎక్కువ జట్లతో నిర్వహించడానికి ప్రణాళిక చేస్తామన్నారు. ఈ క్రీడా కార్యక్రమంలో వివిధ హోదాల్లో సహాయం చేసిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ




యార్లగడ్డ, కార్యదర్శి సతీష్ వేమూరి, ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, దాతలు రాజా కసుకుర్తి, రాజేష్ యార్లగడ్డ, జయచంద్ర రామినేని, జేపి వేజెండ్ల తదితరులకు శశాంక్ ధన్యవాదాలు తెలిపారు.

# వినుకొండలో తానా ఉపకార వేతనాలు, కుట్టుమిషన్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ ఆదరణ కార్యక్రమంలో భాగంగా వినుకొండలో ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులు ఐదుగురికి ముఖ్య అతిథి నరసరావుపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా లాప్ టాప్ లను ఓ కార్యక్రమంలో అందజేశారు. 13 మంది విద్యార్థులకు 5,000 చొప్పున స్కాలర్షిప్, పేద దర్జీలు ఐదుగురికి కుట్టు మిషన్లు అందజేశారు. పాలడుగు నీలమణి అనే ఇంజనీరింగ్ విద్యార్థికి కాలేజీ ఫీజు మొత్తం 40 వేల రూపాయలను వాషింగ్టన్ తెలుగు సమితి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు సహాయం చేయగా జీవి ఆంజనేయులు చేతుల మీదగా నగదును అందజేశారు. తానా ఫౌండేషన్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లో మంచి ఆదరణ పొందాలని



కోరారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మెన్ యార్లగడ్డ వెంకటరమణ, ఆదరణ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సామినేని రవి, దాత అబ్బూరి శ్రీనివాస రావు సహాయాన్ని అందరూ అభినందించారు.

# తానా ఒమిక్రాన్ వెబినార్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యంలో ప్రస్తుత కోవిడ్ -19 ఒమిక్రాన్ దాని ప్రభావంపై ఓ వెబినార్‌ను నిర్వహించింది. ఒమిక్రాన్ యొక్క వైరాలజీ, మరియు ఎపిడెమియాలజికి సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు, సార్స్ కోవిడ్ 2 అభివృద్ధి చెందుతూనే ఉన్నందున దీనికి సంబంధించిన విషయాలు, పరిణామాలపై అవగాహనకోసం తానా ఈ వెబినార్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు తానా నాయకులను ప్రశంసించారు. నార్త్ కాలిఫోర్నియా తానా ప్రాంతీయ సమన్వయకర్త రామ్ తోట ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, పలువురు తానా నాయకులు ఇందులో పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, తానా సేవా కార్యక్రమాలతోపాటు కమ్యూనిటికి అవసరమైన ఆరోగ్య కార్యక్రమాల విషయంలో కూడా ముందుంటుందని చెప్పారు. గెస్ట్ స్పీకర్‌గా హాజరైన డాక్టర్ మంజుల రఘుతు ఒమిక్రాన్‌పై అవగాహన కలిగేలా ప్రసంగించారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అవగాహన కలిగించిన డాక్టర్ మంజులను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రామ్ తోట హాజరైన తానా అధ్యక్షుడు అంజయ్యచౌదరిలావుకు, తానా కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ రాజా కసుకుర్తి, డా. మంజుల, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినవారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# మహిళా సాధికారత కోసం తానా వెబినార్



అమెరికా రాజకీయాల్లో విజయవంతంగా ఎంట్రీ ఇచ్చిన ఇద్దరు మహిళలతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఓ వెబినార్‌ను ఇటీవల నిర్వహించింది. మహిళల కోసం మహిళలచే స్ఫూర్తిదాయకమైన ఈ సెషన్ చాలామందిని ఆకట్టుకుంది. అమెరికా రాజకీయాల్లో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అన్న అంశంపై నిర్వహించిన ఈ వెబినార్‌లో శ్రీమతి. అరుణా మిల్లర్ మరియు శ్రీమతి. పద్మ కుప్ప ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సెషన్‌ను తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు ఆధ్వర్యంలో తానా ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ ఉమా అరమాండ్ల కటికి, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటికే యుఎస్ రాజకీయాల్లో వారు కీలకపాత్ర పోషిస్తున్నందున, భవిష్యత్తులో రాజకీయా లలో మహిళలను ప్రోత్సహించడానికి వారు ఇచ్చే సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగపడుతాయన్న దృష్టితో వారిచే ఈ కార్యక్రమాన్ని తానా నాయకులు నిర్వహించారు.

## విజయవంతంగా తానా ఆర్థిక వెబినార్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికపై విజయవంతంగా వెబ్‌నార్‌ను నిర్వహించింది. తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి మరియు తానా న్యూయార్క్ రీజనల్ కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్ ముసునూరు ఈవెబినార్‌ను నిర్వహించి, సమన్వయం చేసారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా వచ్చిన గిరి లంకిపల్లి, శివ మాదాల వ్యక్తిగత ఆర్థిక సంరక్షణకు సంబంధించిన వివిధ అంశాలు మరియు వ్యూహాలను వివరించారు. వివిధ రకాల పన్నుల అంశాలను తెలియజేస్తూ, పన్ను ప్రయోజనాలను, పదవీ విరమణకు సంబంధించి బ్లైండ్ స్పాట్‌లు, ఎక్కడ, ఎప్పుడు పదవీ విరమణ చేయాలి, జీవిత బీమా యొక్క ప్రాముఖ్యత ఇతర అంశాలపై వివరంగా తెలియజేశారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, వ్యక్తిగత ఆర్థిక శ్రేయస్సు ప్రాముఖ్యత గురించి తెలిపి, ఇలాంటి వెబ్‌నార్లను అందించడం ద్వారా సమాజానికి తానా ఎలా సహాయం చేస్తుందో నొక్కి చెప్పారు. కార్యక్రమానికి తానా ఫౌండేషన్ ట్రస్టీ సుమంత్ రాంశెట్టి, మీడియా కోఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, కలీం సహకరించారు.

# కాకినాడలో తానా చేయూత... 80 మందికి స్కాలర్‌షిప్‌ల పంపిణీ



ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా చేయూత' కార్యక్రమంలో భాగంగా తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, ఐశ్వర్య శ్యామ్‌రాజ్ సౌజన్యంతో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో సుమారు 80 మందికి పైగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. జనవరి 20న జరిగిన కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌లు అందుకున్న వారిలో డిగ్రీ విద్యార్థులు ఉన్నారు. మొత్తం 83 మంది విద్యార్థుల్లో 45 మందికి గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌ల పంపిణీ జరుగుతోంది. వీరిని కూడా మరోసారి ఎంపిక చేసి స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పడాల ట్రస్ట్ చైర్మన్ సూర్య పడాల మాట్లాడుతూ తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.


# మాతృభాషపై తానా సదస్సు

## ఫిబ్రవరి 21, 2022



తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం" సందర్భంగా 2022 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ స్థాయిలో మాతృభాషపై అంతర్జాల దృశ్య సమావేశం వైభవంగా జరిగింది. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి తెలుగు భాషా వైభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిజోరాం రాష్ట్ర గవర్నర్ డా. కంభంపాటి హరి బాబు, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోల్ల శ్రీలక్ష్మి, మిజోరాం కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ఆర్.ఎస్ సాంబశివరావు తదితరులు తమ ప్రసంగంలో మాతృభాష గొప్పదాన్ని తెలియజేశారు. దాట్ల దేవదానం రాజు, పుదుచ్చేరి (యానాం), ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, తమిళనాడు, యజ్ఞ నారాయణ, కేరళ, విజయభాస్కరరెడ్డి, మహారాష్ట్ర, డా. తుర్లపాటి రాజేశ్వరి, ఒడిశా, లంద రుద్రమూర్తి, ఛత్తీస్‌గఢ్, రాపోలు బుచ్చిరాములు, గుజరాత్, వింజమూరి బాలమురళి, పశ్చిమ బెంగాల్, ఆచార్య యన్. లక్ష్మి అయ్యర్, రాజస్తాన్, కమలాకర రాజేశ్వరి, న్యూఢిల్లీ నుండి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో
# ‘తెలుగు తల్లికి పద్యాభిషేకం’




**ఫిబ్రవరి 27,2022**

**తా**నా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న “నెల నెలా తెలుగు వెలుగు” లో భాగంగా ఫిబ్రవరి 27 న, 33 వ అంతర్జాల దృశ్య సమావేశం “తెలుగు తల్లికి పద్యాభిషేకం” అనే కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా జరిగింది. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి సమావేశాన్ని ప్రారంభించి, తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించగల శక్తి పద్యానికున్నదని, పద్యం రాయగల్గడం ఒక ప్రత్యేక కళ అని చెప్పారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ “ఏ ఇతర భాషలకూ లేని పద్యం, అవధానం లాంటి సౌందర్యం, సొగసులు మన తెలుగు భాషకున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ఛైర్మన్ డా. వెలుగోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్ర హాజరయ్యారు. ప్రముఖ కవి, నటుడు, గాయకుడు, ప్రయోక్త డా. అక్కిరాజు సుందర రామకృష్ణ, ప్రముఖ రచయిత, “కళారత్న” డా. మీగడ రామలింగస్వామి “పరవస్తు పద్యపీఠం”, “తెలుగుదండు” వ్యవస్థాపక అధ్యక్షుడు పరవస్తు ఫణి శయనసూరి, పనిచేస్తున్న ఉద్యోగానికి స్వస్తి పలికి, పూర్తికాలం తెలుగు భాషా సాహిత్య వికాసాలకు అంకితమై “పద్యపరిమళం” యుట్యూబ్ ఛానల్ ద్వారా పద్యాభిషేకం చేస్తున్న పాతూరి కొండల్ రెడ్డి, ఆకాశవాణిలో లలిత సంగీతంలో ఉత్తమ శ్రేణి కళాకారుడుగా గుర్తింపు పొందిన తాతా బాల కామేశ్వరరావు, సుప్రసిద్ధ సాహితీ వేత్తలు, రచయితలు తాము సృష్టించిన సాహిత్యం నుండి, చలనచిత్రాలనుండి అనేక పద్యాలను శ్రావ్యంగా ఆలపించి, తమ గాన మాధుర్యంతో తెలుగు తల్లికి పద్యాభిషేకం చేసి అందర్నీ పరవశింప జేశారు.

# డల్లాస్‌లో తెలుగు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చిన తానా

మార్చి 3, 2022



తానా ఫౌండేషన్, డల్లాస్ ఆధ్వర్యంలో తెలుగు విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించారు. గత పదిహేనేళ్లుగా తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ మాట్లాడుతూ తానా చేపడుతున్న అనేక కార్యక్రమాల వల్ల సమాజంలో ఎంతో మందికి లబ్ధి కలుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో భాగంగా మార్చి 3న డాలస్‌లో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 మంది తెలుగు విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. స్థానిక మైత్రీస్ రెస్టారెంట్లో ఈ కార్యక్రమం జరిగింది. డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ,తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, మురళి వెన్నం, పూర్వాధ్యక్షులు ప్రసాద్ తోటకూర, లోకేష్ నాయుడు, తానా ఫౌండేషన్ బృందం సారధ్యంలో అర్హులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించారు. డా. ప్రసాద్ కాకర్ల సహకారం అందించారు.

# 'బ్రేక్ ది బయాస్' థీమ్‌తో తానా మహిళా దినోత్సవ వేడుకలు




## మార్చి 11, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' సౌత్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సాధికారతకు ప్రతిబింబం అనేలా ఘనంగా నిర్వహించారు. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగరంలో తానా సౌత్ సెంట్రల్ ప్రాంతీయ సమన్వయకర్త కిషోర్ యార్లగడ్డ మరియు మహిళా సమన్వయకర్త కిరణ్మయి బిత్ర మార్చి 11న ఈ వేడుకలను నిర్వహించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి 'బ్రేక్ ది బయాస్' అనే థీమ్ తో ఈ వేడుకలు నిర్వహించడాన్ని అభినందించారు. వెంకట్ బిత్ర, కిషన్ బాగం, రామ్ కొల్లూరు, వెంకట్ గౌని, రామకృష్ణ కృష్ణస్వామి, నరేష్ అనతు మరియు నరేష్ జాస్తి రెజిస్ట్రేషన్ ఏరియాలో సహాయం చేసారు. స్థానిక హిందూ టెంపుల్ కమ్యూనిటీ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకలను టెంపుల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్యలక్ష్మి నాయుడు, తానా అధ్యక్షులు





అంజయ్య చౌదరి లావు, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, 2017 తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కూర్మనాధ్ చదలవాడ మరియు స్థానిక తానా నాయకులు రాజా సూరపనేని, విజయ్ సాక్షి, మురళి పుట్టగుంట, ఏమాష్



గుత్త మరియు కిశోర్ ఎరపోతిన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 600 మంది పాల్గొన్న ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అతిధుల ఉపన్యాసాలు, సరదా సరదాగా అట పాటలు, రాఫుల్ బహుమతులు ఆకట్టుకున్నాయి. వ్యాఖ్యాత సాహిత్య వింజమూరి, గాయకులు శ్రీకాంత్ సండుగు తమ ఆట పాటలతో ఆద్యంతం కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. కొన్ని పాటలకు మహిళలందరూ డాన్స్ చేస్తూ ఆహ్లాదంగా గడిపారు. సిగ్నేచర్ ఇండియా, కర్రీ క్లబ్ మరియు బావర్చి రెస్టారెంట్స్ అందించిన విందు భోజనం బహు పసందుగా ఉంది. స్పాన్సర్స్, శ్రీనివాస్ పర్వతనేని, శేషు ఇంటూరి, మురళి పుట్టగుంట, రామ్మోహన్ పదురు, హాజరైన మహిళామణులు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో మహిళా వేడుకలను విజయవంతంగా ముగించారు.

# చికాగోలో 'తానా' మహిళా దినోత్సవ వేడుకలు




మార్చి 12, 2022



'తానా' మహిళా దినోత్సవ వేడుకలను చికాగోలో మార్చి 12వ తేదీన అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. డా. ఉమా ఆరమండ్ల కటికి (తానా మహిళా సర్వీసెస్ కో ఆర్డినేటర్) ఆధ్వర్యంలో మిడ్ వెస్ట్‌లో ప్రప్రథమంగా 'తానా' మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో 'తానా' అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, 'తానా' కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజా కసుకర్తి, 'తానా' స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, 'తానా' ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తం చౌదరి గుడే, 'తానా' మీడియా చైర్ టాగోర్ మలినేని, 'తానా' రీజినల్ రిప్రెజెంటేటివ్, సౌత్ యూనిట్ కిషోర్ యార్లగడ్డ మరియు కమిటీ సభ్యులు అందరూ, నేషనల్ కో చైర్స్, వెంకట్ బిత్రా, రామకృష్ణ కృష్ణస్వామి, ఫణి వేగుంట తదితరులు హాజరయ్యారు. చికాగో లోకల్ లీడర్స్ హేమ కానూరు, యుగందర్ యడ్లపాటి, కృష్ణ మోహన్, శ్రీమతి రజనీ ఆకురాతి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ కౌన్సిల్ జనరల్ అమిత్ కుమార్, శ్రీమతి సురభి కుమార్, అదే విధంగా కాంగ్రెస్ మ్యాన్ రాజా కృష్ణమూర్తి, స్టేట్ సెనెటర్ రామ్ విల్లివాలమ్ హాజరయ్యి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రంగస్థల కళాకారులపై తానా కార్యక్రమం

## మార్చి 27, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" (ప్రతి నెల ఆఖరి ఆదివారం) కార్యక్రమ పరంపరలో భాగంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం (మార్చి 27) సందర్భంగా నిర్వహించిన 33వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం "పద్యనాటక సాహితీ వైభవం – రంగస్థల కళాకారుల గానమాదుర్యం" చాలా రసవత్తరంగా సాగింది. గౌరవ అతిథిగా హాజరైన విశేషానుభవం గడించిన కళాకారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్.టి.ఆర్ పురస్కార గ్రహీత గరికపాటి సుబ్బ నరసింహ శాస్త్రి గారు మాధవపెద్ది వెంకట్రామయ్య, బందా కనకలింగేశ్వర రావు, అద్దంకి శ్రీరామమూర్తి, పీసపాటి నరసింహ శాస్త్రి లాంటి విశిష్ఠ రంగస్థల కళాకారుల సరసన నటించగల్గడం తన అదృష్టం అంటూ తన 88 ఏళ్ల వయస్సులో కూడా పదును తగ్గని వాచకం, ఉత్సాహంతో పలు పౌరాణిక పద్యాలను శ్రావ్యంగా ఆలపించి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని గావించారు. ఈ కార్యక్రమంలో ఈ క్రింది పేర్కొన్న విశిష్ఠ రంగస్థల కళాకారులు పాల్గొని కొన్ని నాటకాలలోని పద్యాలను మధురంగా ఆలపించి వీనులవిందు చేశారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత యడ్ల గోపాలరావు (శ్రీకాకుళం) 'హరిశ్చంద్ర నక్షత్రకుడు'బీ గుమ్మడి గోపాలకృష్ణ (హైదరాబాద్) "శ్రీకృష్ణ రాయబారం" 'చెల్లియో చెల్లకో' మరియు 'జెండాపై కపిరాజు' జూనియర్ దుబ్బు వెంకట




సుబ్బారావు (వేటపాలెం) 'హరిశ్చంద్ర కాటిసీను' చిలువేరు శాంతయ్య (మధిర) 'చింతామణి భవానీ శంకరుడు' గుంటి రత్నశ్రీ (కడప) 'చింతామణి చింతామణి' షణ్ముఖి జయవిజయకుమార్ రాజు (తణుకు) 'శ్రీకృష్ణ తులాభారం నారదుడు' బడే శ్రీరాములు నాయుడు (పార్వతీపురం) 'గయోపాఖ్యానము అర్జునుడు' కొప్పర మంగాదేవి (పార్వతీపురం) 'హరిశ్చంద్ర వారణాసి' పలగాని ఫణి శంకర్ గౌడ్ (విజయవాడ) 'చింతామణి బిల్వమంగళుడు' తెలుగు కృష్ణ (మహబూబ్‌నగర్) 'శ్రీకృష్ణ రాయబారం–పడకసీను' కోట వనజ కుమారి (అనంతపురం) 'శ్రీ కృష్ణ తులాభారం–సత్యభామ' ఆరాధ్యుల నాగరాజు (తెనాలి) 'గయోపాఖ్యానము శ్రీకృష్ణుడు' నిమ్మగడ్డ సుగ్రీవుడు (నెల్లూరు) 'శ్రీరామాంజనేయ యుద్ధం– శ్రీ రాముడు' పద్యాలను పాడారు.

# అమరావతిలో తానా స్కాలర్‌షిప్‌ల పంపిణీ




తానా చేయూత ప్రాజెక్ట్ ద్వారా అనాథ మరియు పేద విద్యార్థులకు ధన సహాయం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి ప్రస్తుత సమన్వయకర్త మరియు తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి ఆధ్వర్యంలో మార్చి 19న మరో 160 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. అమరావతి ప్రాంతంలో జరిగిన ఓ కార్యక్రమంలో సుమారు 17 లక్షల రూపాయల ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ముఖ్య కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, మాజీ డీజీపీ మాలకొండయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పాతూరి నాగభూషణం, డాక్టర్ కే.ఆర్.కే ప్రసాద, అన్నపూర్ణ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు. నీలిమ వల్లేపల్లి, విష్ణు దోనేపూడి, శశికాంత్ వల్లేపల్లి కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ ఉపకార వేతనాలకు సహాయపడ్డారు.

# పశ్చిమ గోదావరి జిల్లాలో తానా ఐ క్యాంప్



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం, గుడ్లపల్లి గ్రామంలో రోటరీ హాస్పిటల్‌తో కలిసి సంయుక్తముగా మార్చి 19న మెగా ఐ క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 350 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ జోళ్ళు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన గ్రామ పెద్దలు తానా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి నాగ కొండలరావు అబ్బూరి స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమానికి గుడ్లపల్లి గ్రామ వాస్తవ్యులు నందకుమార్ ఆలూరి, తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి గుడే సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# విద్యార్థినికి రవి పొట్లూరి సహాయం




ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ పట్టణానికి చెందిన విద్యార్థిని రోషిని విజ్ఞప్తికి స్పందించి ఫిలడెల్ఫియా నగరానికి చెందిన తానా నాయకుడు రవి పొట్లూరి లాప్‌టాప్‌ను సహాయంగా అందించారు. స్థానిక మాజీ లైబ్రరీ ఛైర్మన్ గౌస్ మెయుద్దిన్ ద్వారా మార్చి 19వ తేదీన లాప్టాప్ అందచేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని రోషిని మట్లాడుతూ తనకి సహాయం చేసిన దాత రవి పొట్లూరి, అలాగే తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ మరియు ఆదరణ సమన్వయకర్త రవి సామినేనిలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

# తానా టెలీ ఆరోగ్య కేంద్రం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారం వారం టెలీ ఆరోగ్య కేంద్రం అనే నూతన సేవా కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రపంచంలో ఉండే అందరి తెలుగు వాళ్ళకి అందుబాటులో, వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన సలహాలు సూచనలకు ఏర్పాటు చేసారు. అమెరికా, యూకే మరియు ఇండియాలో పేరుగాంచిన ప్రముఖ వైద్యులతో ప్రతి ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు అంటే ఇండియా సమయం సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు ఆన్లైన్ జూమ్ కాల్‌లో ఫ్యామిలీ మెడిసిన్, ఇంటర్నల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, సైకాలజీ, క్రిటికల్ కేర్, న్యూరో క్రిటికల్ మరియు స్లీప్ మెడిసిన్‌కి సంబంధించిన ప్రముఖ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల నుకునేవారు eglobaldoctors.comలో తమ వివరాలతో పాటు కావాల్సిన సర్వీసెస్ కొరకు నమోదు చేయించువాలని తానా కోరింది.

# డల్లాస్‌లో తానా పుస్తకమహోద్యమం కార్యక్రమం

ఏప్రిల్ 02, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో డల్లాస్‌లో "పుస్తక మహోద్యమం" కార్యక్రమం ఘనంగా జరిగింది. స్వాతి కృష్ణమూర్తి మరియు వారి శిష్యబృందం "మా తెలుగు తల్లికి మల్లె పూదండ..." ఆలపించిన ప్రార్ధనా గీతంతో సభను ప్రారంభించారు. ప్రముఖ రచయిత, సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు, ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి గౌరవ అతిధులుగా పాల్గొన్న ఈ సభకు తానా పూర్వాధ్యక్షులు,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర అధ్యక్షత వహించారు. తానా పాఠశాల చైర్మన్ నాగరాజు నలజుల డాక్టర్ బీరం గారిని, తానా తెలుగు భాషా పరివ్యాప్తి కమిటి చైర్మన్ చినసత్యం వీర్నపు అత్తలూరి విజయలక్ష్మి గారిని సభకు పరిచయం చేశారు. టెక్సాస్ రాష్ట్రంలో తెలుగు భాష మాట్లాడేవారి సంఖ్య నానాటికి పెరుగుతుందని రాష్ట్ర అభివృద్ధికి వారి సహాయం మరువలేనిదని కొనియాడుతూ టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ 'గ్రెగ్అబ్బాట్ 'ఉగాది పర్వ దినం (ఏప్రిల్ 02) 'తెలుగు భాష మరియు వారసత్వ దినం' ప్రకటించినందులకు డాక్టర్ తోటకూర ప్రసాద్ గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




తానా పాఠశాల చైర్మన్ నాగరాజు నలజుల, తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ చైర్మన్ చినసత్యం వీర్నపు, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, చంద్రహాస్ మద్దుకూరి, అనంత్ మల్లవరపు, రమణ జువ్వాడి, మురళీ వెన్నం, డాక్టర్ తోటకూర ప్రసాద్, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, నాగరాజు నలజుల, చినసత్యం వీర్నపు, లెనిన్ వీర, డా. సుధా కలవగుంట, డా. ఊరిమిండి నరసింహారెడ్డి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, స్వర్ణ అట్లూరి, రాజేశ్వరి ఉదయగిరి, భాస్కర్ రాయవరం, డా. భానుమతి ఇవటూరి , లక్ష్మి పాలేటి, ఉమామహేశ్వరావు పార్నపల్లి (టాంటెక్స్ అధ్యక్షులు), వెంకట్ ములుకుట్ల, పరమేష్ దేవినేని, సాంబయ్య దొడ్డ, వెంకట ప్రమోద్, కళ్యాణి తాడిమేటి, వీర లెనిన్, లెనిన్ వేముల, డా. అరుణ జ్యోతి, వెంకట్ తాడిబోయిన మొదలైన పలువురు పురప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తానా టీమ్ స్క్వేర్ ఫండ్ రైజింగ్ ఈవెంట్








అమెరికాలో కష్టాల్లో ఉన్న తెలుగువారిని ఆదుకునేందుకు ఎల్లవేళలా సహాయాన్ని అందిస్తున్న తానా విభాగంలోని తానా టీమ్ స్క్వేర్ నిధులకోసం రాలేలో ఏప్రిల్ నెల 2022లో 5కే రన్ ఫండ్ రైజింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, టీమ్ స్క్వేర్ చైర్మన్ సురేష్ కాకర్లతోపాటు తానా నాయకులు పలువురు ఈ ఫండ్ రైజింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసిన తానా నాయకులు నాగ పంచుమర్తి, ట్రస్టీ పురుషోత్తం చౌదరి గుడే, మీడియా కోఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేనికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ ఈవెంట్‌కు నాయకత్వం వహించి, మిగిలిన ఈవెంట్ కోర్ టీమ్‌కి నాయకత్వం వహించిన రామ్




అల్లు, కేదార్ బడిశెట్టి, వెంకట్ కుర్ర, శాంతి చుండి, స్మిత, రమేష్ తుమ్మలపల్లి, శ్రీపాద కాసు, రాజేష్ యార్లగడ్డ, శ్రీధర్



గోరంటి, రాజు నడింపల్లి, రాజ్ కొల్లిపర, రాజేష్ యార్లగడ్డ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రాగన్ బోట్ ఫెస్టివల్‌లో తానా టీమ్ స్క్వేర్ వలంటీర్లు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లో ముఖ్య విభాగమైన తానా టీమ్ స్క్వేర్ నిధులకోసం వివిధ కార్యక్రమాల్లో నాయకులు, వలంటీర్లు పాల్గొంటున్నారు. ట్రయాంగిల్ ఏరియాలోని డ్రాగన్ బోట్ ఫెస్టివల్‌లో టీమ్ స్క్వేర్ నాయకులు, వలంటీర్లు పాల్గొని టీమ్ స్క్వేర్ చేస్తున్న కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. టీఎస్ గ్రూప్ టీమ్ స్ఫూర్తిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో టీమ్ స్క్వేర్ చైర్మన్ సురేష్ కాకర్లతోపాటు రామ్ అల్లు తదితరులు పాల్గొన్నారు.





# తానా కవితాలహరి





## ఏప్రిల్ 22-24, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహణలో ఏప్రిల్ 22వ తేదీ నుండి ఏప్రిల్ 24 వరకు వరుసగా మూడు రోజులు తానా కవితాలహరి కార్యక్రమం పండగలాగా జరిగింది. ఈ సారస్వత ఉత్సవాల ముగింపు రోజున తానా ప్రస్తుత అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, పూర్వ అధ్యక్షులు తాళ్ళూరి జయ శేఖర్, ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్, తానా ప్రధాన కార్యదర్శి వేమూరి సతీష్ ప్రసంగించారు. సాహిత్య వేదిక అంతర్జాతీయ సమన్వయకర్త శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ పరోక్ష నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో దేశవిదేశాల నుండి 75 మంది ఎంపిక చేశారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణాతో పాటు వివిధ ప్రాంతాల వారిని ఆహ్వానించామని నిర్వాహకులు ప్రకటించారు. కవితా రచన ప్రక్రియ సమాజ హితమే అభిమతంగా, సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగాలని, వర్ధిల్లాలి అని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి ఆకాంక్షించారు. సాంస్కృతిక వారసత్వం కాపాడటం, జాతిని జాగృతం చేయడంలో సాహితీవేత్తల పాత్ర ఎంతో ఉంటుందని తాళ్లూరి జయ శేఖర్ అన్నారు. తానా ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వం అన్ని రచనల్లోనూ ప్రతిఫలించాలి, గతాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తును సూచిస్తూ కవులు తమ రచనలు చేయాలని సలహా ఇచ్చారు. తెలుగు వికాసం కోసం మనస్ఫూర్తిగా కృషి చేస్తామని, తెలుగు భాషా సంస్కృతి సాంప్రదాయాల విస్తరణకు ఎక్కడ ఎవరు ముందుకొచ్చి సహకరిస్తామని వేమూరి సతీష్ తానా తరపున తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం ఐ.ఏ.యస్ అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. మూడో రోజు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మండపాటి శేషగిరిరావు ఉపన్యసించారు. విశిష్ట అతిథిగా సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల రావు హాజరయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖ అధికారి డాక్టర్ సుహాసిని, కళా వేదిక అధ్యక్షులు కత్తి మండ ప్రతాప్, అమెరికా వైద్యులు మహేష్ కుమార్ గారు ప్రత్యేక





ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. ముచ్చటగా మూడో రోజున ముగింపు సభలో కలిపే రాజ్ కుమార్, కొండ మోహన్, రామ రత్నమాల, డాక్టర్ యం.ఎన్. బృంద, డాక్టర్ ఒలేటి ఉమా సరస్వతి, నామాని సుజనాదేవి, నారాయణ డి.వి.వి.ఎస్, వి.పద్మావతి, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, మంజీత రాణి, దరిపల్లి స్వరూప గారు, రవీంద్ర నుటెంకి, సత్య పూర్ణిమ, ఇంజపురి వసంత, జె.వి. చెవూరి, మాడ్గుల ఆదినారాయణ శాస్త్రి, కంచం విజయ కుమారి, బి.వి.రాణి, ఎస్ వి రమేష్ కుమార్, జ్యోతి మువ్వల, పంద్రంగి శారద, శశిబాల ఇలా ఎందరెందరో కవితాలహరి ఒకటి రెండు మూడు రోజులు రచనా నిపుణతలు ఎగసెగసి ప్రపంచ సాహిత్య వేదిక ఎంతగానో అలరించాయి.

తొలిరోజున శ్రీయుతులు మురహర రావు ఉమాగంధి, గోపిశెట్టి శ్రీధర్, జడా సుబ్బారావు, జంధ్యాల శరత్ బాబు, యస్.రత్నలక్ష్మి, కె.వీణారెడ్డి, రమాదేవి కులకర్ణి, నీరజా దేవి గుడి , శ్రీధర్ రెడ్డి బిల్లా, జయశ్రీ అన్నమరాజు, ఎంవీఎల్ఎస్ సరస్వతి, సింహాద్రి శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరి యాళ్ళ, పత్తెం వసంత, పోచిరాజు వెంకట పద్మజ, అనిల్ కొమ్మినేని, అంజలి, పోచం సుజాత, మోటూరి నారాయణరావు, నల్లబాటి రాఘవేంద్రరావు, ఆకుల రఘురామయ్య, కుప్పలి వెంకట రాజారావు, వాల్మీకి శ్రీనివాసులు, పానుగంటి శ్రీనివాస్ రెడ్డి,కె.యల్. కామేశ్వరరావు, మారం రెడ్డి గోపాల్ రెడ్డి, చంద్రకళ దీకొండ, బందకవి శ్రీనివాస రామారావు... ఎందరెందరో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, హరియాణాలతో పాటు అమెరికా, మస్కట్, మరెన్నో ప్రదేశాల నుంచి కవి వాణి వినిపించారు.

2వ రోజున డాక్టర్ మురహరిరావు ఉమాగాంధీ, వెంకటేష్ కిలారు, శిరీష ఊటూరి, తుమ్మల కల్పనా రెడ్డి, కుమ్మరి బిక్షపతి, గురజాపు శ్రీరామకృష్ణ, పసుపులేటి నాగమల్లిక, శిరశినహాల్ శ్రీనివాసమూర్తి, దాకరపు బాబూరావు, కె.ఎల్.సరోజరెడ్డి, కోరాడ అప్పలరాజు, వెంకు సనాతని, పి.వి.వి.ఎన్. రాజకుమారి, వెలిదండి సుమలత, అవ్వారి ఉమాభార్గవి, బండారి సుజాత, గుండాల రాకేష్, అరుణ పెనుమంట్ర, బండిరాజుల శంకర్, మొహమ్మద్ అఫ్సర వలీషా, గాదేపల్లి మల్లికార్జునుడు, సాలిపల్లి మంగామణి, కల్వల రాజశేఖర రెడ్డి, పెద్ది భరత్, శిష్టు సత్యరాజేష్, సామల శశిధర్ రెడ్డి, పోకూరి చంద్రశేఖర్, యనమదల శ్రీదేవి – కవితా పతనాల పరంపర పలు భావానుభవాల మాలికగా నిలిచింది.

# తానా మాతృదినోత్సవ వేడుకలు



తెలుగు లిటరరీ కల్చరల్ అసోసియేషన్ (టి.ఎల్.సి.ఎ), ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూయార్క్ విభాగం ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు మే 1న ఘనంగా నిర్వహించారు. మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వేడుకలలో సుమారు 300 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. మహిళల నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షో, ర్యాఫుల్ బహుమతులు, వంటల పోటీలు మరియు ఆట పాటల వంటి సరదా కార్యక్రమాలు అందరినీ ఆహ్లాదపరిచాయి. సాధన పైళ్ల, నీలిమ విదియాల, మమతా రెడ్డి, డాక్టర్ భారతి రెడ్డి మరియు కల్పన వనమ ఫ్యాషన్ షో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ మాతృ దినోత్సవ వేడుకలలో తెలుగు సినీ సీనియర్ నటి గీత, నార్త్ హెంప్ స్టెడ్ టౌన్ క్లర్క్ రాగిణి శ్రీవాత్సవ, అసిస్టెన్స్ కమ్యూనిటీ సేవల అసిస్టెంట్ కమీషనర్ హ్యారీ బ్రార్, లాంగ్ ఐలాండ్ భారతీయ సంఘం అధ్యక్షులు బీనా సభాపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరికి టి.ఎల్.సి.ఎ మరియు తానా న్యూయార్క్ విభాగం కార్యవర్గ సభ్యులు గౌరవ సత్కారం చేసారు. తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం ఛైర్మన్ కృష్ణ మద్దిపట్ల ఆహుతులనుద్దేశించి ప్రసంగించగా, అధ్యక్షులు జయప్రకాశ్ ఇంజపూరి టి.ఎల్.సి.ఎ కి ఎప్పుడూ తోడు నీడలా ఉంటూ సాయం చేస్తున్న స్థానిక మహిళానేతలను ఘనంగా సన్మానించారు. టి.ఎల్.సి.ఎ కార్యవర్గ సభ్యులకు రాగిణి శ్రీవాత్సవ అనులేఖనం అందించడం విశేషం. టి.ఎల్.సి.ఎ నుంచి మాధవి కోరుకొండ, సుధా రాణి మన్నవ మరియు అరుంధతి అడుప,





అలాగే తానా న్యూయార్క్ విభాగం నుంచి శిరీష తూనుగుంట్ల, దీపిక సమ్మెట, సుచరిత అనంతనేని, యమున మన్నవ, మరియు శైలజ చల్లపల్లి మదర్స్ డే ప్రత్యేకంగా ఈ వేడుకలను పక్కా ప్రణాళికతో ఘనంగా ఏర్పాట్లు చేసి నిర్వహించారు. అలాగే తానా, టి.ఎల్.సి.ఎ మిగతా కార్యవర్గ మరియు బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు డాక్టర్ పూర్ణ అట్లూరి, డాక్టర్ జగ్గారావు అల్లూరి, ఉదయ్ కుమార్ దొమ్మరాజు, నెహ్రూ కఠారు, సుమంత్ రామిశెట్టి, దిలీప్ ముసునూరు తదితరులు మాతృ దినోత్సవ వేడుకలలో పాల్గొని తమ సహాయసహకారాలు అందించారు. ప్రముఖ గాయని, వ్యాఖ్యాత దీప్తి అమ్మలకు సంబంధించి ప్రత్యేకంగా పాటలు పాడి అలరించారు.

## తానా మదర్స్ డే... చీరల పంపిణీ



తానాలో ముఖ్య భూమిక పోషిస్తున్న, కొత్తగూడెం పట్టణ వాస్తవ్యులు మిట్టపల్లి పాండు రంగారావు కుమార్తె, శిరీష తన తండ్రి పురిటిగడ్డ లింగగూడెంలో, తానా మదర్స్ డే కార్యక్రమంలో భాగంగా, 300 మంది మాతృమూర్తులకు చీరెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వెంకట రమణ, టిఆర్ఎస్ నాయకులు చీకటి రామారావు, దారా అప్పారావు, మిట్టపల్లి పాండు రంగారావు, మిట్టపల్లి మురళి, మిట్టపల్లి రాంబాబు, పాండురంగారావు శ్రీమతి పాల్గొన్నారు.

# సురభి కళాకారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు

'తానా' ఫౌండేషన్ ఆధ్వర్యంలో సురభి థియేటర్ కళాకారుల కుటుంబాలకు చెందిన 14 మంది విద్యార్థులకు, 6 గురు డిగ్రీ చదువుతున్న పేద విద్యార్థులకు తానా చేయూత స్కాలర్‌షిప్‌లను అందజేశారు. సురభి థియేటర్ కళాకారులు, వారి పిల్లలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, చేయూత స్కాలర్‌షిప్ సమన్వయకర్త శశికాంత్ వల్లేపల్లి, క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ కలిసి



తానా ఫౌండేషన్ తరపున వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

# తానా క్రికెట్ ఛాంపియన్‌షిప్‌కి టైటిల్ స్పాన్సర్‌గా ఏజి ఫిన్ టాక్స్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా 'తానా' మొదటిసారిగా జాతీయ స్థాయిలో క్రికెట్ ఛాంపియన్ షిప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా షార్లెట్‌లో అపలాచియన్ రీజియన్ లెవెల్ టోర్నమెంట్ తానా ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ తానా క్రికెట్ ఛాంపియన్షిప్‌కి జాతీయ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడానికి ఏజి ఫిన్ టాక్స్ అధినేత అనిల్ గ్రంధి ముందుకు వచ్చారు. దీంతో ఈ జాతీయ టోర్నమెంట్ ని మున్ముందు 'తానా–ఏజి ఫిన్ టాక్స్ క్రికెట్ కప్ 2022' గా నామకరణం చేసినట్లు తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ తెలిపారు. అమెరికా అంతటా వివిధ రీజియన్ల స్థాయిలో, చివరిగా జాతీయ స్థాయిలో నాకౌట్ ఫార్మాట్లో 'తానా – ఏజి ఫిన్ టాక్స్ క్రికెట్ కప్ 2022' పేరుతో ఈ జాతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. జాతీయ స్థాయి ఫైనల్స్ విజేతలకు మరియు రన్నర్స్ జట్లకు ఏజి ఫిన్ టాక్స్ ప్రైజ్ మనీ అందజేస్తారు.

# షార్లెట్‌లో తానా క్రికెట్ పోటీలు



షార్లెట్‌లోని రాబర్ట్ స్మిత్ పార్క్ క్రికెట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అపలాచియన్ రీజియన్ కిక్ ఆఫ్ టోర్నమెంట్‌తో తానా జాతీయ స్థాయి క్రికెట్ ఛాంపియన్షిప్ అంగరంగ వైభవంగా ప్రారంభ మైంది. దీనికి కర్త, కర్మ, క్రియ తానా అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి అనే చెప్పాలి. ఎందుకంటే సుమారు నెలన్నర పాటు ప్లానింగ్, స్పాన్సర్షిప్ సేకరణ, లాజిస్టిక్స్ మొదలగు విషయాలలో పకడ్బందీగా ఉండి ఏప్రిల్ 23, 24, 30 తారీఖుల్లో అనుకున్నది అనుకున్నట్టుగా టోర్నమెంట్‌ని విజయవంతంగా పూర్తిచేశారు. 12 జట్లు, 163 మంది ఆటగాళ్లు, 3654 రన్స్, 1 సెంచరీ, 158 వికెట్స్, 2233 బాల్స్, 31 నోబాల్స్, 197 వైడ్లు, 364 ఫోర్లు, 208 సిక్సులు, 14 అర్ధ సెంచరీలు, 112 క్యాచ్లు, 8 రనౌట్లు, 19 డకౌట్లుతో కూడిన ఈ అపలాచియన్ రీజియన్ టోర్నమెంట్ అందరినీ ఆకట్టుకుంది. అట్లాంటా నుంచి తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, అటు మిసిసిప్పి నుంచి ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ, ఒహాయో నుంచి రవి సామినేని, శ్రీని యలవర్తి, శివ చావా, స్థానిక అపలాచియన్ రీజియన్ నాయకత్వం శ్రీనివాస్ చందు గొర్రెపాటి, పురుషోత్తమ చౌదరి గుదె, ఠాగూర్ మల్లినేని, రాజేష్ యార్లగడ్డ, వేణు చావా, వినోద్ కాట్రగుంట తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ట్రోఫీ డిస్ట్రిబ్యూషన్ సెరిమోనీ కార్యక్రమంలో భాగంగా తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ అపలాచియన్ రీజియన్ టోర్నమెంట్ జరిగిన మూడు రోజులు నుంచి, అలాగే అంతకుముందు ప్లానింగ్, లాజిస్టిక్స్‌లో బ్లడ్ పెట్టి మరీ పని చేసిన ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి, ఈవెంట్ కోఆర్డినేటర్స్ వెంకీ అడుసుమిల్లి, అశ్విన్ యడ్లపల్లి, శ్రీధర్ పెళ్లూరు, లక్ష్మీపతి జూలపల్లి, అలాగే వాలంటీర్స్ సుధీర్ బొల్లం, శ్రీనాధ్ గింజుపల్లి, సాయి కిలారు, ప్రణయ్ రెడ్డి మైనంపాటి, రవి బొజ్జ, యశ్వంత్ బాగం, సతీష్ నాగభైరవ, బాల నల్లపనేని తదితరులందరినీ అభినందించడం ఆకట్టుకుంది. తానా నాయకత్వం ట్రోఫీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫీనిక్స్ సీసీ రన్నర్స్ జట్టుకి 750 డాలర్ల క్యాష్ ప్రైజ్, ట్రోఫీ, విజేతలైన బిందాజ్ బాయ్స్ జట్టుకి 1500 డాలర్ల క్యాష్ ప్రైజ్, ట్రోఫీ అందించారు. ఈ సందర్భంగా బిందాజ్ బాయ్స్ జట్టు 500 డాలర్లను తిరిగి తానా ఫౌండేషన్‌కి డొనేట్ చేయడం ఆకట్టుకుంది.

# షార్లెట్‌లో వనభోజనాలు




నార్త్ కరోలినా రాష్ట్రం, షార్లెట్‌లోని గ్రీన్మ్యానర్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. షార్లెట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వనభోజనాల కార్యక్రమంలో సంప్రదాయ వంటకాలతో అందరినీ ఆకట్టుకున్నారు. సుమారు 300 మంది పాల్గొని చాలారోజుల తర్వాత ఔట్డోర్ ఈవెంట్లో సందడి చేసారు. అరిసెలు, బూరెలు, పూర్ణాలు, ఉలవచారు వంటి వివిధ పసందైన రకరకాల వంటకాలను అతిధులకు వడ్డించారు. పిల్లలకు రాఫుల్, బింగో వంటి సరదా గేములు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. వనభోజనాల కార్యక్రమానికి వచ్చిన తెలుగు వారు అందరూ కలిసి ఒక రోజంతా ఆహ్లాదంగా గడిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ పంచుమర్తి, పురుషోత్తం చౌదరి, ఠాగూర్ మల్లినేని తదితరులు పాల్గొన్నారు.



# షార్లెట్‌లో తానా మదర్స్ డే వేడుకలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' అపలాచియన్ ప్రాంతంలోని చార్లెట్ నగరంలో మే 6న నిర్వహించిన మదర్స్ డే సెలబ్రేషన్స్ అమ్మకు నీరాజనం పలికాయి. తానా ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి మరియు విమెన్ ఎంపవర్మెంట్ ఛైర్ మాధురి ఏలూరి ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్ కి 400 మందికి పైగా మహిళలు హాజరయ్యారు. వర్జీనియా నుంచి అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఫ్యాషన్ మోడల్ చైతన్య పోలోజు అందరితో కలివిడిగా తిరుగుతూ కార్యక్రమానికి వన్నె తెచ్చారు. అబ్బుర పరిచిన సోలో మరియు గ్రూప్ నృత్యాలు, స్కిట్లు, ఫ్యాషన్ షో, ఆట పాటలు ఇలా ప్రతి ఒక్క కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. తెలుగు సినీ గాయని సత్య యామిని తన పాటలతో ప్రేక్షకులందరినీ ఉర్రూతలూగించింది. బాహుబలి, అఖండ, ఆలా వైకుంఠపురంలో, వకీల్ సాబ్, రాధే శ్యామ్, అరవింద సమేత వంటి తాజా చిత్రాలలోని మెలోడీస్‌తో అబ్బురపరిచింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన మధు నెక్కంటి సమయాను సందార్భంగా పదునైన సంభాషణలతో వ్యవహరిం చారు. తానా అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ





పంచుమర్తి పరలోకంలో ఉన్న తన మాతృమూర్తితో గత అనుభవాలను పంచుకున్నారు. దీంతో కార్యక్రమానికి విచ్చేసిన అమ్మలందరూ వేదిక పైకి వచ్చి మేమున్నామంటూ మనో స్థయిర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా అమ్మల అమ్మలకు ప్రత్యేకంగా అంటూ నాగ పంచుమర్తి కుటుంబం సమర్పించిన రాఫుల్ బహుమతులు అందించారు. గోల్డ్ కాయిన్స్, డైమండ్ రింగ్స్, ఖరీదైన చీరలతో గ్రాండ్ ర్యాఫుల్ బహుమతులతోపాటు, రిటర్న్ గిఫ్ట్ మరియు సర్ప్రైజ్ గిఫ్ట్ బాక్సులతో మహిళలు ఆనందంగా కనిపించారు. షాపింగ్ స్టాల్స్ మహిళ లను బాగా ఆకట్టుకున్నాయి. ఈ తానా మదర్స్ డే సెలబ్రేషన్స్‌ని మహిళలకు ప్రత్యేకంగా ముఖాముఖీగా అత్యంత ప్రణాళికా బద్ధంగా నిర్వహించిన తానా అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి మరియు విమెన్ ఎంపవర్మెంట్ ఛైర్ మాధురి ఏలూరిలను ఆహుతులందరూ అభినందిం చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన శ్రీనాధ్ గింజుపల్లి, ఉపేంద్ర సాయిరాం కిలారు, రమ్య పెద్ది, సౌమ్య శ్రీ, దీప్తి నన్నపనేని, స్వప్న కొల్లూరు, పద్మ నున్న, పల్లవి కొల్లిపర, దీప ఉప్పల, మంజూష పూనాటి, మణి కొట్టె, శిరీష అనుముకొండ, విజయ నెల్లి, విజయ ఒగ్గు, నీలిమ దేవినేని, వసంత కావూరి, ప్రదీప్తి, సౌజన్య బండ్లమూడి, ప్రణితారెడ్డి, వాణి గొర్రెపాటి, ఉషారాణి, ఝాన్సీ, జ్యోత్స్న, పద్మజ కొమ్మినేని, రూప తలశిల, వినీషా సాదినేని మరియు ఆహుతులకు కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమాన్ని ముగించారు.

www.tana.org

# న్యూజెర్సీలో తానా మదర్స్ డే సెలబ్రేషన్స్




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో న్యూజెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి. మే 6న స్థానిక ఈ హెూటెల్ బ్యాంక్వెట్ అండ్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో నిర్వహించిన సెలబ్రేషన్స్‌కి దాదాపు 700 మందికిపైగా కుటుంబ సమేతంగా హాజరయ్యారు. తానా న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ వంశీ వాసిరెడ్డి ఆధ్వర్యంలో తానా న్యూజెర్సీ కార్యవర్గం మదర్స్ డేని చాలా గ్రాండ్‌గా నిర్వహించింది. స్థానిక తానా నాయకులు లక్ష్మీ దేవినేని, రాజా కసుకుర్తి, సమన్వయకర్తలు శివానీ తన్నీరు, బిందు లక్ష్మి ప్రసన్న, రామక్రిష్ణ వాసిరెడ్డి, రత్న ముల్పూరి తోడ్పాటు అందించారు. వంశీ స్వాగతోపన్యాసంలో భాగంగా అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు తెలపగా, ప్రార్థనా గీతంతో కార్యక్రమం మంగళకరంగా ప్రారంభమైంది. అమ్మను కీర్తిస్తూ పాడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, షాపింగ్ స్టాల్స్, ఫోటో బూత్ మరియు ర్యాఫుల్ బహుమతులు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లల కొరకు ప్రత్యేకంగా నిర్వహించిన సరదా ఆటలు వారిని ఆహ్లాద పరిచాయి. మహిళలు స్టాల్స్ లో తమకు ఇష్టమైన షాపింగ్ చేస్తూ కనిపించారు. తెలుగు సినీ నటి పూజ ఝవేరి ప్రత్యేక నృత్య ప్రదర్శనతో కార్యక్రమానికి ఊపు తెచ్చింది. కొందరు మహిళలు హుషారుగా తమ కట్టూ బొట్టూ ప్రదర్శిస్తూ నిర్వహించిన ఫ్యాషన్ షోతో అందరి మన్ననలు పొందారు. ప్రముఖ గాయని సుమంగళి తన సుమధుర గీతాల ఆలాపనతో అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం తానా పాఠశాల కార్యక్రమానికి విశేష సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులుగా డైమండ్ రింగ్స్, చీరలు అందజేశారు. అలాగే ఆహుతులందరికీ రిటర్న్ గిఫ్ట్స్ అందజేశారు. తెలుగు వారి అభిరుచులకు తగ్గట్టు రుచికరమైన భోజనాలను బిర్యానీ జంక్షన్ రెస్టారెంట్ వారు ఏర్పాటు చేశారు.

తానా మదర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎడిసన్ నగర మేయర్ శామ్ జోషి, టీవీ 5 సీఈఓ శ్రీధర్




చిల్లర మరియు ఉపేంద్ర చివుకుల ప్రసంగాల అనంతరం తానా కార్యవర్గం వారిని ఘనంగా . ఈ కార్యక్రమానికి ఎన్నారై స్ట్రీమ్స్, అవాన్స ఐటీ సొల్యూషన్స్, న్యూయార్క్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉషా కృష్ణ కుమారి, హాల్మార్క్ గ్లోబల్, ఆప్టివ కార్ప్, మూవర్స్.కామ్, అస్త్ర సర్వీసెస్, రవి పొట్లూరి మరియు వైరా జువెలర్స్ సమర్పకులు. వివిధ నగరాల నుంచి ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన తానా నాయకులలో జయ్ తాళ్లూరి, నిరంజన్ శృంగవరపు, వెంకట రమణ యార్లగడ్డ, సతీష్ వేమూరి, హరీష్ కోయ, అశోక్‌బాబు కొల్లా, మురళి తాళ్లూరి, హితేష్ వడ్లమూడి, శ్రీని యలవర్తి, శ్రీనివాస్ ఉయ్యూరు, సునీల్ కోగంటి, శ్రీకాంత్ పోలవరపు, రవి సామినేని, సుమంత్ రామిశెట్టి, విశ్వనాథ్ నాయునిపాటి, రమాకాంత్ కోయ, శ్రీనివాస్ ఓరుగంటి, విద్య గారపాటి, రవి, శేఖర్ బొల్లిన, సతీష్ మేక, కిరణ్ కొత్తపల్లి, సతీష్ తుమ్మల, భాస్కర్ మలినేని, లక్ష్మణ్ పర్వతనేని, కిశోర్, పద్మజ బెవర, అనిత మన్నవ ప్రముఖులు.

ఇంత చక్కని ఆహ్లాదకరమైన కార్యక్రమం ద్వారా మాతృమూర్తుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా మదర్స్ డే నిర్వహించిన న్యూజెర్సీ తానా నాయకత్వాన్ని ఆహుతులందరూ అభినందించారు. చివరిగా స్పాన్సర్స్, తానా లీడర్షిప్, మీడియా మరియు ఆహూతులకు తానా న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ వంశీ వాసిరెడ్డి ధన్యవాదాలు తెలిపి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## అమీనాపురంలో తానా మెగా ఐ క్యాంపు (కృష్ణా జిల్లా)



ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, అమీనాపురం గ్రామం నందు ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ మరియు విజయవాడ రోటరీ హాస్పిటల్ సంయక్తముగా మే 22వ తేదీన మెగా ఐ క్యాంపు నిర్వహించారు. మూడు వందల మందికి పైగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమీనాపురం గ్రామ పెద్దలు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ మెగా ఐ క్యాంపు కార్యక్రమానికి అనిత యెర్నేని స్పాన్సర్ చెయ్యడం జరిగినది. తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి గుడే ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# తానా 'అమ్మ నాన్న సంబరాలు'




మే 22న ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఆధ్వర్యంలో 'అమ్మ నాన్న సంబరాలు' అనే ఆన్‌లైన్ సమావేశం జరిగింది. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ఆన్‌లైన్ లో శ్రోతల్ని, మిత్రులని, విశిష్ట అతిథులని ఆహ్వానిస్తూ స్ఫూర్తిదాయకంగా తన అధ్యక్షోపన్యాసం చేశారు. డాక్టర్ ఉమా ఆరమండ్ల కటికి సారథ్యంలో సభ సందేశాత్మకంగా సాగింది. ఈ ఆన్‌లైన్ సమావేశంలో విశిష్ట అతిథిగా తెలుగు ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. అమ్మా నాన్నల త్యాగ నిరతినీ, గొప్పతనాన్నీ కవితాత్మకంగా తన కవితలతో మనసులు కదిలించే విధంగా వివరించారు. మానవత్వపు విలువలు ఆవిష్కరించి అమ్మా నాన్నల దివ్యత్వాన్ని అద్భుతంగా విడమరిచారు. ప్రముఖ రచయిత్రి, భాషావేత్త, విద్యావేత్త డాక్టర్ శారదాపూర్ణ శొంఠి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. భారతీయ, తెలుగు సాహిత్యంలో అనేక సంఘటనలు వివరిస్తూ ప్రస్తుత కాలంలో తర్వాతి తరాలకి విలువలు అందించటంలో తల్లి దండ్రులదే అధిక బాధ్యత అన్నారు. యువతరం వ్యక్తిత్వ వికాసంలో ఇటువంటి సమావేశాలు ముఖ్యమైన పాత్ర వహిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్న తానా సంస్థని, కార్యవర్గాన్నీ అభినందించారు. ఈ సమావేశంలో విజయ యలమంచిలి, శారద సొంటి, నిరంజన్ శృంగవరపు, జయ్ తాళ్లూరి, సతీష్ వేమూరి, శ్రీనివాస్ కూకట్ల, శ్రీరామ్ సొంటి, లోహిత, కళారాణి కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

# న్యూయార్క్‌లో 'తానా పాఠశాల' వార్షికోత్సవం –2022







**మే 26, 2022**

ఉత్తర అమెరికా తెలుగు సంఘ 'తానా' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తానా పాఠశాల" న్యూయార్క్ నగర విభాగం 'పాఠశాల వార్షికోత్సవం' మే 26వ తేదీ సంకెన్ మెడో పార్కులో ఘనంగా జరిగింది. దాదాపు 100 మంది పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆహుతులు పాల్గొన్న ఈ వార్షికోత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. తానా సంస్థ న్యూయార్క్ ఆర్‌విపి దిలీప్ కుమార్ ముసునూరు, పాఠశాల న్యూయార్క్ నగర ప్రధాన నిర్వాహకురాలు, ఉపాధ్యాయులు శ్రీమతి కృష్ణవేణి కొండమడుగుల, హేమలత బొర్రా, లాస్య రెడ్డి మరద మరియు రమ్యప్రభ బొందలపాటి నిర్వహణలో సాగిన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి 'తానా' సంస్థ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు పిల్లలకు, ఉపాధ్యాయులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. తానా పాఠశాల అధ్యక్షులు నాగరాజు నలజుల, తానా సంస్థ మాజీ అధ్యక్షులు జయ శేఖర్ తాళ్ళూరి పాఠశాల నిర్వాహకులకు ప్రత్యేక అభినందనల సందేశాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తానా సంస్థ సీనియర్ నాయకులు, తెలుగు భాషా ప్రేమికులు పోలవరపు రాఘవ రావు గారు, తిపిర్నేని తిరుమల రావు గారు, తానా సంస్థ ట్రస్టీ మెంబరు సుమంత్ రాంశెట్టి, తానా తెలుగు బాషా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు హరిశంకర్ పాల్గొని ప్రసంగించారు. పిల్లలకు ప్రశంసా

పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం
Paatasala Inc., A 501 C (3) Certified Non-Profit Organization

పత్రాలు అందజేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న పిల్లలు పలు బహుమతులను గెలుచుకున్నారు. అలాగే తెలుగు పద్యాలు, శ్లోకాలు చదివి ఆహుతులని అలరించారు. వందేమాతర గీతం, జనగణమన గీతం ఆలపించి ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా తానా పాఠశాల ఆహ్వానాన్ని అందుకుని విచ్చేసిన టి.ఎల్.సి.ఏ అధ్యక్షులు జయప్రకాష్ ఇంజపూరి, ఉపాధ్యక్షులు నెహ్రు కటారు ప్రసంగించి పాఠశాల ఉపాధ్యాయు లను, పిల్లలను అభినందించి బహుమతులు, ప్రసంశాపత్రాలు అందచేశారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన నారాయణ రెడ్డి బొందలపాటి, సునీల్ చల్లగుల్ల, కలీం, రజిత కల్లూరి, అట్లూరి లావణ్య, వల్లూరి గిరి, రాజేష్ మద్దిపట్ల, సాయికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# మిన్నియాపోలిస్‌లో తెలుగు పిల్లల ఆట పాట








తానా నార్త్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో మిన్నియా పోలిస్‌లో తెలుగు పిల్లల ఆట-పాట ఘనంగా జరిగింది. తానా నార్త్ సెంట్రల్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమములో 125 మందికి పైగా తెలుగు వారు పాల్గొని సరదాగా గడిపారు. మిస్ టైనీ మిన్నెసొటా ఎర్త్‌గా సెలెక్ట్ అయిన జాన్వీని, పజిల్ సాల్వింగ్ లో అద్భుత ప్రతిభ కనపరుస్తున్న రయిరత్ పేటేటిని అందరి సమక్షంలో అభినందనలు తెలియజేశారు. తానా పాఠశాల ద్వారా తెలుగు నేర్చుకుంటూ తమ మొదటి సంవత్సరం విజయవంతముగా పూర్తి చేసిన కొంతమంది విద్యార్థులకు పాఠశాల సర్టిఫికెట్లను, మెడల్స్‌ను అందచేయటం జరిగింది..

కార్యక్రమంలో తానా తరుపున రీజినల్ కో ఆర్డినేటర్ సాయి బొల్లినేని, మినియాపోలిస్ టీమ్ స్పోర్ట్స్ చైర్ రామ్ వంకిన, యూత్ లీడర్‌షిప్ ప్రమోషన్ చైర్ వెంకట్ జువ్వ, తానా కేర్స్ చైర్ వేదవ్యాస్ అర్వపల్లి, పాఠశాల ఏరియా చైర్ నాగరాజు మాలెంపాటి, పాఠశాల కోచైర్ సురేష్ బొర్రా తదితరులు పాల్గొన్నారు.

# జొన్నవిత్తులను సన్మానించిన తానా, టాంటెక్స్

డల్లాస్ మెట్రో ఏరియాలో ఫ్రిస్కో నగరంలో ఉన్న కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్)లు సంయుక్తంగా "యజ్ఞేశ్వర శతకము" పద్యగాన మహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాయి. ముందుగా దేవాలయ చైర్మన్ డా. వెలగపూడి ప్రకాశరావు తెలుగు వేదకవి, సినీగీత రచయిత జొన్నవిత్తులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని, మహా విద్వత్తు వున్న కవి, రచయిత డల్లాస్ రావడం మన అదృష్టమని, వారిని దేవాలయం తరపున ఘనంగా ఆహ్వానిస్తున్నాను అని అన్నారు. డల్లాస్-ఫోర్ట్ వర్త్ తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన సాహితీ ప్రియులందరికీ సాదర స్వాగతం పలికారు. తానా పూర్వ అధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర ఈ సభకు అధ్యక్షత వహించగా ఆచార్య డా. పుదూర్ జగదీశ్వరన్ ప్రత్యేక అతిథిగా యజ్ఞేశ్వర శతక సమీక్షకులుగా చక్కని విశ్లేషణ చేశారు. తెలుగు కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు సకల దేవతా మూర్తులు కొలువైనటువంటి పవిత్ర కార్యసిద్ది హనుమాన్ దేవాలయంలో తనకు దైవదర్శనం ఒక దివ్యమైన అనుభూతినిచ్చింది అని, ప్రకాశరావు హిందూ మతం, ధర్మం కోసం చేస్తున్న కృషి, తపన చాలా గొప్పవని అభినందించారు. జొన్నవిత్తులని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) కార్యవర్గ బృందం శాలువా, జ్ఞాపిక ఇచ్చి, 21వ శతాబ్దపు శతక సార్వభౌమ" అనే బిరుదుతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్ తోటకూర, డా. పుదూర్ జగదీశ్వరన్, శ్రీకాంత్ పోలవరపు, సతీష్ కొమ్మన, చినసత్యం వీర్నపు, సతీష్ బండారు, భానుమతి ఇవటూరి, సత్యన్ కళ్యాణ్ దుర్గ్, లెనిన్ వేముల, అనంత్ మల్లవరపు, వెంకట్ ములుకుట్ల, లోకేష్ నాయుడు కొణిదల, డా. ఊరిమిండి నరసింహా రెడ్డి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, డా. ప్రకాశరావు వెలగపూడి, లెనిన్ వీర, విజయ్ కొల్లపనేని, కృష్ణమోహన్ రెడ్డి, వెంకట్, డా. రతీరెడ్డి, సాగర్ అండవోలు, చంద్రహాస్ మద్దుకూరి, పాలేటి లక్ష్మి, కళ్యాణి తాడిమేటి తో సహా ఎంతో మంది భాషాభిమానులు పాల్గొన్నారు.



# ‘తనికెళ్ళ భరణితో తానా ముఖాముఖి’






తానా ఆధ్వర్యంలో స్థానిక ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సహకారంతో అర్వింగ్‌లోని మైత్రీస్ బాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన “తనికెళ్ళ భరణితో ముఖాముఖి” కార్యక్రమం క్రిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య విజయవంతమైంది. తానా డాలస్, ఫోర్ట్ వర్త్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన సభకు విచ్చేసిన భాషాభిమానులకు, ముఖ్యఅతిథి తనికెళ్ళ భరణికి స్వాగతం వలుకగా, డా. నల్లూరి ప్రసాద్ భరణికి పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. తానా పూర్వాధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్ సభకు అధ్యక్షత వహించి, భరణి తన వృత్తి జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు, ఒడిదుడుకులు, కష్ట సుఖాలు చవిచూశారన్నారు. దాదాపు 2:30 గంటలకు పైగా ఉత్సాహంగా సాగిన కార్యక్రమంలో ప్రేక్షకులు అడిగిన అనేక ప్రశ్నలకు ఓర్పుగా, నేర్పుగా, వినోదాత్మకంగా తనికెళ్ళ భరణి సమాధానాలిచ్చారు. అవలీలగా అవధానాలు చేయగల్గే స్థాయికి చేరుకున్న యువకుడు, ఆస్టిన్ నగరవాసి అవధాని గన్నవరం లలిత్ ఆదిత్య భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమం చివర్లో తానా, టాంటెక్స్ సంస్థల నాయకులు తనికెళ్ళ భరణిని “బహుముఖ కళావల్లభ” అనే బిరుదుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం విజయవంతం గావడానికి ఆర్థిక, హార్దిక సహకారం అందించిన లోకేష్ నాయుడు కొణిదల, డా. ప్రసాద్ నల్లూరి, గిరి గోరంట్ల, వెంకట్ బొమ్మా, సతీష్ మండువ, కుమార్ నందిగం, కృష్ణమోహన్ దాసరి, రవీంద్ర చిట్టూరి, అనంత్ మల్లవరపు, చంద్రహాస్ మద్దుకూరి, చలపతి కొండ్రగుంట లకు, మైత్రీస్ ఇండియన్ రెస్టారెంట్ యాజమాన్యానికి, ప్రసారమాధ్యమాలకు, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘానికి, భాషాభిమానులకు తానా డాలస్, ఫోర్ట్ వర్త్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అధ్యక్షుడు ఉమా మహేష్ పార్నపల్లి సభకు విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# తానా తెలుగు తేజం భాషా పటిమ పోటీలు




## జూన్ 4, 2022

'తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ' ఆధ్వర్యంలో జూన్ 4, 5 తేదీలలో జూమ్‌లో 'తానా తెలుగు తేజం పోటీలు' నిర్వహించడం జరిగింది. తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ చైర్మన్ చినసత్యం వీర్నపు పోటీలు ప్రారంబించి, ఈ పోటీలు కార్యరూపం దాల్చడానికి డా. ప్రసాద్ తోటకూర మదిలోనుంచి పుట్టిన ఆలోచనని, అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన చొక్కాపు వెంకటరమణ, డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ పోటీలు నిర్వహించడానికి దాతలుగా వున్న డా. ప్రసాద్ తోటకూర, చినసత్యం వీర్నపు, మురళి వెన్నం, రవి పొట్లూరి, వెంకట రాజా కసుకుర్తి, లోకేష్ నాయుడు కొణిదల, శ్రీకాంత్ పోలవరపు, న్యాయ నిర్ణేతలుగా వున్న శ్రీమతి రాజేశ్వరి నల్లాని, డా. గీతా మాధవి, రాధిక నోరిలకు ధన్యవాదలు తెలియజేశారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా తెలుగు తేజం పోటీలు వినూత్నంగా నిర్వహించాడానికి బీజం వెయ్యడానికి శ్రీకారం చుట్టి, పోటీల రూపకల్పన చేసిన వారిని అభినందించారు.

తానా తెలుగు తేజం పోటీలు మూడు విభాగాలలో (కిశోర, కౌమార, కౌశల) నిర్వహించగా, ప్రవాసంలో వున్న వందలాది తెలుగు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు. తానా తెలుగు పరివ్యాప్తి బృందం పిల్లలకు మాతృ భాషపై మక్కువ పెంపొందించుటకై, సులభమైన రీతిలో పాఠ్య ప్రణాళికలను పిల్లల వయసునుబట్టి చక్కగా ఆడుతూ పాడుతూ నేర్చుకునేలా రూపొందించడం జరిగింది.

తానా మొట్టమొదటి సారిగా సరికొత్త పద్ధతిలో మెదడకు మేత, పదవిన్యాసం, పురాణాలు, పదచదరంగం, తెలుగు జాతీయాలు, వేమన పద్యాలు, సుమతీ శతకాలు, మన తెలుగు కవులు, తెలుగులో మాట్లాడడం వంటి సంబందిత అంశాలు పోటీలలో పొందుపరచి పిల్లలకు ఒక గైడ్ లా చేసి పిల్లకు ఇవ్వడం జరిగింది. గెలిచినవారికి పారితోషిక బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న పిల్లలు అందరికీ ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు.

# తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి చికిత్స శిబిరాలు



తానా ట్రస్టీ సుమత్ రామ్ సెట్టి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా సత్యలపాడు జడ్‌పి హైస్కూల్‌లో కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. మొవ్వ గ్రామంలో, పొలంపల్లి గ్రామంలో, నందిగామ గౌతం హైస్కూల్‌లో, గోపాలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రేమాలి బాపులపాడు మండలం పంచాయతీ కార్యాలయంలో, గంపల్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి చికిత్స శిబిరాలను నిర్వహించారు.





# ఖమ్మం జిల్లా, కారేపల్లిలో 'తానా' ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపు






## జూన్ 26, 2022

ఖమ్మం జిల్లా, కారేపల్లి గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. జూన్ 26, 2022న గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహించిన ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపును సుమారు 450 మందికి పైగా ఉపయోగించుకున్నారు. తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపును స్పాన్సర్ చేశారు. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ సభ్యులు రాములు నాయక్, శాసనమండలి సభ్యులు మధు తాతా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సునీల్ సావిలి, శ్రీనివాస్ జరుగుల ఇతర నాయకులు పాల్గొన్నారు. కారేపల్లి మరియు చుట్టుపక్కల సుమారు 8 గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున



పాల్గొని ఈ ఉచిత కాన్సర్ నిర్ధారణ క్యాంపును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తానా సేవలను అభినందిస్తూ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, ఫౌండేషన్ ట్రస్టీ విద్య గారపాటి మరియు తానా జాయింట్ సెక్రటరీ మురళి తాళ్లూరి తదితరులను పలువురు కొనియాడారు.

తానా మరో కొత్త కార్యక్రమం...

# తానా ఫ్లాగ్ ఫుట్‌బాల్ లీగ్

జులై 30,2022







ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో యువతను ఆకట్టుకునే స్పోర్ట్స్ కార్యక్రమాలను ప్రవేశపెట్టడంలో తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ విజయం సాధించారు. ఇప్పుడు తాజాగా తానా ఫ్లాగ్ ఫుట్‌బాల్ పోటీలను ప్రవేశపెట్టారు. గతంలో నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ ఎక్కువగా ఆడే బాస్కెట్ బాల్ ఆటని తీసుకొని అందునా త్రీ ఆన్ త్రీ అంటూ క్రొత్త ఫార్మాట్‌తో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అలాగే చెస్, వికలాంగుల క్రికెట్, జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ వంటి వివిధ క్రీడల నిర్వహణలో ఒవపు బిజీగా ఉంటూనే మరోవైపు కొత్త టోర్నమెంట్ల నిర్వహణకు కృషి చేస్తున్నారు. తాజాగా తానా చరిత్రలో మొదటి సారిగా మరో సరికొత్త క్రీడా కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అదే తానా ఫ్లాగ్ ఫుట్ బాల్ లీగ్. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ అమితంగా ఇష్టపడే ఫుట్‌బాల్ క్రీడను నార్త్ కరోలినా లోని ట్రయాంగిల్ ఏరియా తెలుగు సంఘం అధ్యక్షులు రాజేష్ యార్లగడ్డ, వారి జట్టు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. జులై 30న నార్త్ కరోలినా రాష్ట్రంలోని ఎపెక్స్ నగరంలో నిర్వహించిన ఈ ఫ్లాగ్ ఫుట్‌బాల్ లీగ్‌లో సుమారు 60 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సాగిన ఈ ఫుట్ బాల్ లీగ్‌లో పాల్గొన్న వారందరూ 8 నుంచి 12 వ తరగతి లోపు విద్యార్థులవడం విశేషం. ట్రయాంగిల్ ఏరియా తెలుగు సంఘం నుంచి వంశీ కట్టా, రాజేష్ యార్లగడ్డ, కిరణ్ కాకర్లమూడి, రాజ్, సిద్ధ కోనంకి, శ్రీధర్ గోరంటి, తానా నుంచి వినోద్, శశాంక్ యార్లగడ్డ, సురేష్ కాకర్ల, శరత్ కొమ్మినేని, కుమార్ చల్లగొళ్ళ, అఖినా మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# డల్లాస్‌లో స్కూలు బ్యాగుల పంపిణీ






తానా బ్యాక్‌ప్యాక్ వితరణ కార్యక్రమాన్ని డల్లాస్‌లో తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ఆధ్వర్యాన, ప్రస్తుత తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి సారథ్యంలో నిర్వహించారు. స్థానిక యూలెస్ లోని హెచ్ఇబి పాఠశాలలో 200 మందికి పైగా పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నుంచి డల్లాస్‌కు వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా వుందని, సతీష్ కొమ్మన తెలియజేశారు. స్కూల్ సూపరింటిండెంట్ డా. జో హ్యారింగ్టన్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా తానా వారు స్కూలు వారికి అందిస్తున్న సహాయాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా పూర్వాధ్యక్షులు డా. నవనీత కృష్ణ ప్రారంభించిన బ్యాక్ పాక్ కార్యక్రమం అమెరికా దేశం అంతటా మంచి ప్రజాదరణ పొందింది అన్నారు. మేము ఈ దేశంలో చాలా కాలం నుంచి నివశించడానికి అవకాశం కల్పించిందని, అటువంటి సదవకాశం కల్పించిన ఈ దేశ సమాజానికి తిరిగి ఏదైనా ఇవ్వాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని, అలాగే తానా ఫౌండేషన్, తానా టీం స్క్వేర్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అమెరికా, ఇండియాలో చేపడుతోందని తెలియజేసారు. తానా డల్లాస్ టీం సతీష్ కొమ్మన, లోకేష్ నాయుడు కొణిదల, డా. ప్రసాద్ తోటకూర, శ్రీకాంత్ పోలవరపు, అశోక్ కొల్లా, మురళి వెన్నం మరియు స్థానిక తానా సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా కార్యవర్గ బృందం శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, చంద్ర పోలీస్, ప్రమోద్ నూతేటి, లెనిన్ వీరా, వెంకట్ బొమ్మ, దిలీప్, సుధీర్ చింతమనేని, పరమేష్ దేవినేని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తానా - తామా ఆధ్వర్యంలో

# 'వెయ్యేళ్ళ నన్నయ, నూరేళ్ళ నందమూరి' సాహిత్య విభావరి




**ఆగస్టు 6,2022**



ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' మరియు అట్లాంటా తెలుగు సంఘం 'తామా' ఆధ్వర్యంలో 'వెయ్యేళ్ళ నన్నయ, నూరేళ్ళ నందమూరి' సాహిత్య విభావరి కార్యక్రమం ఆకట్టుకుంది. ఆగస్టు 6వ తేదీన ఫోర్సైత్ కౌంటీ లైబ్రరీ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 100 మంది హాజరయ్యారు. ప్రముఖ రచయిత, సాహితీవేత్త డా. తాళ్లూరి ఆంజనేయులు తన ఉపన్యాసంతో ఆహూతులను మంత్రముగ్ధులను చేశారు, ప్రముఖ జర్నలిస్ట్, ఎడిటర్ రవి పోణంగి, అవధాని మరియు తెలుగు భాషా పండితులు సోమయాజులు నేమాని, రచయిత, సినీ దర్శకులు ఫణి డొక్కా తమ అనుభవాలను పంచుకున్నారు. ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని, సంఘటనలు, సంభాషణలను గురూజీ ప్రేక్షకులతో పంచుకున్నారు. నన్నయ, నందమూరిలపై జరిగిన వ్యాసరచన పోటీల్లో పలువురు పాల్గొన్నారు. విజేతలకు డా. తాళ్లూరి ఆంజనేయులు బహుమతులు అందజేశారు. తామా ప్రెసిడెంట్ రవి కల్లి, సాయిరామ్ కారుమంచి, సురేష్ బండారు, రూపేంద్ర వేములపల్లి, సునీల్ దేవరపల్లి, తిరు చిల్లపల్లి, డైరెక్టర్లు సుబ్బారావు మద్దాళి, మధు యార్లగడ్డ, తానా రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ మీసాల, వినయ్ మద్దినేని, హితేష్ వడ్లమూడి కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.

# ఫిలడెల్ఫియాలో అంజయ్యచౌదరితో మీట్ అండ్ గ్రీట్

ఆగష్టు 20, 2022

ఫిలడెల్ఫియా నగరంలో మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి సారధ్యంలోని తానా మిడ్ అట్లాంటిక్ జట్టు ఫిలడెల్ఫియా స్థానిక నాయకులు, వలంటీర్లతో ఆగష్టు 20న తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావుతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించింది. ఈ బాంక్వెట్ కార్యక్రమానికి 300 మంది హాజరయ్యి తమ మద్దతును తెలియజేశారు. ఫిలడెల్ఫియా తానా టీం రవి పొట్లూరి, సునీల్ కోగంటి, సతీష్ తుమ్మల, ఫణి కంతేటి, రంజిత్ మామిడి, ప్రసాద్ కొత్తపల్లి, సురేష్ యలమంచి, కోటి యాగంటి, మోహన్ మల్లా, గోపి వాగ్వల, జాన్ మార్క్, రాజేశ్వరి కొడాలి, రామ ముద్దన, సాంబయ్య కోటపాటి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ఆహ్వానితులందరితో మమేకమయ్యారు. సభని ఉద్దేశించి ప్రసంగిస్తూ తానా సేవాకార్యక్రమాలను వివరించారు. అలాగే 22 సంవత్సరాల తర్వాత తానా మహాసభలను మళ్ళీ హోస్ట్ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఫిలడెల్ఫియా నగరాన్ని తానా మహాసభల చరిత్రలో అత్యున్నత స్థానంలో నిలబెడతారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఫిలడెల్ఫియాలో 2001లో జరిగిన తానా 13వ




మహాసభలలో పాలుపంచుకున్న హరనాథ్ దొడ్డపనేని, సరోజ సాగరం, మదన్ ఇనగంటి, సుధాకర్ పావులూరి మరియు శ్యాంబాబు వెలువోలు తదితరులను తానా మిడ్ అట్లాంటిక్ టీం ఈ సందర్భంగా ఘనంగా సన్మానించింది. అంజయ్య చౌదరి లావు, తానా నుంచి జానీ నిమ్మలపూడి, రాజా కసుకుర్తి, శ్రీనివాస్ ఓరుగంటి, చౌదరి కోనంకి, దిలీప్ ముసునూరు, నాగరాజు నలజుల, కిరణ్ కొత్తపల్లి, శ్రీ అట్లూరి, సతీష్ చంద్రు, మోహన్ మల్లా, లక్ష్మణ్ పర్వతనేని, శ్రీలక్ష్మి కులకర్ణి, వెంకట్ సింగు, శ్రీనివాస్ కోట, సుబ్బా ముప్ప, సాంబ నిమ్మగడ్డ, రామ ముద్దన, రావు యలమంచిలి, లక్ష్మి అద్దంకి, హరి మోటుపల్లి, పాపారావు ఉండవల్లి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# తానా–క్యూరీ పోటీలు (2022)

## ఆగష్టు 22, 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), క్యూరీ లెర్నింగ్ సంస్థ కలిసి సంయుక్తంగా మ్యాథ్, సైన్స్ బౌల్ వార్షిక పోటీలను ఈసారి ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఆగష్టు 22న ఆన్‌లైన్ లో జరిగిన ఈ పోటీల్లో 625 మందికిపైగా పిల్లలు పాల్గొన్నారు. పిల్లలు వారి వారి స్కూల్‌లో చదివే క్లాసులను అనుసరించి 3 గ్రూపులుగా విభజించి, మ్యాథ్ బౌల్ ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు, సైన్స్ బౌల్ మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు నిర్వహించారు. 3, 4 తరగతుల విద్యార్థులు ఒక సమూహంగా 5, 6 తరగతుల విద్యార్థులు ఇంకో సమూహంగా అలాగే 7, 8 తరగతుల విద్యార్థులు మరొక సమూహంగా వర్గీకరించారు. విజేతల వివరాలను విడుదల చేసేందుకు సెప్టెంబర్ 11న ఆన్‌లైన్ లో మరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తానా ప్రస్తుత అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, పూర్వ అధ్యక్షులు జయ్ తాళ్లూరి, క్యూరీ వ్యవస్థాపకులు డాక్టర్ రావు మూల్పూరి పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణలో ముందునుండి తోడ్పడిన ఠాగూర్ మల్లినేని, విద్య కూచిపూడి, గౌరి వేమూరి, శ్రీనివాస్ ఉయ్యూరులను అభినందించారు.



**Our Mission:** To nourish and encourage the creative and budding talents in young kids to provide a one-source platform where kids get the opportunity to participate in various Academic competitions in the areas of Math, Science and Language Arts. It is very important to nurture, develop and stimulate the intellectual potential in kids. Our goal is to strengthen the skills from a very young age to light the fire of passion and interest in academic competitive challenges.

**North America CURIE -TANA Regional Competitions 2023**
Contest Date: May 7, 13, 2023 (NEW DATES)
Regional Contests will be held online, and winners will be felicitated on May 28th, 2023.
Regional Winners will advance to the National Competitions held at TANA 2023 Conference, July 8, 2023

**CURIE-TANA Science Bowl**
Sunday, May 7, 2023 - 11:00AM to 12:00PM ET
This competition fosters and encourages the knowledge of General Science and its applicability at that grade level.

**CURIE-TANA Math Bowl**
Sunday, May 7, 2023 - 1:00PM to 2:00PM ET
This competition will focus on critical, analytical and creative problem-solving skills.

**CURIE-TANA Geography Bowl**
Saturday, May 13, 2023 - 11:00AM to 12:00PM ET
This competition fosters and encourages the knowledge of World Geography at that grade level.

**CURIE-TANA Language Arts Bowl**
Saturday, May 13, 2023 - 1:00PM to 2:00PM ET
This competition fosters and encourages the knowledge of Reading and Writing skills at that grade level.

- Group1: Rising 3rd & 4th Grades
- Group 2: Rising 5th & 6th Grades
- Group 3: Rising 7th & 8th Grades

Top 3 scores will be awarded as the winner in each group.
Registration fee - $20.00 per competition.
Register here - CURIE-TANA Regional Competitions 2023 Registration

TANA President:
Anjaiah Chowdhary Lavu
Conference Coordinator:
Ravi Potluri
Curie Learning Founder:
Dr. Venkata Rao Mulpuri

For details contact:

National Chairs:
Tagore Mallineni
Ph: 314-435-5584
Email: tagore.mallineni@gmail.com

Vidya Kuchipudi
Ph: 703.303.1032
Email: curietana@gmail.com

Prabhu Vemuri
Ph: 404.368.5980
Email: vemuriprabhu@gmail.com

# తానా బాలోత్సవం 2022




## ఆగస్టు 26,2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) బాల బాలికల్లో సృజనాత్మకను వెలికి తీసి వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని, అనురక్తిని పెంచేందుకు వీలుగా తానా బాలోత్సవాన్ని-2022ను వైభవంగా నిర్వహించింది. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు నేతృత్వంలో శిరీష తునుగుంట్ల సారథ్యంలో బాలోత్సవం చైర్మన్ దీపిక సమ్మెటతో పాటు బాలోత్సవం బృందం(బాలోత్సవం కో-చైర్ శ్రీనివాస్ ఉప్పు, సాయి బొల్లినేని, నాగ పచ్చుమర్తి, వెంకట్ మీసాల, దిలీప్ ముసునూరు, హనుమత చెరుకూరి, సునీల్ కొల్లురు, వంశీ వాసిరెడ్డి, సుమంత్ రామిశెట్టి, రాజా కసుకుర్తి, రామ్ తోట, శ్రీనివాస్ ఉయ్యూరు, సిరి కొంపల్లి, పద్మ భోగవల్లి, శ్రీనివాస్ గోగినేని, కిశోర్ యర్లగడ్డ, ప్రదీప్ గడ్డం, మాధురి ఏలూరి, పద్మజ బేవర, రత్న గుమ్మడి, సతీష్ కొమ్మన, సౌజన్య పొట్టి, లక్ష్మీ కందిమల్ల, శిరీష కొంపల్లి, రవి వడ్లముడి) నెల రోజుల పాటు కష్టపడి ఈ ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పిల్లల్ని వారి వయసును బట్టి 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు, 11 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వరకు రెండు గ్రూపులుగా విభజించారు. సంగీతం(శాస్త్రీయం- సినిమా), నృత్యం (శాస్త్రీయం మరియు సినిమా), పద్య పఠనం, పబ్లిక్ స్పీచ్, ఫ్యాన్సీ డ్రెస్, రూబెక్ క్యూబ్ మొదలైన అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అమెరికాలోని వందలాది బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమెరికాలోని వివిధ నగరాల్లో

ఉన్న చాలామంది బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం విశేషం. మొదటి రౌండ్ నుంచే ఫలితాల వెల్లడిలో నిర్వాహకులు పారదర్శకంగా వ్యవహరించి అందరి మన్ననలను అందుకున్నారు. ఫస్ట్ రౌండ్‌లో న్యాయనిర్ణేతల తీర్పు ప్రకారం జాబితాను ఫిల్టర్ చేశాక తుది పోటీలకు ఎంపికైన వారితో పోటీలను నిర్వహించడం జరిగింది. చివరి రౌండ్ పోటీల జాబితానుకూడా పబ్లిక్‌గా వెలువరించి వాటి నుంచి సరైనవారిని ఎంపిక చేయడం జరిగింది. 50శాతం జడ్జీల నుంచి 50 శాతం పబ్లిక్ పోలింగ్ ద్వారా స్వీకరించి ఫలితాలను వెల్లడి చేయడం జరిగింది.

ఆగస్టు 27న బాలోత్సవంముగింపు కార్యక్రమం అంజయ్య చౌదరి లావు అధ్యక్షతన, శిరీష తూనుగుంట్ల వ్యాఖ్యానంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ సినీ కథా రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై తానా చేస్తున్న బహు ముఖమైన కార్యక్రమాల్ని తెలుసుకుని అభినందించారు.

అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా సాంస్కృతిక, క్రీడా, సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో చేస్తున్న సేవల గురించి వివరించారు. ఆ తర్వాత ప్రసంగించిన తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి బాలోత్సవం ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ తన కుటుంబం తరపున భద్రాచలంలో నిర్వహించే బాలోత్సవ వేడుకలను గుర్తు చేసుకున్నారు.

అనంతరం గౌరవ అతిథులుగా విచ్చేసిన ప్రఖ్యాత కూచిపూడి నర్తకీమణి స్వాతీ సోమనాథ్ మాట్లాడుతూ, మన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని అందుకు తానా ముందుకు రావడం సంతోషంగా ఉందని చెబుతూ, సంస్కృతీ, సంప్రదాయాలను ప్రోత్సహించేలా కార్యక్రమాలకు వేదికను కల్పించినందుకు తానాకు ధన్యవాదాలు తెలిపారు. లలిత కళలు అభిరుచి కోసం మాత్రమే కాదని అంటూ, మన ఆరోగ్య భద్రతలో కూడా ఎంతో ఉపయోగాన్ని అందిస్తుందని తెలిపారు. అందరూ సంప్రదాయ కళలను నేర్చుకోవాలని సూచించారు. తానా సభ్యులు కూడా తమ పిల్లలకు ఇలాంటి కళలను నేర్పించాలన్నారు. సుప్రసిద్ధ జర్నలిస్ట్, యాంకర్ స్వప్న కూడా ప్రసంగించారు. విదేశాల్లో ఉన్న మనవాళ్ళు తమ పిల్లలకు మన కళలను నేర్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటున్నారని ప్రశంసించారు. తాను వాషింగ్టన్‌లోని సీటెల్‌లో పిల్లలకు క్లాసికల్ సింగింగ్‌ను నేర్పించే టీచర్‌గా పనిచేసిన రోజులను ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వప్న పాడిన అన్నమయ్య కీర్తన అందరినీ అలరించింది. పద్మభూషణ్ రాజా రాధా రెడ్డి, శాస్త్రీయ, సినీ నృత్యాల్లో విజేతల్ని, సినీ నేపథ్య గాయక దంపతులు పూర్ణిమ గోపిక, మల్లికార్జున రావులు పాటల పోటీ ఫలితాల్ని ప్రకటించారు. సుప్రసిద్ధ కవి, నటులు డాక్టర్ మీగడ రామ లింగస్వామి పద్యపఠనం ఫలితాల్ని ప్రకటించారు. బాలోత్సవ చైర్ దీపిక సమ్మెట వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్‌గా వ్యవహరించిన విద్య గారపాటి, జయ తాళ్లూరికి బాలోత్సవం బృందం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.

# తానా మహిళల త్రోబాల్ పోటీలు




## సెప్టెంబర్ 3, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) జాతీయ స్థాయి మహిళా త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో చార్లెట్ నగరంలోని స్పోర్ట్స్ కనెక్షన్ ఇండోర్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా జరిగింది. రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహభరితంగా జరిగిన ఈ పోటీలలో 10 జట్లు పాల్గొన్నాయి. దాదాపు 130 మందికిపైగా మహిళలు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌కు ప్రధాన స్పాన్సర్‌గా అవాన్స ఐటీ సొల్యూషన్స్ కంపెనీ వ్యవహరించింది. సెప్టెంబర్ 3 శనివారం లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. ఛాంపియన్‌షిప్ రెండవ రోజు సెప్టెంబర్ 4 ఆదివారం క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ పోటీలను నిర్వహించారు. సుమారు 400 మంది ప్రేక్షకుల మధ్య జరిగిన పోటాపోటీ ఆటలో చార్లెట్ స్పోర్టీ దివాస్ జట్టు తానా మహిళల త్రోబాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని దక్కించుకుని విజేతగా నిలిచింది. డెట్రాయిట్ ఛాంప్స్ జట్టు రన్నర్స్‌గా, రిచ్మండ్ వర్జీనియా నుంచి పాల్గొన్న ఆర్.వి.ఏ సర్వైవర్స్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి.



మహిళా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌ని తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి పటిష్టమైన స్థానిక తానా జట్టుతో సమన్వయం చేసుకుంటూ క్రీడాకారిణుల నుంచి ఎక్కడా మాట రాకుండా నిర్వహించడంలో విజయం సాధించారు. బహుమతి ప్రదానోత్సవంలో అవాన్స ఐటీ సోలుషన్స్ అధినేత, తానా కమ్యూనిటీ సేవల కోర్డినేటర్ రాజా కాసుకుర్తి స్పాన్సర్ చేసిన ప్రైజ్ మనీలో ఛాంపియన్‌షిప్ విజేత స్పోర్టీ దివాస్ జట్టుకి రెండు వేల డాలర్లు, రన్నర్స్ డెట్రాయిట్




ఛాంప్స్ జట్టుకి వెయ్యి డాలర్లు, మూడవ స్థానంలో నిలిచిన ఆర్.వి.ఏ సర్వైవర్స్ జట్టుకి రెండు వందల యాభై డాలర్లతోపాటు ట్రోఫీలను రాజా కసుకుర్తి, ఇతర తానా నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఈ ఛాంపియన్షిప్‌కి ఇతర స్పాన్సర్స్ అయినటువంటి మూవర్స్.కామ్ అధినేత విద్య గారపాటి, టెక్ రియాల్టీ అధినేత చంద్ర మావులూరిల దాతృత్వానికి తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ కృతజ్ఞతలు తెలియజేశారు. తానా నాయకులు ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, కార్యదర్శి సతీష్ వేమూరి, మెంబర్షిప్ బెనిఫిట్స్ కోర్డినేటర్ శ్రీని యలవర్తి, ఒహాయో వాలీ ప్రాంతీయ కార్యదర్శి నాని వడ్లమూడి, ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తం చౌదరి గుడే, మీడియా కోర్డినేటర్ ఠాగూర్ మల్లినేని తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఉన్నారు.

# తానా కొల్లా అశోక్‌బాబు డే

### ఆగష్టు 26, 2021

**తా**నా, తానా ఫౌండేషన్ ద్వారా గడిచిన అయిదేళ్లలో అక్రన్-క్యాంటన్ (ఒహాయో) ఫుడ్ బ్యాంకుకు 5లక్షల భోజనాలు అందించినందుకు, తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర అమెరికావ్యాప్తంగా పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ, కోవిడ్ రక్షక సామాగ్రి పంపిణీ, టీం స్క్వేర్ ద్వారా ఆపన్నులకు సహకరించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగానూ అక్రాన్ నగర మేయర్ డానియల్ హెూరిగన్ ఆగష్టు 26వ తేదీని "తానా-కొల్లా అశోక్‌బాబు" దినోత్సవంగా ప్రకటించారు.



# తెలంగాణ భాషా దినోత్సవం

## సెప్టెంబర్ 9




సెప్టెంబర్ 9వ తేదిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ప్రముఖ సాహితీవేత్త కాళోజికి ఘన నివాళు లర్పించి స్వాగతోపన్యాసం గావించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి అందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలను, తానా చేస్తున్న భాషా సేవకు ధన్యవాదాలను తన సందేశంలో తెలియజేశారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ నూకల వేణుధర్ రెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె తెలంగాణా రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు సురభి వాణీదేవి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. పలువురు కవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్



## సెప్టెంబర్ 11, 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) కలిసి సంయుక్తంగా వార్షిక వాలీబాల్, త్రోబాల్ టోర్నమెంట్‌ను నెవార్క్‌లో సెప్టెంబర్ 11, 2021న నిర్వహించాయి. నెవార్క్‌లోని యాష్‌స్ట్రీట్ పార్క్‌లో ఉదయం 8 నుంచి రాత్రి 7వరకు కొనసాగింది. దాదాపు 35 టీమ్‌లు ఇందులో పాల్గొన్నాయి. 200 మందికిపైగా ఆటగాళ్ళు ఇందులో పాల్గొన్నారు. అడ్వాన్స్‌డ్, ఇంటర్మీడియేట్, రిక్రియేషన్ గ్రూపుగా విభజించి, పురుషులు, మహిళల టీమ్‌లకు వేర్వేరుగా పోటీలను నిర్వహించారు. తానా రీజినల్ రిప్రజెంటేటివ్ (నార్తర్న్ కాలిఫోర్నియా) రామ్‌తోట, తానా సెక్రటరీ సతీష్ వేమూరి, బాటా ప్రెసిడెంట్ హరినాథ్ చికోటి, బాటా అడ్వయిజర్ ప్రసాద్ మంగిన, వీరు ఉప్పల పోటీల్లో పాల్గొన్న ఆటగాళ్ళందరికీ అభినందనలు, ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ద్వారా వచ్చిన నిధులను చారిటీ కార్యక్రమాలకు వినియోగించ నున్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు ఈ సందర్భంగా తానా, బాటా టీమ్‌లను అభినందించారు. మురళి గొడవర్తి, భార్గవ్ సి, హరి నల్లమల, శ్రీనివాస్ వీరపనేని, శ్రీకాంత్ కోనేరు, శాస్త్రీ లాల్, జే.పి. వేజెండ్ల, శ్రీధర్ పంచుమర్తి, ఆజాద్, వినయ్ పరుచూరి, శ్రీధర్ చావా, శ్రీని వల్లూరిపల్లి, మైక్ బండ్ల, వివేక్, వీరబాబు, రెడ్డయ్య, శ్రీధర్ రెడ్డితోపాటు కొండల్‌రావు, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, యశ్వంత్ కుదరవల్లి, శివకద, ఆది, హరీష్, ఉదయ్, క్రాంతి తదితరులు ఈ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేశారు. బాటా ప్రెసిడెంట్ హరినాథ్ చికోటి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్‌కు ఇంత పెద్దఎత్తున స్పందన ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఫ్రీమాంట్ కౌన్సిల్ మెంబర్ రాజ్ సల్వాన్ ఈ టోర్నమెంట్‌కు హాజరై తానా, బాటా టీమ్‌లను అభినందించారు. విజేతలకు ట్రోఫీలను అందించారు.

# తానా శాట్ శిక్షణ

## సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 14 వరకు



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా స్టూడెంట్లకోసం శాట్ (SAT - Scholastic Assessment Test) శిక్షణా కార్యక్రమాన్ని తానా ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 14 వరకు 5 వారాల పాటు ప్రతి సోమవారం, గురువారం రెండు గంటలపాటు విద్యార్థులకు శాట్ శిక్షణను అందించింది. శాట్‌లో టాప్ స్కోర్ సాధించిన హాసిత్ గారపాటి 10 - 12 గ్రేడ్స్ చదువుతున్న విద్యార్థులకు ఈ శిక్షణ ఇచ్చింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ నెక్స్ట్ జనరేషన్ పిల్లల చదువులకు సంబంధించి నిర్వహించే ఇలాంటి మంచి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గత అధ్యక్షులు జయ్ తాళ్లూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, కార్యదర్శి సతీష్ వేమూరి, ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ విద్యార్థులను అభినందించి ముందు ముందు మరెన్నో మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. తానా క్యాపిటల్ ఏరియా ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాస్ వుయ్యూరు, ఫౌండేషన్ ట్రస్టీ విద్య గారపాటి ఈ శాట్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించగా, మీడియా కార్యదర్శి ఠాగూర్ మల్లినేని, వెబ్ కమిటీ నేషనల్ కో-చెయిర్ సతీష్ మేకా లాజిస్టిక్స్ సమన్వయపరిచారు.

# టీఫాస్, తానా సంగీత 'రాగావధానం'



## సెప్టెంబర్ 17

ఎడిసన్ నగరంలో న్యూజెర్సీ తెలుగు కళా సమితి, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సెప్టెంబర్ 17న నిర్వహించిన ప్రత్యేక సంగీత 'రాగావధానం' కార్యక్రమం విజయవంతమైంది. గాన విద్యా ప్రవీణ, గురు గరికిపాటి వెంకట ప్రభాకర్ అవధానిగా.. ఈ సంగీత ప్రధానమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తెలుగు భాషకే తలమానికమై, సాహిత్యపరంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'అష్టావధానం' మాదిరిగానే ఈ 'రాగావధా నాన్ని' కూడా కేవలం సంగీత పరమైన వివిధ అంశాలతో నిర్వహించడం విశేషం. న్యూజెర్సీలో తొలిసారి నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమానికి 350 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. తొలుత కార్యదర్శి రవి కృష్ణ అన్న దానం, కల్చరల్ కార్యదర్శి బిందు యలమంచిలి ఈ సదస్సుకు విచ్చేసిన వారిని సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా తెలుగు కళా సమితి–తానా వారు గరికపాటి వెంకట ప్రభాకర్‌కు స్వర శుభకర అనే బిరుదు ప్రదానం చేసారు. తెలుగు కళా సమితి కార్యవర్గంతో పాటు కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతినిధులు లక్ష్మి దేవినేని, రాజా కసుకుర్తి, రవి పొట్లూరి, శ్రీనివాస్ ఓరుగంటి, శ్రీనాథ్ కోనంకి, శివాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు కళా సమితి వ్యవస్థాపక సభ్యులైన పోలేపల్లి శంకరరావును, మూర్తి భావరాజు, దాము గేదెలను ఘనంగా సత్కరించింది.

# ఇండియానాలో తానా కంటి చికిత్సా శిబిరం






## సెప్టెంబర్ 18, 2022

తానా ఆధ్వర్యంలో కమ్యూనిటీకోసం తెలుగు రాష్ట్రాల్లో కంటి చికిత్సా శిబిరాలను నిర్వహిస్తున్నట్లుగానే అమెరికాలో కూడా కంటి చికిత్స కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 18న 2022 ఇండియానా రాష్ట్రం, మెరిల్విల్ టౌన్లో తానా ఆధ్వర్యంలో మొదటిసారిగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మరియు కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి సహకారంతో తానా ఉమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డా. ఉమా ఆరమండ్ల కటికి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీరామ్ శొంటి మరియు నర్సులు సుమారు 4 గంటలపాటు పలువురు ప్రవాసులకు గ్లూకోమా క్యాటరాక్ట్ వంటి కంటి సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేశారు. చిన్మయ మిషన్ సహాయంతో నిర్వహించిన ఈ తానా కంటి పరీక్షా శిబిరం విజయవంతం అవడానికి సహకరించిన డాక్టర్ శ్రీరామ్ శొంటి, నగేష్ కంద్రేగుల, పద్మిని మాకం, గుర్ప్రీత్ సింగ్, శాంతి లక్కంసాని, మైథిలి పిట్టల, శశి మందల, కిరణ్ వంకాయలపాటి మరియు రాధిక గరిమెళ్ళ తదితరులకు తానా ఉమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డా. ఉమా ఆరమండ్ల కటికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు తానా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడారు.

## చికాగోలో

చికాగోలో కూడా తానా కంటి పరీక్ష శిబిరం జరిగింది. సౌత్ వెస్ట్ సబర్బ్స్ లోని బోలింగ్బ్రూక్ లో తానా ఉమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డా. ఉమా ఆరమండ్ల కటికి మరో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బొలింగ్బ్రూక్ సిటీ మేయర్ మేరీ అలెగ్జాండర్ బస్త సందర్శించడమే కాకుండా తానా సేవలను అభినందించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పలువురికి డాక్టర్ శ్రీరామ్ శొంటి కంటి పరీక్షలు చేశారు. ఈ మెగా శిబిరానికి హేమ అద్దంకి, శ్రీదేవి దొంతి, మైథిలి పిట్టల, గుర్ప్రీత్ సింగ్, కిరణ్ వంకాయలపాటి, సునీత రాచపల్లి, సంధ్య అద్దంకి, శ్రీలత గరికపాటి, హేమ కానూరు, హను చెరుకూరి, యుగంధర్ యడ్లపాటి, కృష్ణ మోహన్ చిల్మకూర్ తదితరులు తోడ్పాటు అందించారు.

# మినియాపోలిస్ తానా తెలుగు పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు, పుస్తకాలు పంపిణీ



మినియాపోలిస్ నగరములో, తానా సంస్థ ఆధ్వర్యంలో తానా నార్త్ సెంట్రల్ రీజనల్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని అధ్యక్షతన తానా తెలుగు పాఠశాల పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి పుస్తకాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు బాషా తియ్యదనం అమెరికాలో రుచి చూపించారన్నారు. ఈ సందర్భముగా తానా నార్త్ సెంట్రల్ పాఠశాలకు ప్రోత్సాహం అందిస్తున్న తానా అధ్యక్షులు అంజయ్య చౌదరికి, తానా పాఠశాల చైర్ నాగరాజు నలజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానా నార్త్ సెంట్రల్ పాఠశాల కోఆర్డినేటర్ మాలెంపాటి నాగరాజు, కెర్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అరవపల్లి వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# చికాగోలో వార్షిక చెస్ టోర్నమెంట్

సెప్టెంబర్ 18, 2022






ట్రై స్టేట్ తెలుగు అసోసియేషన్, తానా చికాగో ఛాప్టర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18న చికాగోలో వార్షిక చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రజ్ఞా పాటవాల్ని ప్రదర్శించారు. పిల్లలలోని నిర్ణయాత్మక శక్తి, విశ్లేషణ నైపుణ్యం, ఏకాగ్రతని పెంచే చదరంగ పోటీలను టిటిఎ, తానాప్రతి సంవత్సరం నిర్వహించ డాన్ని పిల్లల తల్లితండ్రులు అభినందించారు. టిటిఎ ప్రెసిడెంట్ హేమచంద్ర వీరపల్లి ఆధ్వర్యంలో చెస్ పోటీలు విజయవంతంగా నిర్వహించగా తానా సభ్యులు రవి వేమూరి, రామకృష్ణ కొర్రపోలు, ప్రసాద్ మరువాడ, దిలీప్ రాయపూడి, హేమంత్ పప్పు, మధు ఆరంబాకం సహకరించారు. కార్యక్రమానికి తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని విజేతలను అభినందించారు. తానా మిడ్ వెస్ట్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ హను చెరుకూరి ఆధ్వర్యంలో తానా లీడర్లు యుగంధర్ యడ్లపాటి, కృష్ణ మోహన్ చిలంకూరు, రవి కాకర, చిరంజీవి గల్లా, సందీప్ ఎల్లంపల్లి, హేమ కానూరు పిల్లలను ప్రోత్సహించారు.

# ఫిలడెల్ఫియాలో తానా వనభోజనాలు




## సెప్టెంబర్ 25, 2022



పెన్సిల్వేనియా రాష్ట్రం, ఓక్స్ నగరంలోని లోయర్ పెర్కియోమెన్ వ్యాలీ పార్కులో సెప్టెంబర్ 25న మిడ్ అట్లాంటిక్ తానా టీం నిర్వహించిన తానా వనభోజనాలు, ఆత్మీయ కలయిక తదితర కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. ఫిలడెల్ఫియా నగర పరిధిలో నివాసముంటున్న సుమారు ఎనిమిది వందల మంది తెలుగు వాళ్లు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. పిల్లలు, పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టి లేపే పలు క్రీడలను నిర్వహించారు. వనభోజనాలకు వచ్చిన అశేష తెలుగువారి కోలాహలంతో పార్కు పరిసరాలు సందడిగా మారాయి. ఈ వనభోజనాల కార్యక్రమానికి పక్క రాష్ట్రాలైన న్యూ జెర్సీ, డెలావేర్ నుంచి కూడా తెలుగు ప్రజలు హాజరయ్యారు. టెక్సాస్ నుంచి నాగరాజు నలజుల, వర్జీనియా నుంచి బాబీ యెర్ర, ఫ్లోరిడా నుంచి సాయి జరుగుల ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేశారు.

తానా లీడర్షిప్ టీం నుంచి ఈ కార్యక్రమంలో సునీల్ కోగంటి, రాజా కసుకుర్తి, విద్య గారపాటి, శ్రీనివాస్ ఓరుగంటి, తానా 23వ మహాసభల కోఆర్డినేటర్ పొట్లూరి రవి, పాఠశాల చైర్ నాగరాజు నలజుల, టీం స్క్వేర్ కోచైర్ కిరణ్ కొత్తపల్లి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వనాథ్ కోగంటి, హరనాథ్ దొడ్డపనేని, లీలా కృష్ణ దావులూరి, శ్రీనివాస్ భారతవరపు, సుధాకర్ కంద్యాల, కృష్ణ నందమూరి, రాహుల్ యెర్ర, సాయి జరుగుల, రత్న మూల్పూరి, మూర్తి నూతనపాటి, రవి ఇంద్రకంటి, పవన్ నడింపల్లి, హరీష్ అన్నాబత్తిన, ప్రవీణ్ ఇరుకులపాటి, సురేష్ కంకణాల, శ్రీధర్ సాదినేని, శ్రవణ్ లంక, గౌరీ కర్రోతు,



సతీష్ నల్లా, సౌజన్య ఉన్నవ తదితరులు సహాయ సహకారాలు అందించారు. అలాగే స్పోర్ట్స్, గేమ్స్‌ను యూత్ వాలంటీర్ మన్విత యాగంటి మరియు తానా ఫిలడెల్ఫియా ఉమెన్స్ టీం కోఆర్డినేట్ చేశారు. రుచికరమైన చిక్కని కాఫీ స్పాన్సర్ చేసినందుకు గాను భూమి కాఫీ అధినేత శ్రీ పాపారావు ఉండవల్లి, తానా మిడ్ అట్లాంటిక్ కార్యక్రమాలకు సహకరిస్తున్న స్ప్రూస్ ఇన్ఫోటెక్ వేణు సంగాని తదితరులకు తానా టీం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

రవి పొట్లూరి, సునీల్ కోగంటి, రవి మందలపు, కిరణ్ కొత్తపల్లి, సతీష్ తుమ్మల, హరి మోటుపల్లి, రఘు ఎద్దులపల్లి, హరనాథ్ దొడ్డపనేని, హరి మోటుపల్లి, సాంబయ్య కోటపాటి, ఫణి కంతేటి, రంజిత్ మామిడి, చలం పావులూరి, రామ ముద్దన, కోటిబాబు యాగంటి, మోహన్ మల్ల, వంశి నలజాల, అను తుమ్మల, రవి తేజ ముత్తు, లీల కృష్ణ దావులూరి, సుధాకర్ కంద్యాల, ఇందు సందడి, సరోజ యాగంటి, సరోజ యాగంటి, రాజేశ్వరి కోడలి, స్వరూప కోటపాటి, కవిత మందలపు, రూప ముద్దన, లక్ష్మి అద్దంకి, కవిత చిడిపోతు, లక్ష్మి అడ్డంకి, భవాని మామిడి, విజయశ్రీ పరుచూరి, మనీషా మేకా, నాయుడమ్మ యలవర్తి, భాస్కర్ దొప్పలపూడి తదితరులు ఈ కార్యక్రమానికి తమవంతు సహకారం అందించారు.





# న్యూయార్క్ టైమ్ స్క్వేర్‌లో బంగారు బతుకమ్మ-2022






## అక్టోబర్ 8, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో అక్టోబర్ 8వ తేదీన నిర్వహించిన బంగారు బతుకమ్మ పండగ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ టైమ్ స్క్వేర్‌లో 20 అడుగుల ఎత్తున తీర్చిదిద్దిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహుతులను, విదేశీయులను ఎంతగానో ఆకర్షించింది. తెలంగాణా సంస్కృతికి గర్వకారణమైన బతుకమ్మ అలంకరణ, పాటలు, ఆటలు విశ్వవేదిక అయిన టైమ్ స్క్వేర్‌లో పండగ కాంతులు పంచాయి. న్యూయార్క్, న్యూజెర్సీ, కనెక్టికట్‌లతో పాటు అమెరికా లోని వివిధ రాష్ట్రాలనుంచి వందలాది మంది తెలుగువారు ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి, తానా కల్చరల్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల నేతృత్వంలో న్యూజెర్సీ బోర్డ్ డైరెక్టర్ లక్ష్మి దేవినేని, రీజినల్




రిప్రజెంటేటివ్– న్యూజెర్సీ వంశీ వాసిరెడ్డి, వెంకట్ చింతలపల్లి, దీపిక సమ్మెట ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆకట్టుకునేలా సాగాయి. సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ వేడుకలలో పాల్గొన్న తానా సంస్థ అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, ఈ పండగను విశ్వవేదిక మీద జరుపుకోవడం గర్వంగా ఉందని, సమష్టి కృషితో ఘనమైన బతుకమ్మ పండుగను తానా ద్వారా నిర్వహించి మన తెలుగుజాతి సంస్కృతిని ప్రపంచానికి తెలియ జేశామన్నారు. ఈవేడుకలో తెలుగు వారందరిని సమన్వయ పరిచి, ఇత పెద్ద ఎత్తున ఈ వేడుకను నిర్వహించి విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించిన తానా కల్చరల్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెసిడెంట్ ఎలెక్ట్ నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ తానా ఎల్లప్పుడూ వినూత్నమైన కార్యక్రమాలు చేస్తుందన్న మాటని రుజువు చేసుకుంటూ సంస్థ ప్రతిష్టని మరింత పెంచే విధంగా




బంగారు బతుకమ్మ ఉత్సవం జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కనులవిందుగా అలంకరించిన బతుకమ్మ టైమ్ స్క్వేర్ కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, ఇంతటి మంచి



కార్యక్రమాన్ని న్యూయార్క్ నగరంలో చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రూక్లీన్ బరో ప్రెసిడెంట్ ఆఫీసు ప్రతినిధి, దక్షిణ ఆసియావ్యవహారాల డైరెక్టర్ దిలీప్ చౌహాన్ తానా సంస్థకు మేయర్ ద్వారా జారీ చేసిన అభినందన పత్రాన్ని అందించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన ప్రఖ్యాత టీవీ, సినీనటి అనసూయ, ప్రముఖ జానపదగాయని మంగ్లీ తమ ఆటపాటలతో హెూరెత్తించారు. అలాగే మిమిక్రీ రమేష్ తమదైన హాస్యంతో ఆహుతులకు హాస్యాన్ని పంచారు. ఈ సందర్భంగా తెలుగుదనం ఉట్టి పడేలా సంప్రదాయమైన అలంకరణలతో తెలుగు ఆడపడుచులు ఉత్సాహభరితమైన బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. అలాగే సంప్రదాయ నృత్యాలు, తారిక మహిషాసుర మర్ధిని నృత్య రూపకం హంసిని, అశోక్ చింతకుంట, మాధవి సోలేటి ఆధ్వర్యంలో చిన్నారుల జానపద నృత్యాలను ప్రదర్శించిన స్వాతి అట్లూరి విద్యార్థుల బృందం ఆహూతులని ఆనందింపజేశారు.

అమెరికాలోని వివిధ నగరాలనుంది తానా సంస్థ నాయకులు విచ్చేసారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ విశ్వనాథ్ నాయునిపాటి, ఫౌండేషన్ ట్రస్టీలు సుమంత్ రామిశెట్టి–విద్య గారపాటి–శ్రీనివాస్ ఓరుగంటి, రవి సామినేని, రీజినల్ రిప్రజెంటేటివ్– న్యూజెర్సీ వంశీ వాసిరెడ్డి, రీజినల్ రిప్రజెంటేటివ్– న్యూయార్క్ దిలీప్ ముసునూరు, రీజినల్ రిప్రజెంటేటివ్– న్యూ ఇంగ్లాండ్ ప్రదీప్ గడ్డం, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, రవి మందలపు, రవి పొట్లూరి, రామ్ ఉప్పుటూరి, సునీల్ కోగంటి, వెంకట్ చింతలపల్లితోపాటు మాధురి ఏలూరి, పద్మజ బెవర తదితరులు పాల్గొన్నారు. ఇంతటి మహా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి కృషి చేసిన వారందరికీ తానా సంస్థ తరపున తానా కల్చరల్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, బోర్డ్ డైరెక్టర్ లక్ష్మి దేవినేని ధన్యవాదాలు తెలియజేశారు.

# తానా కార్యక్రమంలో మేడసాని మోహన్





తానా, ఆటా మరియు చికాగో సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన పంచసహస్రవధాని, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా. మేడసాని మోహన్ సాహిత్యంలో చమత్కారం, హాస్యం ఉపన్యాసం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా మేడసాని మాట్లాడుతూ మహాభారతంలోని అనేక సంఘటనలు ప్రస్తుత సమాజానికి ఎలా వర్తిస్తాయి, కృష్ణుడు, ధర్మరాజు, భీష్ముడు తదితర పాత్రల ద్వారా అనేక అంశాలు మనకి భోదపడతాయన్నారు. ఐటీ ఎంటర్రెన్యూర్ శ్రీనివాస్ అరసాడ మేడసానిని పట్టు వస్త్రాలు, తాంబూలంతో సన్మానించారు. అలాగే వివిధ తెలుగు సంఘాల నుంచి నాట్స్, తానా, ఆటా, నాటా, చికాగో ఆంధ్ర అసోసియేషన్, బాలాజీ హిందూ టెంపుల్, సాయి టెంపుల్ ప్రతినిధులు మేడసానిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయదేవ్ మెట్టుపల్లి, హేమ కానూరు దగ్గరుండి పర్యవేక్షిస్తూ విజయవంతంగా ముగించారు


# నెవార్క్ వేదికగా తానా వాలీబాల్ టోర్నమెంట్



అగ్రరాజ్యంలో తానా, బాటా సంయుక్తంగా నిర్వహించిన వాలీబాల్/త్రోబాల్-2022 పోటీలు ఘనంగా జరిగాయి. కాలిఫోర్నియాలోని నెవార్క్ వేదికగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాయి. ఈ టోర్నీలో 50 పైగా జట్లు పాల్గొన్నాయి. మహిళలు, పురుషులకు వేరు వేరుగా అడ్వాన్స్, ఇంటర్మీడియట్, రిక్రియేషన్ అనే మూడు విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించారు. వీటిలో 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి అశేషంగా విచ్చేసిన ప్రేక్షకులు.. ఆటగాళ్లలో ఉత్సాహం నింపారు. తానా నార్తర్న్ కాలిఫోర్నియాలో రీజనల్ రిప్రజెంటేటివ్ అయిన రామ్ తోట, సెక్రటరీ సతీశ్ వేమూరితోపాటు బాటాకు చెందిన ప్రసాద్ మంగిన, హరినాథ్ చీకోటి, వీరు వుప్పల బృందం ఈ టోర్నీ నిర్వహణకు కృషి చేసింది. టోర్నీ ముగిసిన తర్వాత వాళ్ళు మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు, జట్లకు ధన్యవాదాలు తెలిపారు.



# డిట్రాయిట్‌లో సుధాకర్ కాట్రగడ్డ మెమోరియల్ వాలీబాల్ త్రోబాల్ టోర్నమెంట్స్



## అక్టోబర్ 15, 2022



తానా నాయకులు స్వర్గీయ సుధాకర్ కాట్రగడ్డ పేరుమీద డిట్రాయిట్‌లో వాలీబాల్ అండ్ త్రో బాల్ టోర్నమెంట్‌ను తానా ఆధ్వర్యంలో నిర్వహించారు. తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీ సురేష్ పుట్టగుంట ఆధ్వర్యంలో నోవి నగరంలో స్పార్క్ అరీనా నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో 37 టీమ్ లు, 500 మంది ప్లేయర్ లు పాల్గొన్నారు. మిషిగన్ అటారిని జనరల్ డేనా నెసేల్ గారు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ సుధాకర్ కాట్రగడ తానాకు చేసిన సేవలు ఎంతో విలువైనవి. వారి సేవలకు గుర్తింపుగా వారి పేరు మీద వాలీబాల్ అండ్ త్రో బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్న మెంట్ ద్వారా వచ్చిన విరాళాలు తానా అన్నపూర్ణ ప్రాజెక్టు( ప్రభుత్వ హాస్పిటల్‌లలో ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమం) కోసం వినియోగించడం జరుగుతోంది అన్నారు. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ డాక్టర్ హనుమయ్య బండ్ల మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తానా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ నిర్వాహకులకు అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు గారి ప్రోత్సాహంతో జరిగింది. స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ, రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ గోగినేని మరియు స్థానిక తానా నాయకులు ఇతర పెద్దలు హాజరై ప్రోత్సాహం అందించి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.

# బే ఏరియాలో తానా–బాటా క్రీడా పోటీలు




## అక్టోబర్ 22, 2022

**బే** ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా), తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సంయుక్తంగా ఏర్పాటు చేసిన వాలీబాల్, త్రోబాల్ పోటీలు కాలిఫోర్నియాలో ఉత్సాహభరితంగా జరిగాయి. అక్టోబర్ 22న జరిగే బాటా 50వ గోల్డెన్ జూబిలీ వేడుకలకు కర్టెన్ రైజర్‌గా జరిగిన ఈ పోటీలను నిర్వహించారు. వీటిలో అడ్వాన్స్, ఇంటర్మీడియట్, రిక్రియేషన్ విభాగాల్లో పోటీలు జరిగాయి. పురుషులు వాలీబాల్ ఆడగా, మహిళలు త్రోబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 50 టీమ్స్ హోరాహోరిగా తలపడ్డాయి.

ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొని, తమకు మద్దతుగా నిలిచిన క్రీడాకారులందరికీ బాటా అడ్వైజర్, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్ మంగిన, ఉత్తర కాలిఫోర్నియా తానా ఆర్‌ఆర్ రామ్ తోట, తానా సెక్రటరీ సతీష్ వేమూరి, బాటా ప్రెసిడెంట్ హరినాథ్ చికోటి, బాటా అడ్వైజర్ వీరు వుప్పల తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. తానా, బాటా టీమ్స్ అద్భుతమైన కృషి చేశాయని తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు కొనియాడారు.

# గ్రంథాలయాలపై తానా కార్యక్రమం

## అక్టోబర్ 30, 2022




తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న 'నెల నెలా తెలుగు వెలుగు' కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 30న అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాలంలో నిర్వహించిన 'తెలుగునాట నాటి గ్రంథాలయోద్యమం నేటి గ్రంథాలయాల పరి(దు)స్థితి' అనే 41వ సాహిత్యకార్యక్రమం విజయవంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా. అయాచితం శ్రీధర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు ముఖ్య అతిథులు గా హాజరై ఇరు రాష్ట్రాలలో గ్రంథాలయరంగాలలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేశారు.

విశిష్ట అతిథులుగా అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం గుంటూరు, వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణ, గాడిచర్ల ఫౌండేషన్ కర్నూలు, అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర, శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయం వరంగల్, కార్యదర్శి కుందావజ్ఝల కృష్ణమూర్తి, సర్వోత్తమ గ్రంథాలయం విజయవాడ, కార్యదర్శి డా. రావి శారద, శారదా గ్రంథాలయం అనకాపల్లి, అధ్యక్షులు కోరుకొండ బుచ్చిరాజు, శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయం హైదరాబాద్, గౌరవ కార్యదర్శి తిరునగరి ఉడయవర్లు, సి.పి. బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం కడప నిర్వాహకులు డా. మూల మల్లిఖార్జున రెడ్డి, విశాఖపట్నం పౌర గ్రంథాలయం విశాఖపట్నం, గ్రంథాలయాధికారి ఎం. దుర్గేశ్వర రాణి, సారస్వత నికేతనం గ్రంథాలయం–వేటపాలెం నిర్వాహకులు కె, శ్రీనివాసరావు, గౌతమీ ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం, రాజమహేంద్రవరం అభివృద్ధి కారకులు డా. అరిపిరాల నారాయణ తమ తమ గ్రంథాలయాల స్థాపన, వాటి చరిత్ర, వర్తమానస్థితి, ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ సహకారలేమి, ఎదుర్కొంటున్న సవాళ్ళు, భవిష్య ప్రణాళిక మొదలైన అంశాలను సోదాహరణంగా వివరించారు.

# బాపట్ల జిల్లాలో తానా ఐక్యాంప్





బాపట్ల జిల్లా ధేనువుకొండ గ్రామం నందు తానా ఫౌండేషన్, శంకర్ ఐ ఫౌండేషన్ సంయక్తముగా అక్టోబర్ ఇరభై మూడవ తేదీ మెగా ఐ క్యాంపు నిర్వహించడం జరిగినది. మూడు వందల పైగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కళ్ళజోళ్ళు పంచడం జరిగినది. ఈ మెగా ఐ క్యాంపు కార్యక్రమం కి.శే నలజల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం అయన మనుమరాలు కుమారి నలజల గాయత్రి స్పాన్సర్ చెయ్యడం జరిగినది. తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి గుడే కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

## అనంతపురం జిల్లాలో...

అనంతపురం జిల్లా ములకనూరు గ్రామం నందు తానా ఫౌండేషన్, పుష్పగిరి హాస్పిటల్ సంయక్తముగా అక్టోబర్ ఇరభై మూడవతేదీ మెగా ఐ క్యాంపు నిర్వహించడం జరిగినది. పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కళ్ళ జోళ్ళు పంచడం జరిగినది. కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ పడిపాటి గంగాధర్, ఎంపీపీ గోవిందు, పెద్దలు ఎర్రబోతుల ప్రెసిడెంట్ వారి తిప్పన్న, దండా గోవిందప్ప, సాక్ష్యం ఫౌండేషన్ జిల్లా సెక్రటరీ మల్లికార్జున గారు, అనిమేష్ గారు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ మెగా ఐ క్యాంపు కార్యక్రమానికి ఎర్రబోతుల చంద్రమోహన్ నాయుడు స్పాన్సర్ చెయ్యడం జరిగినది. తానా ఫౌండేషన్ ట్రస్టీ పురుషోత్తమ చౌదరి గుడే ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# తానా విశిష్ట విశ్వ మహిళా అష్టావధానం



## నవంబర్ 27, 2022

ఉత్తర అమెరికా తెలుగు సంఘం సాహిత్య విభాగం "తానా ప్రపంచ సాహిత్య వేదిక" ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" (ప్రతి నెలా ఆఖరి ఆదివారం)లో భాగంగా ఆదివారం, నవంబర్ 27న జరిగిన 42వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం జరిగింది. 'అవధాన విద్వన్మణి' డా. బులుసు అపర్ణ అవధానితోపాటు ఒక్కొక్క ఖండం నుండి ఒక మహిళా సాహితీవేత్త పృచ్ఛకురాలిగా పాల్గొన్న ఈ "విశిష్ట విశ్వ మహిళా అష్టావధానం" ప్రపంచంలోనే తొలి మహిళా అష్టావధానంగా తెలుగు సాహిత్యచరిత్రలో సరికొత్త అధ్యాయం సృష్టించింది. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి తన స్వాగతోపన్యాసంలో ఈనాటి ఈ సాహిత్య సభ వినూత్నము, విశిష్టమైనదని అతిథులందరకూ ఆహ్వానం పలికి సభను ప్రారంభించారు. తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నాటి డాక్టర్ బులుసు అపర్ణగారి అష్టావధానం తెలుగు సాహిత్య లోకంలో ఒక మహత్తరఘట్టం అని అభివర్ణించారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ భారతదేశం నుండి మహిళా అవధాని, ప్రతి ఖండం నుండి పృచ్ఛకులు అందరూ మహిళలే పాల్గొన్న ఈ 'విశిష్ట విశ్వ మహిళా అష్టావధానం' తెలుగు సాహిత్యచరిత్రలో మొదటిసారి అని, తానా సంస్థ సాహిత్య కిరీటంలో యిదొక కలికితురాయి అన్నారు. పృచ్ఛకురాండ్రుగా సరోజ కొమరవోలు, ఉత్తర అమెరికా ఖండం, కెనడా దేశం నుండి 'ఆశువు' రాధిక మంగిపూడి, ఆసియా ఖండం, సింగపూర్ నుండి 'నిషిద్ధాక్షరి' అరవిందా రావు, ఐరోపా, ఇంగ్లాండ్ నుండి 'దత్తపది' డాక్టర్ శ్రీదేవి శ్రీకాంత్, దక్షిణాఫ్రికా ఖండం, బోట్స్వానా నుండి 'అప్రస్తుత ప్రసంగం' ఉమ దేశభొట్ల, దక్షిణ అమెరికా ఖండం, గయానా దేశం నుండి 'వర్ణన' డాక్టర్ నాగలక్ష్మి తంగిరాల, ఆస్ట్రేలియా ఖండం, న్యూజిలాండ్ నుండి "వ్యస్తాక్షరి" డాక్టర్ నిడమర్తి నిర్మలాదేవి, ఉత్తర అమెరికా ఖండం, అమెరికా.. సియాటిల్ నుండి "సమస్య" శారద రావి, ఆసియా ఖండం, సౌదీ అరేబియా నుండి "వార గణనం" అనే అంశాలలో పాల్గొన్నారు. ఆద్యంతం ఛలోక్తులతో రసవత్తరంగా అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాలంలో జరిగిన ఈ "విశిష్ట విశ్వ మహిళా అష్టావధానం"లో అవధాని డా. బులుసు అపర్ణకు తానా ప్రపంచ సాహిత్య వేదిక సాహిత్యాభిమానులందరి తరపున "అవధాన సరస్వతి" అనే బిరుదును ప్రదానం చేశారు.

# ‘అమెరికా లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు’ కార్యక్రమానికి తానా శ్రీకారం

అమెరికాలో ఆరు రాష్ట్రాల సమ్మేళనంగా ఉన్న న్యూ ఇంగ్లాండ్ ప్రాంతంలో తానా వారు “అమెరికా లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు” అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా న్యూట్రెండ్‌ను అక్కడివారికి పరిచయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తానా బోస్టన్ సమీపంలో ఉన్న వెస్ట్‌బరో లైబ్రరీకి అనేక తెలుగు పుస్తకాలను అందించారు. ఆంగ్ల తెలుగు నిఘంటువు, వేమన పద్యాలు, చందమామ కథలు, పెద్ద బాల శిక్ష ఇలా మరెన్నో పుస్తకాలను పంపిణీ చేశారు. భవిష్యత్తులో న్యూ ఇంగ్లాండ్‌లో ఉన్న అనేక లైబ్రరీలలో తెలుగు పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తానా నడుం బిగించింది. ఈ లైబ్రరీలో మీకు అవసరమైన తెలుగు పుస్తకం దొరకకపోతే మరియు ఎవరికైనా తెలుగు పుస్తకం కావాలంటే దయచేసి తానా ప్రాంతీయ ప్రతినిధి ప్రదీప్ గడ్డంను తానా వెబ్ సైట్ (తానా. ఓఆర్‌జి)ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో న్యూ ఇంగ్లాండ్ తానా ప్రతినిధి ప్రదీప్ గడ్డం, కెపి సోంపల్లి, గోపి నెక్కలపూడి, విజయ్ బెజవాడ, శ్రీనివాస్ గొర్లే, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ నరేన్ కొడాలి, తానా అధ్యక్షుడు అంజయ్య లావు, రాజా కసుకుర్తి, అనిల్ ఉప్పలపాటి, భాను మొగలూరుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# తానా అంతర్జాతీయ కార్టూన్ పోటీలు 2023




తెలుగు భాష, తెలుగు కార్టూన్ కీర్తిని విశ్వవ్యాప్తం చేసేందుకు అంతర్జాతీయ కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకుడు ప్రసాద్ తోటకూర తెలిపారు. విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయం ఆడిటోరియంలో కార్టూన్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొలిసారిగా తానా అంతర్జాతీయ తెలుగు కార్టూన్ పోటీలు-2023ను ఏర్పాటు చేసిందన్నారు. వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటేలా కార్టూన్లు పంపాలని తెలిపారు. పోటీల్లోని ఎంట్రీల నుంచి 12 అత్యుత్తమ కార్టూన్లను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.5,000, మరో 13 ఉత్తమ కార్టూన్లకు గాను ఒక్కొక్కరికీ రూ.3,000 చొప్పున మొత్తం 25 మందికి నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. .

# తానా ఫుడ్ డ్రైవ్ (డల్లాస్)

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా),డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన తానా డిఎఫ్‌డబ్ల్యు టీమ్ ఆధ్వర్యంలో పేదల సహాయార్థం 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్' మరియు 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' కు తానా దాలస్ ఫుడ్ డ్రైవ్ కార్యక్రమంలో 9000 మందికి పైగా ఒక్కరోజుకి సరిపడే వివిధ రకాల పలు ఆహార ధాన్యాలు, క్యాన్డ్ ఫుడ్ మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ నివసిస్తున్న పేదవారికి, తిరిగి మనవంతు తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో తానా "ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్", "నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్" వారికి కొన్ని సంవత్సరాలుగా 'తానా' సహాయ సహకారాలను అందిస్తుంది అని తెలియజేశారు. పేదల సహాయార్థం ఫుడ్ డ్రైవ్ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్స్ గా డా. ప్రసాద్ నల్లూరి, శేషగిరి గోరంట్ల తమ ఉదారతను చాటుకున్నారు, వీరితో పాటు విరాళాలు అందించిన దాతలు అందరికీ మరియు ఫుడ్ డ్రైవ్ చేపట్టడానికి సహకరించిన "ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్", "నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్" వారికి, ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, సతీష్ కొమ్మన ధన్యవాదాలు తెలియజేశారు.



## తానా కాపిటల్ రీజియన్ ఆధ్వర్యంలో

# వర్జీనియాలో తానా గ్రంథాలయం



తానా ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గ్రంథాలయం వర్జీనియాలో 2021లో ప్రారంభమైంది. సుమారు వెయ్యికి పైగా పుస్తకాలతో వర్జీనియా తెలుగు ప్రజలకి అందుబాటులో ఉండటంపై కార్యక్రమానికి హాజరైన పెద్దలు హర్షం వెలిబుచ్చారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తానా పూర్వపు బోర్డు అఫ్ డైరెక్టర్స్ చైర్మన్ డా. హేమ ప్రసాద్ యడ్ల తానా సజీవ చరిత్ర( నరిశెట్టి ఇన్నయ్య గారు రచించిన) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక గ్రంథాలయం 40 ఏళ్ళ కల అని దానిని వాస్తవ రూపంలోకి తీసుకు వచ్చిన తానా కాపిటల్ రీజియన్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. వర్జీనియా, మేరీల్యాండ్ మరియు వాషింగ్టన్ డి.సి లో ఉన్న తెలుగు ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తానా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ ఉయ్యూరు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ గ్రంథాలయం ప్రతి రోజూ అందుబాటులో ఉంటుంది అని వీకెండ్‌లో చిన్నారులకి పెద్దలకి పుస్తక పఠనం, కథా చర్చలు తదితర ప్రత్యేక కార్యక్రమాలతో పాటు చిన్నారులకి ప్రత్యేకంగా గ్రూప్ డిస్కషన్, ఇన్డోర్ గేమ్స్ అందుబాటులో ఉంటాయి ఇది తొలి అడుగు మాత్రమే

ముమ్ముందు మరిన్ని వినూత్న కార్యక్రమాలు, వసతులు తెలుగు వారికి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

భావితరపు తెలుగు యువత, మహిళలు ఈ గ్రంధాలయ నిర్వహణకు స్వచ్ఛందంగా తమవంతు సహకారం చెయ్యటానికి ముందుకు రావటం విశేషం. అన్ని తరాలకు అనుసంధాన వేదికగా ఈ ప్రాంగణం ఉపయోగపడుతుంది అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించటానికి సహకరించిన పలు ప్రాంతీయ తెలుగు సంస్థల ప్రతినిధులకి , విచ్చేసిన తెలుగు సాహితి ప్రియులకి, చిన్నారులకి, మహిళలకు తానా గ్రంధాలయ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించిన కాపిటల్ రీజియన్ తానా ప్రతినిధులకు మరియు తెలుగు సాహితి ప్రేమికులకు తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తానా లీడర్‌షిప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు

# న్యూయార్క్‌లో 'పాఠశాల' వార్షికోత్సవం – 2023



న్యూయార్క్ నగరంలో జూన్ 18,2023వ తేదీన 'తానా' ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి  పిల్లలకు, తల్లిదండ్రులకు నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికై పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న నిస్వార్థ సేవను అభినందించారు. పాఠశాలలో ఉత్తీర్ణత పొందిన బాలలకు బహుమతులు , ప్రశంసా పత్రాలు అందజేశారు.

దాదాపు 100 మంది పాల్గొన్న ఈ వార్షికోత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో తానా న్యూయార్క్ రీజినల్ రిప్రజెంటేటివ్ దిలీప్ కుమార్ ముసునూరు, పాఠశాల నిర్వాహకురాలు, ఉపాధ్యాయిని కృష్ణవేణి కొండమడుగుల, హేమలత బొర్రా నిర్వహించగా మయూరి బొమ్మిశెట్టి, మాధవి చీదర, లలిత ఎల్లూరు సహకరించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి 'తానా' సంస్థ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు  పిల్లలకు,



ఉపాధ్యాయులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో  తానా పాఠశాల జాతీయ అధ్యక్షులు, నాగరాజు నలజుల, ఉపాధ్యక్షులు ఫణి కంతేటి, తానా కల్చరల్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, దీపికా సమ్మెట, తానా సంస్థ ట్రస్టీ మెంబరు సుమంత్ రాంశెట్టి, పాఠశాల కో ఛెయిర్  హరిశంకర్ పాల్గొని పిల్లలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టి.ఎల్.సి.ఏ ట్రస్టీ అధ్యక్షులు తెలుగు భాషా ప్రేమికులు అంకినీడు ప్రసాద్, గుజవర్తి కృష్ణా రెడ్డి, తానా వ్యవస్థాపక సభ్యులు తిపిర్నేని తిరుమలరావు పాల్గొన్నారు.

# నార్త్ కరోలినాలో పాఠశాల పుస్తకాల పంపిణీ








**తా**నా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను తానా నాయకులు టాగూర్ మల్లినేని, పురుషోత్తం చౌదరి గూడె, సురేష్ కాకర్ల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తానా ఒహాయోవ్యాలీలో వివిధ కార్యక్రమాలు



Cricket Sep 26_2021







ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఒహాయోవ్యాలీ రీజినల్ రిప్రజెంటేటివ్ రవి వడ్లమూడి(నాని) ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను 2021-23 కాలంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అందులోని ముఖ్య కార్యక్రమాల్లో 5కె రన్, బ్యాక్‌ప్యాక్, బ్యాడ్మింటన్ టోర్నమెంట్, కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్, టి.7 క్రికెట్ టోర్నమెంట్, ధీమ్ తానా 2023 పోటీలు వంటివి ఉన్నాయి.

# తానా తరంగాలు - 2023





Diwali Nov 06_2021







Covid Nov 20_2021










Badminton Mar 19th 2022







BackPack Sep 23 2022











5K Walk Oct 1st 2022

# తానా నార్త్ సెంట్రల్ టీమ్ ఆధ్వర్యంలో 5కె వాక్




తానా చరిత్రలో మొదటిసారిగా మాడిసన్‌లో 5కె వాక్‌ను తానా నార్త్ సెంట్రల్ రీజినల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 100 మందికిపైగా పాల్గొన్నారు. తానా నార్త్ సెంట్రల్ రీజినల్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా ఫౌండేషన్, ప్రస్తుత నాయకత్వంలో ఇసి ప్రాజెక్టుల గురించి వివరించారు. కమ్యూనిటీ సేవకోసం అందరూ తానాకు సహాయం చేయాలని అభ్యర్థించారు. మాడిసన్ నుండి తానా నాయకత్వం, శ్రీనివాస్ మచ్చ (మాడిసన్ టీమ్‌స్క్వేర్ చైర్), కమలాకర్ చావా (మాడిసన్ స్పోర్ట్స్ చైర్), విద్యా సాగర్, బ్రహ్మాజీ, రాజేష్, లీల, సత్య, శృతితో పాటు ఇతరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



# తానా సౌత్ వెస్ట్ కార్యక్రమాలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సౌత్ వెస్ట్ రీజియన్‌లో 2021-23 సంవత్సరంలో వివిధ కార్యక్రమాలను రీజినల్ రిప్రెజెంటెటివ్ రత్నప్రసాద్ గుమ్మడి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫుడ్ డ్రైవ్, ఎజి ఫిన్ ట్యాక్స్ క్రికెట్ టోర్నమెంట్, కోవిడ్ వ్యాక్సిన్ డ్రైవ్, అనాధ పిల్లలకు సహాయం, ఫుడ్ డొనేషన్, తానా మహాసభల కిక్ ఆఫ్ ఈవెంట్ వంటి కార్యక్రమాలను చేశారు.












# సెయింట్ లూయిస్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సౌత్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగరంలో తానా సౌత్ సెంట్రల్ ప్రాంతీయ సమన్వయకర్త కిషోర్ యార్లగడ్డ, మహిళా సమన్వయకర్త కిరణ్మయి బిత్ర ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక హిందూ టెంపుల్ కమ్యూనిటీ సెంటర్లో మార్చి 11న నిర్వహించిన ఈ వేడుకలను టెంపుల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్యలక్ష్మి నాయుడు, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, 2017 తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కూర్మనాథ్ చదలవాడ మరియు స్థానిక తానా నాయకులు







రాజా సూరపనేని, విజయ్ సాక్షి, మురళి పుట్టగుంట, ఏమాష్ గుత్త మరియు కిశోర్ ఎరపోతిన తదితరులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపి 'బ్రేక్ ది బయాస్' అనే థీమ్‌తో ఈ వేడుకలు నిర్వహించడాన్ని అభినందించారు. వెంకట్ బిత్ర, కిషన్ బాగం, రామ్ కొల్లూరు, వెంకట్ గౌని, రామకృష్ణ కృష్ణస్వామి, నరేష్ అనతు,నరేష్ జాస్తి రెజిస్ట్రేషన్ ఏరియాలో సహాయం చేసారు. సుమారు 600 మంది పాల్గొన్న ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అతిధుల ఉపన్యాసాలు, సరదా సరదాగా అట పాటలు, రాఫుల్ బహుమతులు, వైవిధ్యమైన శ్రీవారికి ప్రేమలేఖ, హెల్దీ కుకింగ్, పెయింటింగ్, నారీ శక్తి, ట్రెజర్ చెస్ట్, బొమ్మ బ్లాక్ బస్టర్ వంటి పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరించారు. చివరిగా స్పాన్సర్స్ మరియు శ్రీనివాస్ పర్వతనేని, శేషు ఇంటూరి, మురళి పుట్టగుంట, రామ్మోహన్ పదురు, అలాగే హాజరైన మహిళామణులు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతంగా ముగించారు.

# హైదరాబాద్‌లో తానా బహుజన కళోత్సవం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), తానా ఫౌండేషన్, తానా ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక, తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 12 గంటలపాటు నిర్వహించిన ‘బహుజన కళోత్సవం’ విజయవంతమైంది. ఈ సందర్భంగా తానా తొలిసారి ప్రకటించిన ‘బహుజన బంధు’ పురస్కారాన్ని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావుకు సంఘం అధ్యక్షులు అంజయ్యచౌదరి లావు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన పాటలతో ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ.. బీసీల అభ్యున్నతికి తుదకంటూ పాటుపడతానన్నారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ బహుజన కళారూపాలను సంస్కృతీ వైభవానికి ప్రతీకలుగా అభివర్ణించారు. కొత్త సంవత్సరం నుండి కొత్త ప్రక్రియను చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. మన సాంస్కృతిక కళా వైభవానికి ప్రతీకలు బహుజన కళా రూపాలు అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదిలో జూలైలో అమెరికాలో జరిగే తానా మహాసభలలో కూడా బహుజన కళాకారులకు సముచితంగా గౌరవిస్తామన్నారు. డాక్టర్ వకుళాభరణంకు బహుజన బంధు అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అడిగిన వెంటనే పురస్కారం తీసుకోవడానికి అంగీకరించిన డాక్టర్ వకుళాభరణంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుర్రా వెంకటేశం మాట్లాడుతూ వకుళాభరణం తనకు విద్యార్థి దశ నుండే ఉద్యమకారుడిగా పరిచయమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన బహుజన కళాకారులు తమ కళా ప్రదర్శనలను అద్భుతంగా ప్రదర్శించారు. బహుజన శతకం రచించిన ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు తనదైన పద్ధతిలో ఆలపించిన పద్యాలు ఆకట్టుకున్నాయి.

తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. వెలుగుచూడని మరెన్నో బహుజన కళారూపాలను తానా ప్రపంచ సాహిత్య వేదిక ద్వారా పరిచయం చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం పద్మశ్రీ






పురస్కార స్వీకర్తలు దళవాయి చలపతిరావు, కిన్నెరమెట్ల మొగిలయ్య, చింతకింది మల్లేశం, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎడ్ల గోపాలరావు, డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, డాక్టర్ సాయిబాబా గౌడ్‌లను సత్కరించారు. లండన్‌కు చెందిన తెలుగు పాటల గాయకుడు 'పోలాండ్ బుజ్జి'ని సన్మానించారు. తారా ఆర్ట్స్ నిర్వాహకులు రాజేష్ సంకె సమన్వయకర్తగా వ్యవహరించారు. నటుడు, ఐపీఎస్ అధికారి కృష్ణసాయి, వ్యాపారవేత్త మంజులరాణి, నర్తకి సజిని వల్లభనేని పాల్గొన్నారు.

## అంజయ్య చౌదరి లావుకు సత్కారం

అంతర్జాతీయ తెలుగు సంస్థ ఇట్ క్లా సంస్థ కార్యాలయంలో తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరిని, ఇట్ క్లా సంస్థ అధ్యక్షులు సంస్కృతిరత్న డాక్టర్ కే. ధర్మారావు ఘనంగా సత్కరించి.. తిరుమల తిరుపతి స్వామి వారి వార్షిక క్యాలెండర్‌ను బహుకరించారని ఇట్ క్లా సంస్థ కన్వీనర్ మంత్రి భుజంగ్ రావు తెలిపారు.

# తానా 23వ మహాసభల కమిటీల సమావేశం







జనవరి 22, 2023

అమెరికా తెలుగు సంఘం (తానా) జులై 7 నుండి 9వ తేదీ వరకు ఫిలడెల్ఫియా నగరంలో జరగబోయే తానా 23వ మహాసభల కోసం పెన్సిల్వేనియా రాష్ట్రం, కాలేజీవిల్ నగరంలోని కమ్యూనిటీ మ్యూజిక్ స్కూల్ ఆడిటోరియంలో జనవరి 22వ తేదీన తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి శంఖం పూరించగా, మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక 23వ తానా మహాసభల సమన్వయ కమిటీల నియామకాలకు విశేష స్పందన లభించింది. తెలుగు బాష, సంస్కృతిపై, మాతృభూమిపై మక్కువ ఉన్నమూడు వందల మందికి పైగా తానా సభ్యులు మేము సైతం అమ్మలాంటి తానా కోసం అని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జులై 7, 8, 9వ తేదీలలో ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్లో జరగబోయే తానా మహాసభలను జయప్రదం చేసేందుకు తమ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 23వ తానా మహాసభలను విజయవంతంగా నిర్వహించడానికి తానా అధ్యక్షులు





అంజయ్యచౌదరి మరియు సమన్వయకర్త రవి పొట్లూరి మహాసభల ముఖ్య కమిటీల గురించి వివరించి, బాధ్యులను ప్రకటించి ఆసక్తిగల వారి వివరాలు నమోదు చేసుకుని వారికి కూడా బాధ్యతలు అప్పగించారు.

మహాసభల కార్యదర్శిగా సతీష్ తుమ్మల, కోశాధికారిగా భరత్ మద్దినేని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా రవి మందలపు, ఇండియా వ్యవహారాల డైరెక్టర్‌గా వంశీకోట, జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ కూకట్లకు భాధ్యతలు అప్పగించారు. తానా మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముప్పైకు పైగా కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా అక్కడకి విచ్చేసిన తెలుగువారిలో కొందరు ఫిలడెల్ఫియాలో 2001లో జరిగిన 13వ తానా మహాసభల గతానుభూతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటి, రీజినల్ కోఆర్డినేటర్లు సునీల్ కోగంటి, వంశీ వాసిరెడ్డి పాల్గొన్నారు.

# తానా 'జ్ఞాననేత్రులు–తెలుగుదివ్వెలు'

**ఫిబ్రవరి 26, 2023**



తానా సాహిత్యవిభాగం ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26న నిర్వహించిన 45వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం 'జ్ఞాననేత్రులు–తెలుగు దివ్వెలు' అమ్మ భాషా సేవలో అంధ మేధావులు అనే సాహిత్య కార్యక్రమం విజయవంతమైంది. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర.. వీరి మధ్య ఉన్న సారూప్యం దృష్టి లోపం కాదని, దూరదృష్టి అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సీఈఓ ఆర్. మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ప్రతి నెలా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు భాషా సాహిత్య సేవలో నిమగ్నమైన తానా ప్రపంచ సాహిత్య వేదికకు అభినందనలు, అంధ మేధావులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమైంది అని అన్నారు. ప్రొఫెసర్ మన్నవ సత్యనారాయణ, పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం ప్రొఫెసర్ జక్కంపూడి మునిరత్నం నాయుడు, విశ్రాంత తెలుగు ఆచార్యులు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (తిరుపతి), డాక్టర్ బొల్లా జ్యోత్స్న ఫణిజ, ఢిల్లీ విశ్వవిద్యాలయం (ఢిల్లీ), మోహన కృష్ణ, శాస్త్రీయసంగీత విద్వాంసులు (హైదరాబాద్), షాకీర్ మొహమ్మద్, అపార జ్ఞాపకశక్తి సంపన్నులు, వ్యక్తి వికాస శిక్షకులు (హైదరాబాద్), సత్యవాడ సోదరీమణులు.. సత్యవాడ రఘునాథమ్మ, సత్యవాడ సూర్యకుమారి, రచయిత్రులు, గాయనిలు (విశాఖపట్నం), డాక్టర్ బెంకి రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు (జడ్చర్ల), డాక్టర్ చిక్కా హరీష్ కుమార్, రచయిత (మహబూబ్ నగర్), డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి, ఉపాధ్యాయుడు (కర్నూలు), మోపూరు పెంచల నరసింహం, కవి (నెల్లూరు), పెంద్యాల గాయత్రి, ఉపాధ్యాయిని (సింగరాయకొండ), టింగిరికార్ వెంకటేశ్, వ్యాఖ్యాత, రచయిత (మహబూబ్ నగర్) పాల్గొన్నారు.

అతిథులు తెలుగు భాషపట్ల తమకున్న అపారమైన అభిమానాన్ని, తాము రచించిన కథా, కవితా సంపుటాలు, నవలల గురించి పంచుకుంటూ, వారి జీవితంలో ఎదురైన అవరోధాలను ఎదుర్కొంటున్న తీరు, తెలుగు భాషను పరిరక్షించి, పరివ్యాప్తం చేయడంలో తల్లిదండ్రులుగా, వ్యక్తులుగా, సంస్థలుగా, ప్రభుత్వ పరంగా ప్రతి ఒక్కరి భాద్యతను గుర్తుచేసి అందరికీ కనువిప్పు కలిగించారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ ముగింపు సందేశంలో ఈ నాటి సాహిత్య కార్యక్రమం మనిషి తలుచుకుంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదనే నానుడికి ఈ విశిష్ట అతిథుల జీవితాలు ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొనారు.

# 600 మంది మహిళలకు 'హెల్దీ గళ్ హెల్దీ ఫ్యూచర్' ఆరోగ్య పరీక్షలు





ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఫౌండేషన్ 2022లో 'ఆరోగ్యవంతమైన అమ్మాయి, ఆరోగ్యవంతమైన అమ్మ' అనే నానుడి స్ఫూర్తిగా 'హెల్దీ గళ్ హెల్దీ ఫ్యూచర్' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2023 మార్చి 8న తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి మరియు వారి సతీమణి ప్రియాంక వల్లేపల్లి దాతలుగా స్వేచ్ఛ ఫర్ ఐటీ వారితో సంయుక్తంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'హెల్దీ గళ్ హెల్దీ ఫ్యూచర్' ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య కేంద్రానికి గచ్చిబౌలి సమీప ప్రాంతాల్లోని పేదలు, ఇల్లిల్లు తిరిగి పనిచేసుకునే మహిళలు సుమారు 600 మందికి పైగా తరలివచ్చారు. అందరికీ ఎనీమియా, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు చేసి విటమిన్స్, 3 నెలలకు మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో అందరూ ఆనందంగా తిరిగివెళ్ళారు. మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, వాటిని నివారించటం అనే ఉద్దేశంతో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, తద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకి భరోసా ఇవ్వాలి అనే ఆలోచనను ఆచరణ రూపంలో ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న దాతలు శశికాంత్ వల్లేపల్లి మరియు ప్రియాంక వల్లేపల్లిలను అందరూ అభినందించారు.

# చికాగోలో తానా ఉమెన్స్ డే వేడుకలు





ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) మహిళాల దినోత్సవాన్ని పురస్కరించుకుని చికాగోలో మహిళా దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించింది. తానా ఉమెన్స్ డే సంబరాలు చికాగో మహిళలని ఆనందడోలికలలో ముంచెత్తాయి. మహిళలు ఉత్సాహంగా ఈ సంబురాల్లో పాల్గొన్నారు. పేజియంట్ విన్నర్స్ ఎన్ఆర్ఐ గ్లోబల్ మిస్– గౌరీ, శ్రీ మిసెస్ ఇల్లినాయ్ అమెరికన్ – రూపీ కౌర్, మిసెస్ ఇండియా ఇల్లినాయ్ – శ్వేతా చిన్నారి రాంప్ వాక్ చేయడం ఈ కార్యక్రమంలో హైలెట్‌గా నిలిచింది. చికాగో తెలుగువారు గర్వపడే మన తెలుగు మహిళలు శ్రీమతి శేషమాంబ, శ్రీమతి శారదా శౌంఠి, శ్రీమతి లక్ష్మీ నాగ్ సూరిభొట్లని మహిళా దినోత్సవ కార్యక్రమ వేదికపై ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధా ఎలమంచిలి ఎండోక్రైనాలజిస్ట్ హార్మోన్ ఇన్ బ్యాలెన్స్ గురించి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ అనిందిత ఘోష్ (చికాగోలోని కాన్సూల్ జనరల్ ఆఫ్ ఇండియా అయిన మిస్టర్ సోమ్‌నాథ్ ఘోష్ గారి భార్య) మరియు బోలింగ్ బ్రూక్ మేయర్ అయిన మిసెస్ మేరి అలెగ్జాండర్ బెస్తా హాజరయ్యారు. ఇక వీరితోపాటు విశిష్ట అతిథులుగా మిసెస్ ఎన్నారై గ్లోబర్ శ్రీమతి గౌరీశ్రీ, మిసెస్ ఇల్లినాయిస్ అమెరికన్ శ్రీమతి రూపి కౌర్, మిసెస్ ఇండియా ఇల్లినాయ్ శ్వేతా చిన్నారి ఈ కార్యక్రమాన్ని తమ చేతలతో మరింత ఆహ్లాదంగా మార్చారు. మొత్తంగా మహిళా దినోత్సవాన్ని నభూతో నభవిష్యతి అన్న తీరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉమా గారితోపాటు వాలంటీర్లు హేమ అద్దంకి, సంధ్య అద్దంకి, శ్రీదేవి దొంతి, అనిత కాట్రగడ్డ, మాధవి బత్తుల, కిరణ్ వంకాయలపాటి, శ్రీలతరావు, గురుప్రీత్ సింగ్, స్వప్న, నీరజ లంకదాసులు, వేణి శనక్కాయల కలిసి విజయవంతం చేశారు.

# తానా తరంగాలు - 2023

## తానా 'మన యువశక్తి తెలుగు భాషానురక్తి'

**మార్చి 26, 2023**

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" అనే శీర్షికతో ప్రతినెలా ఆఖరిఆదివారం నిర్వహిస్తున్న సాహిత్య సమావేశాలలో భాగంగా "మన యువశక్తి - తెలుగు భాషానురక్తి" అనే అంశంపై నిర్వహించిన 46వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశానికి విశేష స్పందన లభించింది. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి తన స్వాగతోపన్యాసంలో ఇంతమంది యువతీయువకులు ఈనాటి కార్యక్రమంలో పాల్గొనడం తెలుగుభాషను పరిరక్షించే ప్రయత్నంలో ఒక శుభ పరిణామమని అతిథులందరికీ స్వాగతం పలికారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ పిల్లలకు తెలుగు భాషపట్ల అనురక్తి బాల్యంనుంచి అమ్మవడిలో ప్రారంభమై, ఆతర్వాత బడిలో కొనసాగాలని కోరారు.




ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రవచనకారులు డా. గరికిపాటి గురజాడ, విశిష్ట అతిథిగా పాల్గొన్న పల్లిపట్టు నాగరాజును డా. ప్రసాద్ తోటకూర ప్రత్యేకంగా అభినందించారు. అన్నీ వయస్సుల్లో ఉన్నవారు, అన్ని ప్రాంతాల నుండి ముక్త కంఠంతో తెలుగు భాషా పరిరక్షణకు కట్టుబడిఉండడం హర్ష దాయకం అని తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ అన్నారు.

# తానా సేవలకు గుర్తింపు... రెడ్ క్రాస్ విశిష్ట సేవాపతకం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం కొవిడ్ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో బాధితులకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా తానాతోపాటు సంఘం కార్యవర్గ సభ్యురాలు శిరీష తూనుగుంట్లకు రెడ్‌క్రాస్ విశిష్ట సేవా పతకం లభించింది. విజయవాడ వేదికగా నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ పతకాలు అందజేశారు. తానా తరఫున సంఘం టీమ్స్ స్క్వేర్ ఛైర్ కాకర్ల సురేశ్, శిరీష తూనుగుంట్ల తరఫున ఆమె తండ్రి మిట్టపల్లి పాండురంగారావు ఈ పతకాన్ని స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి సమన్వయంతో 40 వేల మెడికల్ కిట్లు, 650 ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌లు, 120 వెంటిలేటర్స్ పంపిణీ చేసింది. నిత్యవసర సరకులు, మాస్కులు, ఇతరత్రా సామగ్రి అందజేసి ఎంతో మందిని ఆదుకుంది. ఈ సేవలకు గుర్తింపుగా రెడ్‌క్రాస్ సొసైటీ.. తానా సంస్థకు, శిరీష తూనుగుంట్లకు విశిష్ట సేవా గోల్డ్ మెడల్స్ ప్రకటించింది.

# తానా 'కథా సాహిత్యం'

ఉత్తర అమెరికా తెలుగు సంఘం సంస్థ సాహిత్యవిభాగం 'తానా ప్రపంచసాహిత్యవేదిక' ఆధ్వర్యంలో నెలనెలా తెలుగు వెలుగులో భాగంగా 25 జూన్ 2023న నిర్వహించిన 'కథా సాహిత్యం'లో పలువురు ప్రముఖులు పాల్గొని కథల గొప్పతనాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరికీ స్వాగతం పలుకుతూ.. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి మాట్లాడారు. ప్రజలపై కథల ప్రభావం ఎంతో ఉందని, సామాజిక ప్రయోజనం కలిగించే కథలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ప్రతినెలా క్రమం తప్పకుండా విభిన్న సాహిత్య అంశాలపై చర్చిస్తున్న ఈ 56వ సమావేశంలో యండమూరి వీరేంద్రనాథ్ లాంటి సుప్రసిద్ధ రచయితలు పాల్గొనడం ఆనందంగా ఉందని తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమామిళ్ల శ్రీనివాస్ అన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ఉగ్గుపాలతో కథలు విన్న పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.





ఈ సాహిత్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ.. కథారచయితలు ఆలోచించి కథలు రాస్తే వాటిని చదివే పాఠకులను అవి ఆలోచింపజేస్తాయన్నారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న అయ్యగారి వసంతలక్ష్మి, రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి రాసిన 'సుఖాంతం' కథను వినిపించారు. రచయిత విహారి 'కాలానుగుణ' అంశాలు అనే అంశంపై ప్రసంగిస్తూ రచయితలు కథాంశాన్ని ఎంచుకునేటప్పుడు ఆ తరాన్ని ఆకట్టుకునే విధంగా ఉండాలన్నారు. రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు తాను అనేకమంది సాహితీవేత్తల సమక్షంలో తన జీవితం గడవడంవల్ల తన కథానేపథ్యం ప్రారంభమైందన్నారు. సుప్రసిద్ధ రచయిత సింహ ప్రసాద్ మాట్లాడుతూ పోటీలో పాల్గొని బహుమతులు పొందాలంటే ఎంచుకునే కథాంశం మీద ధ్యాస, నియమ నిబంధనల మీద దృష్టి ఉండాలని తెలిపారు. రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి తాను రాసిన హాస్య కథలతోపాటు హాస్యకథ రచయితలు రాసిన విషయాలను ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. రచయిత శరత్ చంద్ర మాట్లాడుతూ.. ప్రతి కథ ఒక సామాజిక ప్రయోజనం కలిగి ఉండి, మానవీయకోణం కలిగి ఉన్నప్పుడే ఆ కథ పది కాలాల పాటు నిలుస్తుందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ ఈ సాహిత్యసభలో పాల్గొని విజయవంతం చేసిన అతిథులకు, ప్రసారం చేసిన మాధ్యమాలకు, కార్యకర్తలకు, తానా సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసింది.



అంజయ్య చౌదరి లావు

ప్రెసిడెంట్ - తానా



వెంకట రమణ యార్లగడ్డ

చైర్మన్ - తానా ఫౌండేషన్

# తానా ఫౌండేషన్ ముఖ్య కార్యక్రమాలు

# తానా ఆదరణ – తోడ్పాటు



తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు కమ్యూనిటీని ఆదుకునేందుకు వీలుగా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. చేయూత, తోడ్పాటు కార్యక్రమాల ద్వారా చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ల్యాప్‌టాప్‌లు, మహిళలకు కుట్టుమిషన్లు, బాలికలకు సైకిళ్ళు, వృద్ధులకు రగ్గులను పంపిణీ చేస్తున్నారు. స్కూళ్ళకు అవసరమైన ఫర్నిచర్‌ను కూడా అందిస్తున్నారు.

చేయూత కార్యక్రమం ద్వారా 1000మందికిపైగా విద్యార్థులకు దాదాపు కోటి రూపాయలకుపైగా స్కాలర్‌షిప్‌లను అందించారు.

ఆదరణ కార్యక్రమం ద్వారా 250 ల్యాప్‌టాప్‌లు, 500 కుట్టుమిషన్లు, ట్రై సైకిళ్ళు, చదువుకుంటున్న బాలికలకు సైకిళ్ళు వంటివి పంపిణీ చేశారు.
















TANA

















# ఆరుణ్య


తానా ఫౌండేషన్ చేపట్టిన మరో కార్యక్రమం ఆరుణ్య. ఈ కార్యక్రమం ద్వారా వినికిడి శక్తిని కోల్పోయిన వారికి పరీక్షలు నిర్వహించి వారికి వినిపించేలా చికిత్సను అందించే కార్యక్రమం ఇది.









TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA FOUNDATION
To Share to Care and To Serve The Needy
తానా ఫౌండేషన్
VENKATA RAMANA YARLAGADDA
Chairman-TANA Foundation
ANJAIAH CHOWDARY LAVU,
President
Every Citizen is life Saver
CPR & AED
CARDIO PULMONARY RESUSCITATION
ట్రైనింగ్ ప్రోగ్రామ్
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో
ఉన్న అన్ని పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు
సి.పి.ఆర్. పై అవగాహన కల్పించేందుకు
తానా చేయదలచిన కార్యక్రమం
DEMONSTRATORS
Dr. OK Murthy
K. Appa Rao
Coordinator- Vidya Garapati, Foundation Trustee


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA FOUNDATION
To Share to Care and To Serve The Needy
తానా ఫౌండేషన్
CPR & AED
ట్రైనింగ్ ప్రోగ్రామ్
Little Anne


TANA FOUNDATION
CPR & AED



# క్యాన్సర్ శిబిరాలు














తెలుగు రాష్ట్రాల్లో తానా ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య సేవలను విస్తృతంగా అందిస్తున్నారు. ఊరూరా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను అందిస్తున్నారు. దాదాపు 70కి పైగా క్యాన్సర్ శిబిరాలను ఇప్పటికే నిర్వహించారు. ఇంకా కూడా చేస్తున్నారు.







# అన్నపూర్ణ

తానా ఫౌండేషన్ చేపట్టిన మరో కొత్త కార్యక్రమం ఇది. అన్నపూర్ణ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న పేషంట్లకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమందికి పౌష్టికాహారాన్ని తానా ఫౌండేషన్ అందజేసింది.























# స్టెమ్ ప్రాజెక్ట్















ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
ANJAIAH CHOWDARY LAVU
President
VENKATA R YARLAGADDA
Foundation Chairman
తానా ఫౌండేషన్
చేయూత
Date: 30th July 2022
Donating Scholarships to
30 less fortune students in
C.S.Puram,Prakasam district - AP
Projects Co-ordinator
SASI KANTH VALLEPALLI
SECRETARY, TANA FOUNDATION
Donor:
MADHURI YELURI
TANA WOMEN EMPOWERMENT CHAIR


TANA FOUNDATION
160 SCHOLARSHIPS 2021 - 2022
తానా చేయూత
(TANA CHEYUTHA)




TANA FOUNDATION






తానా చేయూత
TANA FOUNDATION


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
తానా ఫౌండేషన్
TO SHARE TO CARE AND SERVE THE NEEDY
In Association with
ROTARY HOSPITAL VUYYURU
వెంకట రమణ యార్లగడ్డ
అంజయ్య చౌదరి లావు
ఉచిత
మెగా కంటి
శిబిరం
ఉచిత
కంటి పరీక్షలు మరియు
కంటి ఆపరేషన్లు
తేది : 12th జూన్ 2022
స్థలం:
శ్రీ రామ కృష్ణ హిందూ హైస్కూల్, బుద్ధ విగ్రహం
వైకునే అమరావతి టౌన్, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్
సర్వేంద్రియానాం
నయనం ప్రధానం
Project Coordinator:
పురుషోత్తమ చౌదరి గుడె
Sponsor :
భాను ప్రకాష్ మాగులూరి
To Sponsor Eye Camps
Please Contact : pgchowdary@hotmail.com


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
తానా ఫౌండేషన్
TO SHARE TO CARE AND SERVE THE NEEDY
In Association with
SAKSHAM FOUNDATION
PUSHPAGIRI HOSPITAL
ఉచిత
మెగా కంటి
శిబిరం
ఉచిత కంటి పరీక్షలు
మరియు కంటి ఆపరేషన్లు
తేది : 3rd శనివారం, డిసెంబర్ 2022
స్థలం : చాపిరి గ్రామము, కళ్యాణదుర్గం మండలం,
అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్
సర్వేంద్రియానాం
నయనం ప్రధానం
Project Coordinator:
పురుషోత్తమ చౌదరి గుడె
Sponsor :
హరిత మండల
To Sponsor Eye Camps
Please Contact : pgchowdary@hotmail.com


SAKSHAM FOUNDATION
ఉచిత మెగా
కంటి శిబిరం














తానా ఫౌండేషన్, రోటరీ హాస్పిటల్ ఉయ్యూరు
సంయుక్తంగా వత్సవాయి మండలం పోలంపల్లిలో
నిర్వహించిన
కంటి వైద్య శిబిరం విజయవంతం
RAMSUMANTH RAMSETTI
TANA FOUNDATION TRUSTEE
Donor :
RANJEET KYATHAM
NEW YORK


TANA FOUNDATION
Division of Telugu Association of North America (TANA)
A not-for Profit organization. Tax ID 36-3060732
GRADUATE
SCHOLARSHIPS -2022
AWARD CEREMONY
TANA Foundation is pleased to announce 18 Graduate Scholarships for Telugu students who are pursuing higher education in the USA.
3 MARCH 2022 | 7:30PM
Mythris Indian Restaurant
8350 N MacArthur Blvd#190, Irving, TX 75063
Anjaiah Chowdary Lavu
President, TANA
Venkata Ramana Yarlagadda
Chairman, TANA Foundation
Sasikanth Vallepalli
Seretary, TANA Foundation
Srikanth Polavarapu
Treasurer, TANA Foundation
Murali Vennam
Board of Directors
Sateesh Kommana
TANA RVP - DFW
Lokesh Naidu
Councilor-at-Large
Best wishes from:
TANA FOUNDATION TRUSTEES
TANA DFW TEAM








TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA FOUNDATION
To Share to Care and To Serve The Needy
SCHOOL LIBRARIES
GATEWAYS TO KNOWLEDGE AND CULTURE
HELP TO BUY BOOKS FOR YOUR CHILDHOOD SCHOOL OR YOUR VILLAGE / TOWN
Date: Tuesday January 4th 2022 | TIME: 9 AM
VENUE: GOVT ELEMENTARY SCHOOL VEDURUMUDI EAST GODAVARI DIST, AP
Please Donate Here: https://tana.org/projects/SchoolLibrary
ANJAIAH CHOWDARY LAVU, President
VENKATA RAMANA YARLAGADDA, Chairman, TANA Foundation
SATISH CHUNDRU | RAMANA ANNE
PROJECT COORDINATORS
RAJA KASUKURTHI
SPONSOR


ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల
TANA FOUNDATION


BEYOND THE BOOKS
COMPETITIONS


TANA FOUNDATION
SCHOOL LIBRARIES


Telugu Association of North America
BEYOND THE BOOKS
QUIZ COMPETITIONS


TELUGU ASSOCIATION OF NORTH AMERICA


TEAM SQUARE
TANA CARES
TANA FOUNDATION
TANA
అంజయ్య చౌదరి లావు
ప్రెసిడెంట్ - తానా